24-3Pg1exHMNWJQEBPRC.qxd:24-3Pg1exHMNWJQEBPRC.qxd 01/01/01 7:44 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

24-3-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 53 పేజీలు: 10+2 వెల: 8.00

25, 26న చంద్రబాబు కుప్పం పర్యటన

ఎలుగుబంటి దాడిలో ఇద్దరు మృతి

3లో

# మంచినీటికోసం వెయ్యికోట్లు

## కరవు మండలాల్లో వ్యవసాయ కూలీలకు ప్రభుత్వ సాయం: సిఎస్ జవహర్ రెడ్డి



**విజయవాడ,మార్చి23,ప్రభాతవార్త:** కరువు మండలాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా వ్యవసాయ కూలీలకు పూర్తి స్థాయిలో అండగా ఉండాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్‌రెడ్డి ఆదేశించారు. విజయవాడలోని తన మజిలీ కార్యాలయం నుంచి ఉపాధి హామీ పథకం,మంచినీటి ఎద్దడి నియంత్రణ పనులపై ఆయన వివిధ జిల్లాల కలెక్టర్లుతో సమీక్షను నిర్వహించారు.

మంచినీటి సరఫరాకు సంబంధించి జిల్లా,మండల పరిషత్, గ్రామపంచాయతీలకు మొత్తం రూ.1000 కోట్లు నిధులను విడుదల చేసినట్లు స్పష్టం చేసారు.ప్రతి గ్రామంలో పెద్దఎత్తున పనులు చేపట్టి కూలీలకు ఉపాధిని కల్పించాలన్నారు. నిర్దేశిత మార్గదర్శక సూత్రాలకు అనుగుణంగా వ్యవ సాయ కూలీలకు పనులు కల్పించారు. వారికి విశ్రాంతి తీసుకునే విషయంలోను, మంచినీటి సదుపాయాన్ని కల్పించడంలో దృష్టిని పెట్టాలన్నారు.

వేస వి ని దృష్టిలో పెట్టుకుని వారి పనివేళలు ఉండాలన్నారు.ప్రతిరోజుఉదయం 5.30 నుంచి 10.30 గంటల వరకు వారు పనిగంటలు >>2



## కేజ్రీవాల్ పిటిషన్‌కు ఢిల్లీ హైకోర్టు తిరస్కృతి

అత్యవసర విచారణ సాధ్యంకాదని వెల్లడి, బుధవారానికి వాయిదా

2లో

# 160 సీట్లు మావే

### 24 ఎంపీ స్థానాల్లోనూ గెలుపు

### సీట్లు త్యాగం చేసినవారిని మర్చిపోను

### రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా మూడు పార్టీల పొత్తు

### 'కూటమి' ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల వర్క్‌షాపులో చంద్రబాబు



శనివారం ఎన్నికల వ్యూహం అభ్యర్థుల వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న చంద్రబాబు. వేదికపై టిడిపి, జనసేన, బిజెపి నేతలు

**అమరావతి, మార్చి 23, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యానే టిడిపి, జనసేన, బిజెపి పొత్తు పెట్టుకున్నాయని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు పునరుద్ఘాటించారు. రాజకీయ ప్రయోజనమో, వ్యక్తిగత ప్రయోజనమో కాకుండా రాష్ట్రాభివృద్ధి కోసమే మూడు పార్టీలు కలిసి వెళ్తున్నాయని తెలిపారు. శనివారం 'కూటమి' ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థులతో విజయవాడలో వర్క్‌షాప్ నిర్వహించారు. ఈసందర్భంగా చంద్రబాబు మాట్లాడారు.. పొత్తులోభాగంగా మనమంతా వ్యవహరించాలి అని, వైఎస్సార్సీ ప్రభుత్వం వచ్చాక రౌడీయిజం, అధికార దుర్వినియోగం ఎక్కువైందని అన్నారు. అభ్యర్థుల ఎంపికలో జాగ్రత్తలు తీసుకుంటేనే మంచి ఫలితాలువస్తాయన్నారు. పొత్తులోని మూడు పార్టీల్లో బిజెపి కేంద్రంలో అధికారంలో ఉందన్నారు. వైఎస్సార్సీ మళ్లీ అధికారంలోకివస్తే రాష్ట్రం నష్టపోతుందన్న ఉద్దేశ్యంతో వ్యతిరేక ఓటు చీలకుండా పొత్తు >>2

## భూటాన్ పంచవర్ష ప్రణాళికకు 10వేల కోట్ల ప్యాకేజి

### రెండురోజుల పర్యటన ముగించుకున్న ప్రధాని మోడీ

**థింపు(భూటాన్), మార్చి 23:** ప్రధాని నరేంద్ర మోడీ తన రెండురోజుల భూటాన్‌పర్యటనలో ఆదేశానికి పదివేల కోట్ల ప్యాకేజిని ప్రకటించారు. భూటాన్ 13వ పంచవర్ష ప్రణాళికకోసం ఈ నిధుల ప్యాకేజిని ఇస్తున్నట్లు ప్రధాని తెలిపారు. ఈ ప్యాకేజి పంచవర్షప్రణాళికతో రెండుదేశాల మధ్య బంధం మరింత పటిష్టం అవుతుందన్నారు. మోడీ చేసిన ఈ సాయానికి భూటాన్ ప్రధాని టోబ్గే మాట్లాడుతూ మోడీని తమ సోదరుడుగా భావిస్తున్నట్లు >>2

# విపక్షాల దుష్ప్రచారం తిప్పికొట్టండి

## పార్టీ శ్రేణులకు సిఎం జగన్ పిలుపు

**విజయవాడ,మార్చి23,ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంక్షేమ పథకాలపై విపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని అంతే దీటుగా తిప్పి కొట్టాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి పార్టీ శ్రేణులను ఆదేశించారు. మనం రాష్ట్రంలో అయిదేళ్లలో చేసిన ప్రతి మంచి పని ప్రజలకు తెలియాలన్నారు.ఈ నెల 27నుంచి తాను తలపెట్టిన 'మేమంతా సిద్ధం' బస్సు యాత్ర నేపథ్యంలో శనివారం కుడా ఆయన సంక్షేమ పథకాల ద్వారా కలిగినలబ్దిని, తద్వారా కలిగిన ప్రయోజనాన్ని ఇంటింటికి వెళ్లి వివరించే కార్యక్రమం నిరంతర ప్రక్రియగా జరగాల న్నారు. పోల్ మేనేజ్‌మెంట్ విషయంలో వ్యూహాత్మ >>2




# ఓ కుటుంబానికి 'రెవెన్యూ' కాటు!

### ముగ్గురు బలవన్మరణం

### కొత్త మాధవరంలో విషాదం

### సూసైడ్ నోట్‌లో వెల్లడించిన బాధితులు

**రాజంపేట అర్బన్, మార్చి 23, ప్రభాతవార్త:** రెవెన్యూ అధికారుల అక్రమాలకు ఓ చేనేత కుటుంబం బలి అయిన ఓ విషాద సంఘటన కడప జిల్లా ఒంటిమిట్ట మండలంలో చోటు చేసుకుంది. ఆ కుటుంబానికి ప్రభుత్వం ఇచ్చిన డికెటి భూమిని ఓ తహసీల్దార్ అవినీతికి కక్కుర్తి పడి ఓ నాయకుడు చెప్పినట్లు రికార్డులు తారుమారు చేశారు. కరోనా సమయంలో ఆ కుటుంబం అప్పుల ఊబిలోకి వెళ్లింది. ఆ పొలం అమ్ముకునేందుకు ప్రయత్నించే క్రమంలో

వారి పేరు కాకుండా రెవెన్యూ రికార్డులో ఓ నేత రక్తసంబంధీకుల పేరు కనబడటం కాళ్లరిగేలా ఒంటిమిట్ట తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో భార్య, భర్త, కుమార్తె బలవన్మరణానికి పాల్పడ్డారు.

ఈ విషాద సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. రాజంపేట నియోజకవర్గం ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరంలో పాల వెంకటచలపతి అనే చేనేత కార్మికునికి సర్వే నెంబర్ 2187\2లో 3.10ఎకరాల పొలం ఉంది. ఈ పొలాన్ని వెంకట చలపతి కుమారుడు పాల సుబ్బారావు కాపాడుకుంటూ వచ్చాడు. కరోనా సమయంలో వెంకట చలపతి తీవ్ర ఇబ్బందులు పడి కుటుంబం ఆర్థికంగా చితికిపోయింది. ఈ తర్వాత ఇంట్లో కుమారుని పెళ్లి సమయంలో కూడ అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. వారికున్న ఒకే ఒక్క ఆధారం పొలం అమ్మి అప్పులు తీర్చాలని సుబ్బారావు భావించాడు. పొలం విక్రయించేందుకు ప్రయత్నించగా అతనికి ఆ పొలం వేరొకరి పేరుపైన ఉందన్న విషయం బయటపడింది. పాల వెంకట చలపతి స్థానంలో పట్టాదారునిగా కట్టా శ్రావణీ పేరు వెబ్‌ల్యాండ్‌లో రెవెన్యూ అధికారులు అక్రమంగా ఎక్కించారు. అసలు విషయం ఏమిటంటే మొన్నటివరకు కూడ ఈ పొలంపైన ప్రధానమంత్రి కిసాన్ యోజన కింద ఈ కుటుంబం >>2



**VIJAYAWADA:** MITHRA AUTO AGENCY: 8886063544 | VARUN MOTORS: 9885701729 | **ENIKEPADU:** VARUN MOTORS: 9885104222 | **KANURU:** SANTOSH AUTO: 7799787944 **ELURU:** NOVELTY REDDY & REDDY MOTORS: 9533290285 | **BHIMAVARAM:** NOVELTY REDDY & REDDY MOTORS: 9948828555 | **GUNTUR:** JAYALAKSHMI AUTOMOTIVES: 7396669031 | **NELLORE:** VISHNU CARS: 7995088876 | BHARGAVI AUTOMOBILES: 9848357778 | **ONGOLE:** JAYALAKSHMI AUTOMOTIVES: 9949033433 | **ANDHRA PRABHA COLONY:** MITHRA AUTO AGENCY: 7337540033.

24-3pg2exHNWMJQE.qxd:24-3pg2exHNWMJQE.qxd 01/01/01 7:42 AM Page 1





ముఖ్యమంత్రి కేజ్రీవాల్ అరెస్టుకు నిరసనగా శనివారం ఢిల్లీలో భారీ ప్రదర్శన జరిపిన ఆప్ కార్యకర్తలు

# దుష్ప్రచారం తిప్పికొట్టండి

>> కంగా అడుగులు వేయాలన్నారు. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రజా పంపిణీ వ్యవస్థలో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందామన్నారు. ప్రజల ఇంటి ముంగింటకే సరఫరా చేయాలనే ఉద్దేశంతో 9,260 సంచార పంపిణీ వాహనాలను ప్రవేశ పెట్టిందన్నారు. ఇది వృద్ధులు, వికలాంగులు, వేతన కార్మికులు ఎదుర్కొంటున్న కష్టాలను తొలిగించిం దన్నారు. సంచార వాహనాల యాజమానులైన షెడ్యూల్ కులాలు, షెడ్యూలన తెగలు, బలహీన వర్గాల, అల్ప సంఖ్యాక వర్గాలకు చెందిన వారికి ఇది లాభదాయమైన ఉపాధినికూడా అందించిందన్నారు.

మా ప్రభుత్వం 2019-2023 సంవత్స రాల మధ్య కాలంలో బియ్యం సబ్సిడీ కింద చేసే వ్యయం రూ.29,628కోట్లు అన్నారు. 2014-19 మధ్య తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయంలో బియ్యం రాయితీ కింద కేవలం 14,256 కోట్లు మాత్రమే వ్యయం చేసారన్నారు. కుటుంబంలో సంపాదించే కుటుంబ పెద్ద దురదృష్టవశాత్తు మరణిస్తే, ఆ పేత కుటుంబాన్ని ఆదుకోవాలనే ఉద్దేశంతో వైఎస్సాఆర్ బీమా పథకాన్ని ప్రారంభించామన్నారు. ఈ పథకం కింద 2022-23 ఆర్ధిక సంవత్సరం నుండి ఇప్పటి వరకు సహజ మరణం పొందిన 45,000కుటుంబాలు, ప్రమాదవశాత్తు మరణించిన 4000 కంటే ఎక్కువ కుటుంబాలకు రూ.650 కోట్లు ప్రయోజనం లభించిందన్నారు. కాపు, కమ్మ, రెడ్డి, బ్రాహ్మణ, ఆర్యవైశ్య, క్షత్రియ కులాలలో ఆర్ధికంగా వెనుకబడిన వారితో సర్వతోముఖాభివృద్ధిపై దృష్టి సారించేందుకు, మన ప్రభుత్వం ఈ వర్గాల వారి సంక్షేమానికి ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసిందన్నారు. ఈ శాఖ 2019-2024 సంవత్స రాల మధ్య కాలంలో 1.15లక్షల మంది లబ్దిదా రులకు రూ. 36,321 కోట్లు ఖర్చు చేసామ న్నారు. వైఎస్సార్ ఇబిసి నేస్తం పథకం కింద అగ్రకులాలల్లో ఆర్ధికంగా వెనుకబడిన రెడ్డి, కమ్మ, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ, వెలమ మొదలైన ఓసీ వర్గాలలోని ఆర్ధికంగా వెనుకబడిన 4,39లక్షల మంది మహిళలకు రూ.1,257కోట్లు పంపిణీ చేసామన్నారు. వైఎస్సార్ కాపు నేస్తం కింద కాపు,, బలిజ, తెలగ, ఒంటరి సామాజిక వర్గాలకు చెందిన 3.57లక్షల మంది మహిళలకు రూ.2,069 కోట్లు పంపిణీ చేసామన్నారు. వైఎస్సాఆర్ నేతన్న నేస్తం ద్వారా రూ.81,783 మంది లబ్దిదారులకు రూ.983కోట్లు పంపిణీ చేసామన్నారు.

జగనన్నతోడు పథకం కింద 16లక్షల 73వేల మంది వీధి వ్యాపారులు, చిన్న వ్యాపారులు, చేతివృత్తుల వారికి రూ.3,374 పంపిణీ చేయటం జరిగింది. జగనన్న చేదోడు పథకం కింద రజకులు, నాయీ బ్రహ్మణులు, దర్జీ పని వార్లకు చెందిన 3లక్షల 40వేల మంది లబ్దిదారులకు రూపే.1,268 కోట్లు అందించడం జరిగింది. వైఎస్సార్ వాహన మిత్ర పథకం కింద 2.78 లక్షల మందికిపైగా టాక్సీ, క్యాబ్, ఆటో డ్రైవర్లుకు రూ.1,305 కోట్లు ఆర్ధిక సహాయాన్ని అందించారు.

# 160 సీట్లు మావే

>> అంశంలో పవన్‌కల్యాణ్ ముందుకొచ్చారన్నారు. పవన్‌కల్యాణ్ పద్ధతైన వ్యక్తి అని, జనసేన ఆవిర్భావం నుంచి నేడు అభ్యర్థుల ఎంపికలో కీలకపాత్ర పోషిస్తున్నానని అన్నారు. టిడిపికి ఒక విశ్వసనీయత ఉందన్నారు. బిజెపి జాతీయ పార్టీగా ఉందని తెలిపారు.

**సీట్లు త్యాగం చేసిన వారిని ఎపుడూ మర్చిపోను:**

పొత్తులో భాగంగా అందరికీ టిక్కెట్లు ఇవ్వలేకపోయామని, ఈ ఐదేళ్లలో ఎంతో పోరాడి జైళ్లకు కూడా వెళ్లారన్నారు. కానీ రాష్ట్రం గెలవాలి, ప్రజలకు న్యాయం జరగాలని అనుకున్నపుడు కొన్ని త్యాగాలు తప్పవన్నారు. విశాఖ సౌత్ నియోజకవర్గం నుంచి గండి బాబ్జీ, అనకాపల్లి నుంచి పీలా గోవింద్, పిఠాపురం నుంచి వర్మ, నిడదవోలు నుంచి శేషారావు, ఉంగుటూరు నుంచి గన్ని వీరాంజనేయులు, తెనాలి నుంచి ఆలపాటి రాజా, తిరుపతి నుంచి సుగుణమ్మ, పాతపట్నం నుంచి రమణ, శ్రీకాకుళం నుంచి లక్ష్మీదేవి, మైలవరం నుంచి దేవినేని ఉమామహేశ్వరరావు, పెదకూరపాడు నుంచి శ్రీధర్, ఇలా దాదాపు 31 మంది ముఖ్యనేతలకు మనం సీట్లు ఇవ్వలేకపోయామని అన్నారు. జనసేనదీ అదే పరిస్థితి అని చెప్పారు. దీనర్థం వారు కష్టపడలేదని కాదు కష్టపడ్డారని, కానీ రాష్ట్రం కోసం, ప్రజల కోసం త్యాగం చేయాల్సి వచ్చిందన్నారు.. సీట్లు త్యాగం చేసిన వారినిఎపుడూ మర్చిపోనని అన్నారు.

**నిలబెట్టిన ప్రతి అభ్యర్థి గెలవాలి:**

ఈసారి ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపికను మూడు పార్టీల నేతలు కలిసి చర్చించామని, అభ్యర్థుల ఎంపికలో నిద్రలేని రాత్రులు కూడ గడిపామన్నారు. మూడు పార్టీలదీ ఒకటే ఆలోచన అని నిలబెట్టిన ప్రతి అభ్యర్థి గెలవాలని అన్నారు. జీవితంలో డబ్బు సంపాదిస్తారని, కోరుకున్న రంగాల్లో రాణిస్తారని, రాజకీయాల ద్వారా సమాజాన్ని ప్రభావితం చేయడంతోపాటు గుర్తింపుకూడ వస్తుందని నేటితరం ఆలోచిస్తోందని అన్నారు. రాగద్వేషాలకు అతీతంగా ఎంపిక చేశానని చంద్రబాబు తెలిపారు.

**రాష్ట్ర భవిష్యత్‌కు వేసే పునాదితో 30 ఏళ్లకు ఎదురుండదు:**

రాష్ట్ర భవిష్యత్‌కు ఈ మూడు పార్టీలు వేసే పునాదితో 30 ఏళ్లు ఎదురులేకుండా ఉండాలని అన్నారు. ఎడ్లబండ్లపై నుంచి డ్రైవర్ లెస్‌కార్ల దాకా వచ్చామని, కరెంట్ లేని స్థితి నుంచి సోలార్ ఉత్పత్తి వరకూ వచ్చామని అన్నారు. దేశానికి ఎన్డీయే ఉపయోగపడినట్టే రాష్ట్రాన్ని బాగుచేసేందుకు టిడిపి కంకణం కట్టుకుందన్నారు. పేదరికం లేని రాష్ట్రంగా ఎపిని తయారుచేస్తామన్నారు. నేను చాలా మంది ముఖ్యమంత్రులను చూశానని, జగన్‌రెడ్డి లాంటి వ్యక్తి ఉంటాడు. ఇలాంటి రాజకీయాలు చేస్తాడని జీవితంలో ఊహించలేదన్నారు. రాజకీయాలను వ్యాపారం చేశారన్నారు. ఒక సిఎంగా ఉండే వ్యక్తి ఇలా అబద్ధాలు చెప్పటం మామూలు విషయం కాదన్నారు.

**ఎపిని డ్రగ్స్‌కు అడ్డాగా మార్చిన జగన్:**

విశాఖలో ఇటీవల డ్రగ్స్ పట్టుకున్నారని, 25వేల కిలోల డ్రగ్స్ రాష్ట్రానికి బ్రెజిల్ నుంచి వచ్చాయని, ఆఫ్ఘనిస్థాన్ నుంచి కూడ డ్రగ్స్ వచ్చాయన్నారు. ఎపిలో డ్రగ్స్ వాడకం విపరీతంగా ఉందన్నారు. ముంద్రా పోర్టులో గతంలో డ్రగ్స్ పట్టుబడ్డాయని, ఇందులో కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి ప్రమేయముందని చెప్పినా, ఇంతవరకూ ఆ కేసు ఏమైందో తెలీదన్నారు. నిన్న విశాఖ డ్రగ్స్ పట్టుబడిన దాంట్లో వాళ్ల పార్టీ వ్యక్తే ఉన్నాడన్నారు. బ్రెజిల్ ప్రెసిడెంట్‌కు శుభాకాంక్షలు చెబుతూ, విజయసాయిరెడ్డి ట్వీట్ చేశారని, బ్రెజిల్ ప్రెసిడెంటత్‌తో వీరికి సంబంధం ఉందన్నారు.

**ముస్లింలకు వైఎస్సార్సీ ప్రభుత్వం ఏం న్యాయం చేసింది?**

గంజాయి, డ్రగ్స్‌లోవేలకోట్లు దోపిడీ, మద్యం, మైన్, శాండ్, సెటిల్‌మెంట్లతో 40ఏళ్లుగా సంపాదించిన ఆస్తులను బెదిరించి లాక్కుంటున్నారని చంద్రబాబు దుయ్యబట్టారు. బ్యూరోక్రసీని దెబ్బతీయటంతోపాటు ఐఎఎస్, ఐపిఎస్‌లను భయపెట్టారని, వైఎస్సార్సీ నేతలుచెప్పింది చేయకపోతే బదిలీలు, లేకుంటే బెదిరింపులు అన్నారు. ఈ పోరాటం రాష్ట్ర భవిష్యత్ కోసం చేసే పోరాటం అన్నారు. వైఎస్సార్సీ అభ్యర్థుల జాబితా చూస్తే ముస్లింలు, ఎస్సీ, ఎస్టీలకు ఈ ప్రభుత్వం ఏం న్యాయం చేసింది? సబ్ ప్లాన్ నిధులు ఏమయ్యాయి? డ్రైవర్ సుబ్రహ్మణ్యంను చంపి డోర్‌డెలివరీ చేశారని అన్నారు.

**160 నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారం:**

ఎన్డీయే జాతీయస్థాయిలో నూటికి నూరుశాతం అధికారంలోకి వస్తుందని, 400కు పైగా స్థానాలతో కేంద్రంలో, 160కి పైగా స్థానాలతో ఎపిలో అధికారంలోకి మనం రాబోతున్నామని చంద్రబాబు పేర్కొన్నారు.. 24 ఎంపిలూ గెలవబోతున్నామని తెలిపారు. 25 ఎంపిలు గెలిస్తే అదొక చరిత్రగా ఉంటుందన్నారు.. కడప పార్లమెంట్ స్థానాన్నికూడా మనమే గెలుస్తున్నామని అన్నారు. ఏముఖం పెట్టుకుని వైఎస్సార్సీ ఓట్లు అడుగుతుంది? అని అన్నారు. 160సీట్లు గెలిచేందుకు త్వరలోఎన్నికల ప్రచారం నిర్వహించబోతున్నామని అన్నారు. మళ్లీ ఇక్కడే సమావేశమవుదామని, విజయం దిశగా సమావేశం పెట్టుకుని ఎన్నికలకు వెళ్దామని చంద్రబాబు పిలుపునిచ్చారు.



శనివారం థింపూలో భూటాన్ రాజు జిగ్మే వాంగ్చుక్‌తో ప్రధాని మోడీ

# 10వేల కోట్ల ప్యాకేజి

>> తెలిపారు. భారత ప్రధాని మోడీకి భూటాన్ అత్యున్నత పౌరపురస్కారం ఆర్డర్ ఆఫ్‌ది డ్రగ్ గ్యాల్పో అందచేసింది. ఈఅవార్డును అందుకున్న తొలి విదేశీప్రభుత్వాదినేత మోడీయే కావడం గమనార్హం. రెండురోజులపర్యటనలో ప్రధాని భూటాన్ ప్రధాని త్సేరింగ్ టోబ్గేతో ద్వైపాక్షిక ఇంధన సహకారానికి సంబంధించిన అంశాలను సమీక్షించారు.

పునరుత్పాదక ఇంధనం, వ్యవసాయం, పర్యావరణం పర్యాటకం రంగాల్లో సహకారాన్ని మరింత పెంపొందించుకోడంపై అవగాహన ఏర్పాటు చేసుకున్నారు. రెండురోజుల పాటు భూటాన్‌లో పర్యటించిన ప్రధాని భూటాన్‌రాజు జిగ్మే ఖేసర్ నామ్‌గేల్ వాంగ్‌చుక్ తనకు వీడ్కోలు చెప్పేందుకు ప్రధాని షేరింగ్ టోబ్గేతో కలిసి ఎయిర్‌పోర్టుకు వచ్చారు.

తాను ఢిల్లీకి బయలుదేరుతుండగా విమానాశ్రయానికి వచ్చినందుకు భూటాన్‌రాజుకు ధన్యవాదాలని, ఇది నేను మీనుంచి పొందినప్రత్యేక గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. రెండు దేశాలమధ్య జరిగిన చర్చలు పరస్పర స్నేహాన్ని మరింత బలపరుస్తాయని దేశ అత్యున్నతపురస్కారం ప్రధానంచేసినందుకు కృతజ్ఞతలు అని మోడీ తన సోషల్‌మీడియాలో రాసుకొచ్చారు.

# మంచినీటికోసం వెయ్యికోట్లు

>> నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ ద్వారా వీలైనంత వరకు కూలీలకు 100 రోజుల పని దినాలు కల్పించాలన్నారు. మంచినీటి సరఫరా, ఉపాధి పనుల విధులను నిర్వహించే అధికారులకు ఎన్నికల విధుల నుండి మినహాయింపు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో మంచినీటి కోసం ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

గ్రామాల్లో ఊరిచివరి ప్రాంతాల్లో సహజంగానే మంచి నీటి సమస్యలుంటాయ న్నారు., వాటిని పరిష్కరిస్తూ వేసవిని దృష్టిలో ఉంచుకుని అవసరమై చోట ట్యాంకర్లతో మంచి నీటిని సరఫరా చేయాలన్నారు. 80శాతానికి పైగా పనులు పూర్తయిన మంచినీటి పథకాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకుని రావాలని ఆదేశించారు.

మండల స్థాయిలో గ్రామీణ మంచినీటి సరఫరా అధికారులు పరిస్థితులను సమీక్షించుకోవాలన్నారు. పంచాయతీరాజ్ పరిధిలో పనిచేయని బోర్లు గుర్తించి వాటికి మరమ్మత్తులు చేయించాలన్నారు. బోర్లు అవసరమైనచోట పాయింట్లు గుర్తించి కొత్తగా బోర్లు వేయాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ మాట్లాడుతూ మంచినీటి వ్యవస్ద నిర్వహణకు ఇప్పటికే విడుదల చేసిన నిధులకు తోడు అవసరమైతే మరిన్ని నిధులు విడుదల చేస్తామని స్పష్టం చేసారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:23/03/24

DAY - SINGAM SERIES Dr No:231
1st Prize Rs.100000/- 953936
2nd Prize Rs.7000/- 52567
3rd Prize Rs.3500/-
24802 25758 32937 34086 37727
38621 45847 52962 70082 72437
4th Prize Rs.200/-
0553 1325 2832 2844 3309 4417 4844
5462 9729 9862
5th Prize Rs.100/-
0951 1723 5785 6349 7128 7363 7590
8423 9019 9475
6th Prize Rs.50/-
0045 1298 3081 4694 5787 7032 8920
0060 1374 3344 4763 5824 7052 9119
0107 1391 3531 4867 5989 7113 9150
0119 1392 3661 4924 5990 7159 9335
0139 1522 3773 5097 6085 7238 9461
0177 1544 3809 5118 6103 7378 9526
0186 1687 3826 5201 6146 7414 9592
0250 2155 3953 5281 6182 7620 9686
0373 2396 4105 5331 6254 7635 9815
0502 2411 4145 5426 6295 7678 9984
0719 2413 4166 5494 6495 7907
0968 2501 4239 5558 6552 7976
1026 2533 4256 5686 6606 8076
1093 2632 4266 5696 6618 8803
1257 2989 4377 5702 6669 8876

DAY - KUIL SERIES Dr No:231
1st Prize Rs.100000/- 327681
2nd Prize Rs.7000/- 91913
3rd Prize Rs.3500/-
07113 11603 19502 27971 56870
57827 68901 84404 91182 93968
4th Prize Rs.200/-
1769 4207 5525 5862 6034 7222 7233
8023 8578 9583
5th Prize Rs.100/-
1541 1707 1978 4022 4664 4910 5210
6132 7682 8725
6th Prize Rs.50/-
0046 1846 3585 5509 6582 7552 8802
0167 1851 3682 5529 6646 7555 8825
0217 1987 3693 5663 6679 7675 8916
0317 1991 3962 5697 6874 7820 8997
0335 2024 3981 5800 6903 7828 9072
0414 2098 4031 6107 7008 7877 9132
0445 2289 4056 6163 7018 8117 9352
0544 2297 4121 6169 7059 8145 9503
0830 2583 4148 6182 7064 8335 9682
0978 2604 4399 6209 7095 8352 9996
1198 2630 4722 6272 7170 8486
1279 2696 4846 6317 7382 8545
1517 3031 4875 6480 7422 8601
1681 3365 4980 6529 7480 8631
1761 3575 5276 6543 7525 8728

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:23/03/24

DAY - ROSA SERIES Dr No:231
1st Prize Rs.100000/- 386462
2nd Prize Rs.7000/- 21861
3rd Prize Rs.3500/-
05940 23288 27346 30970 52768
53286 57743 58337 59291 84295
4th Prize Rs.200/-
1322 1324 1986 2849 4048 4207 4873
5005 7202 9301
5th Prize Rs.100/-
1188 1462 1868 1889 3860 4024 5576
6112 6511 7011
6th Prize Rs.50/-
0095 2470 4122 5229 6764 7986 8928
0402 2637 4197 5315 6798 8073 9140
0689 2659 4240 5362 6841 8111 9237
0706 2784 4345 5404 7068 8194 9417
0748 2905 4554 5451 7086 8331 9620
0857 2915 4567 5466 7413 8506 9672
0987 2935 4617 5486 7425 8586 9791
0990 3093 4656 5517 7430 8588 9807
1210 3348 4770 5520 7561 8603 9821
1248 3394 4811 5579 7621 8671 9983
1256 3496 4827 5727 7631 8675
1774 3737 4849 5737 7880 8719
1967 3772 4899 5943 7915 8776
2149 3931 5098 6096 7943 8840
2316 4094 5154 6410 7949 8905

DAY - DEAR SERIES Dr No:231
1st Prize Rs.100000/- 577869
2nd Prize Rs.7000/- 89007
3rd Prize Rs.3500/-
03051 09956 13520 13575 25638
34818 41879 52091 61791 75599
4th Prize Rs.200/-
0377 1465 2327 2403 3205 5804 5817
6060 7009 8488
5th Prize Rs.100/-
0539 1292 2276 6256 6294 6297 6564
9313 9369 9373
6th Prize Rs.50/-
0069 1444 2597 3718 5007 6616 8988
0084 1590 2710 3744 5043 6723 9032
0338 1659 2714 3785 5152 6904 9033
0358 1817 2752 3831 5386 6922 9231
0509 1821 2768 3882 5622 7057 9350
0563 1889 2789 4013 5686 7225 9704
0652 1892 2849 4250 5762 7263 9738
0672 1893 3132 4297 5777 7684 9747
0812 1951 3242 4363 5863 7865 9910
0942 1961 3365 4467 6048 7920 9914
0946 2046 3397 4709 6275 8376
1148 2082 3511 4714 6350 8588
1336 2477 3581 4757 6458 8688
1343 2483 3620 4762 6487 8768
1376 2590 3633 4942 6605 8899

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:23/03/24

DAY - THANGAM SERIES Dr No:231
1st Prize Rs.100000/- 135855
2nd Prize Rs.7000/- 42421
3rd Prize Rs.3500/-
10971 14941 39542 42967 54207
58970 82005 85283 95171 96607
4th Prize Rs.200/-
0122 0397 0714 2172 2451 3134 4006
4499 5911 6530
5th Prize Rs.100/-
0538 1629 3207 3730 4147 5112 6907
8151 8463 9953
6th Prize Rs.50/-
0101 1876 3376 5033 6647 7919 9406
0143 1949 3409 5098 6687 7958 9458
0260 2061 3435 5179 6858 8053 9512
0319 2179 3507 5406 6911 8106 9560
0415 2386 3568 5545 6937 8267 9566
0607 2407 3572 5578 7014 8278 9631
0679 2495 3595 5800 7125 8333 9723
0690 2707 3641 5927 7131 8348 9735
0777 2870 4641 5977 7179 8582 9737
0790 2876 4717 5983 7360 8724 9760
0912 3098 4820 6031 7456 8801
1271 3111 4873 6052 7465 9072
1339 3121 4874 6220 7642 9175
1534 3217 4884 6584 7742 9216
1777 3234 4889 6597 7908 9329

DAY - VAIRAM SERIES Dr No:90
1st Prize Rs.50000/- 946953
2nd Prize Rs.7000/- 83393
3rd Prize Rs.3500/-
03306 04156 30483 43027 46143
49420 57903 63075 85749 90491
4th Prize Rs.200/-
1295 3901 3994 4124 4225 5367 5933
6216 7685 8370
5th Prize Rs.100/-
0883 3761 3854 4085 4250 4503 5724
9626 9778 9950
6th Prize Rs.50/-
0068 2260 3166 4663 5726 7357 8983
0150 2302 3440 4670 5807 7617 9003
0537 2505 3577 4682 6195 7660 9216
0551 2610 3633 4739 6204 7665 9266
0643 2624 3866 4957 6234 7907 9465
0993 2659 3872 4970 6263 7931 9585
1035 2749 3875 4995 6303 8061 9657
1066 2818 3895 5060 6377 8096 9767
1136 2819 3946 5234 6398 8242 9939
1508 2825 3961 5375 6644 8532 9998
1588 2870 4019 5423 6720 8594
1592 2944 4089 5507 6743 8692
1748 3073 4184 5585 6821 8871
1767 3090 4298 5610 7224 8933
2006 3138 4577 5688 7353 8969

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:23/03/24

DAY - NALLANERAM SERIES Dr No:231
1st Prize Rs.50000/- 661114
2nd Prize Rs.7000/- 67079
3rd Prize Rs.3500/-
25323 27155 30252 36844 38955
46567 67351 84306 88382 91301
4th Prize Rs.200/-
0803 1930 2272 3123 3436 4938 6603
7144 7654 9364
5th Prize Rs.100/-
0450 1278 1942 2384 2967 2995 3081
5248 6597 7387
6th Prize Rs.50/-
0050 1722 2537 4522 6436 7822 8926
0054 1723 2673 4769 6513 7843 9048
0137 1777 2700 4806 6602 7845 9278
0142 1822 3062 4949 6678 7890 9298
0185 1910 3095 5218 6882 7990 9401
0190 2010 3165 5377 6968 8035 9656
0245 2023 4072 5636 7020 8136 9716
0381 2028 4088 5665 7075 8268 9766
0551 2091 4126 5676 7182 8362 9900
0647 2125 4301 5822 7472 8394 9951
0981 2211 4375 5951 7499 8517
1072 2228 4392 5956 7628 8621
1159 2311 4453 6251 7699 8683
1165 2341 4504 6274 7734 8740
1459 2369 4518 6405 7764 8783

DAY - MANI SERIES Dr No:90
1st Prize Rs.50000/- 276815
2nd Prize Rs.7000/- 62735
3rd Prize Rs.3500/-
03572 08801 09081 12114 12168
12243 14530 22291 53217 71273
4th Prize Rs.200/-
0561 1584 2274 2903 3567 4353 5812
7206 8390 9902
5th Prize Rs.100/-
1342 1640 2896 5538 7037 7560 7684
7772 7960 8556
6th Prize Rs.50/-
0220 1218 3998 6227 6997 8443 9256
0305 1240 4255 6245 7104 8489 9312
0359 1292 4300 6398 7441 8541 9329
0362 1346 4356 6413 7557 8547 9348
0479 1425 4381 6423 7773 8600 9459
0524 1539 4418 6473 7798 8619 9494
0529 1614 4822 6527 7841 8715 9526
0546 1734 4913 6545 8022 8735 9557
0555 2195 5024 6631 8038 8805 9621
0770 2660 5119 6640 8141 8811 9778
0794 2824 5126 6651 8221 8919
0902 3015 5470 6677 8234 8997
1041 3225 5835 6838 8298 9059
1044 3259 5880 6885 8323 9158
1191 3850 6141 6959 8372 9207

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:23/03/24

DAY - KUMARAN SERIES Dr No:231
1st Prize Rs.50000/- 448537
2nd Prize Rs.7000/- 27563
3rd Prize Rs.3500/-
21155 27023 28221 34353 35013
63555 67931 69250 92169 97928
4th Prize Rs.200/-
0153 1520 2490 2666 4880 5762 6127
6652 7285 9815
5th Prize Rs.100/-
0042 1195 2056 2103 3125 4107 6911
7591 8405 9094
6th Prize Rs.50/-
0036 1475 3333 4508 6233 7783 9035
0161 1506 3416 4524 6264 7825 9101
0189 1527 3457 4666 6321 7882 9233
0372 1710 3499 4705 6392 7967 9308
0496 1886 3604 4762 6526 7981 9363
0534 1900 3853 4827 6607 8331 9429
0648 1916 3893 4987 6718 8362 9499
0755 2044 3937 5088 6994 8416 9639
0793 2352 3970 5574 7171 8524 9916
0900 2697 4018 5754 7194 8553 9966
0904 2829 4201 5763 7269 8557
0961 2857 4225 5776 7274 8872
0984 3004 4266 5857 7395 8893
1151 3253 4268 6026 7492 8985
1196 3287 4433 6061 7522 8988

DAY - VISHNU SERIES Dr No:231
1st Prize Rs.50000/- 975302
2nd Prize Rs.7000/- 58409
3rd Prize Rs.3500/-
01710 04621 15544 20990 43660
62597 62687 68242 90430 93715
4th Prize Rs.200/-
0414 0798 1216 1859 4509 5323 6236
6418 6753 8742
5th Prize Rs.100/-
1728 1887 4371 5213 5270 5963 6873
9013 9765 9963
6th Prize Rs.50/-
0024 1661 2877 4311 5749 6562 8598
0103 1722 3002 4510 5756 6629 8901
0234 1747 3045 4534 5818 6651 8993
0496 1764 3068 4703 5869 6877 9562
0662 1802 3080 4782 5952 7075 9568
0771 1996 3129 4873 5980 7114 9657
0793 2053 3169 4994 6035 7312 9831
0799 2281 3371 5062 6143 7542 9909
1150 2415 3390 5180 6232 7635 9960
1153 2466 3443 5275 6234 7642 9980
1177 2581 3596 5360 6272 7716
1282 2604 3643 5524 6356 7978
1452 2681 3674 5628 6538 8090
1477 2740 3872 5672 6546 8228
1660 2873 4291 5709 6551 8329

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:23/03/24

SWARNALAXMI SERIES Dr No:231
1st Prize Rs.50000/- 258336
2nd Prize Rs.7000/- 36708
3rd Prize Rs.3500/-
14474 14891 25823 47420 69385
71261 82203 82745 93226 93644
4th Prize Rs.200/-
0037 0587 1021 1619 1725 1856 3367
4009 4206 4337
5th Prize Rs.100/-
1693 1732 1918 4262 5000 6161 6518
6989 7609 9234
6th Prize Rs.50/-
0057 1636 3275 4694 6162 7634 9022
0101 1737 3292 4858 6177 7682 9200
0134 1823 3481 5050 6387 7745 9216
0170 2087 3491 5147 6500 7810 9347
0176 2116 3494 5316 6527 7882 9438
0224 2362 3512 5451 6738 8045 9524
0408 2365 3589 5504 6772 8123 9794
0685 2398 3612 5512 6893 8254 9798
0754 2406 3783 5597 6895 8258 9945
0789 2523 4041 5786 6969 8458 9991
0821 2615 4061 5805 7077 8698
1023 2684 4121 5873 7142 8796
1248 2756 4187 5881 7244 8842
1270 2850 4322 5924 7358 8965
1397 2924 4487 6055 7606 9006

DAY - LION SERIES Dr No:90
1st Prize Rs.50000/- 946154
2nd Prize Rs.7000/- 46967
3rd Prize Rs.3500/-
13896 24346 35578 46380 57964
68386 68904 79682 81638 92537
4th Prize Rs.200/-
3779 4793 4849 6269 6326 6490 7313
7463 7472 8952
5th Prize Rs.100/-
1174 2508 3703 3740 4590 4723 5525
7544 7768 9473
6th Prize Rs.50/-
0010 1687 2832 4355 5854 7075 8854
0309 1756 2994 4439 5905 7299 8975
0506 1786 3019 4455 6070 7312 9043
0547 1788 3088 4580 6247 7556 9059
0588 1846 3194 4817 6444 7744 9124
0717 1940 3202 4922 6452 7775 9137
0843 2107 3279 4974 6555 8055 9397
0899 2242 3332 5019 6578 8140 9426
0955 2295 3340 5270 6626 8192 9880
1002 2364 3786 5535 6643 8196 9999
1030 2466 3817 5581 6661 8219
1165 2573 3842 5595 6935 8304
1290 2618 3932 5706 6978 8410
1394 2700 3998 5825 7023 8459
1484 2704 4067 5835 7062 8547

# గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు అస్వస్థత!



**విజయవాడ, మార్చి23, ప్రభాతవార్త:** గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అస్వస్ధతకు గురైనట్లు సమాచారం. అందుబాటులోకి వచ్చిన సమాచారాన్ని అనుసరించి గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఉదర భాగంలో నొప్పితో ఇబ్బంది పడుతుండగా రాజ్‌భవన్ వైద్యుల పరీక్షించారు. మెరుగైన వైద్యం కోసం విజయవాడ శివారుల్లోని మణి పాల్ ఆస్పత్రికి తీసుకుని వెళ్లారు. అక్కడి వైద్యులు ఆయనను చికిత్స, వైద్యపరీక్షల నిమిత్తం ఆస్పత్రిలో ఉండాలని సూచించారు. ఆస్పత్రిలో ప్రముఖులను నిర్దేశించిన విభాగంలో ఆయన అడ్మిట్ అయ్యారు. ఆయనకు ఎండోస్కోపి టెస్టులు నిర్వహించాలని గవర్నర్‌కు వైద్యులు సూచించారు. ఎండోస్కోపి వైద్య పరీక్ష లకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అంగీకరించ డంతో వైద్యులు అందుకు సిద్ధపడుతున్నారు. రేపు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను వైద్యులు డిసార్జ్ చేసే అవకాశం ఉందంటున్నారు.

# కేజ్రీవాల్ పిటిషన్‌కు ఢిల్లీ హైకోర్టు తిరస్కృతి

## అత్యవసర విచారణ సాధ్యంకాదని వెల్లడి, బుధవారానికి వాయిదా

**న్యూఢిల్లీ, మార్చి 23:** ఇడి అధికారులు తనను అరెస్టుచేయడాన్ని సవాల్‌చేస్తూ ఢిల్లీహైకోర్టులో పిటిషన్ దాఖలుచేసి అత్యవసర విచారణచేయాలన్న ఢిల్లీ సిఎం అభ్యర్థనను ఢిల్లీ హైకోర్టు తోసిపుచ్చింది. ఈకేసులో ఉన్న తీవ్రతను పరిగణలోనికి తీసుకుని ఆదివారం నాడు అత్యవసర విచారణచేయాలని కేజ్రీవాల్ తరపు న్యాయవాదులుకోరారు. ఢిల్లీ హైకోర్టు పిటిషన్‌ను స్వీకరించి బుధవారం ఈ పిటిషన్ విచారిస్తామని ప్రకటించింది. హైకోర్టు రిజిస్ట్రీకూడా ఈ సమాచారాన్ని ధృవీకరించింది. తన అరెస్టు చెల్లనేరదని, ఎలాంటి అక్రమాలు లేవని, రద్దయిన ఎక్సైజ్‌పాలసీపై అనవసర రాద్ధాంతం చేస్తున్నారని, కేవలం రాజకీయ కుట్రతోనే తనను ఈకేసులో చేర్చారని ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ వాదిస్తున్న సంగతి తెలిసిందే. ఈ పిటిషన్‌ను స్వీకరించిన ఢిల్లీ హైకోర్టు బెంచ్ అత్యవసర విచారణ అవసరం లేదని, బుధవారం విచారణచేస్తామని స్పష్టంచేయడంతో ఆప్ నేతలకు నిరాశ ఎదురయింది.

# ఢిల్లీకి తెలంగాణ బిజెపి నేతలు

## ఎంపి అభ్యర్థులపై కసరత్తు

**హైదరాబాద్, మార్చి 23 ప్రభాతవార్త:** లోకసభ ఎన్నికలపై బిజెపి దృష్టిసారించింది. అందులో భాగంగానే రాష్ట్రంలో అత్యధిక స్థానాలు గెలువాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారు. అందులో భాగంగానే అభ్యర్థుల ఎంపిక మొదలు, ప్రచారం వరకు నేతలు ఆచితూచి అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలో బిజెపి సెంట్రల్ ఎలక్షన్ కమిటీ శనివారం ఢిల్లీలో భేటి అయింది. ఈ సమావేశంలో అభ్యర్థుల కసరత్తు జరుగుతంది. రాష్ట్రంలో ఇద్దరు నేతలను ఎంపిక చేయాల్సింది ఉంది. ఈ క్రమంలోనే రాష్ట్రం నుంచి పలువురు నేతలు ఢిల్లీకి వెళ్లారు. బిజెపి ఎంపి డా.లక్ష్మణ్‌తో పాటు పలువురు నేతలు ఉన్నారు.

# 'రెవెన్యూ' కాటు!

>> లబ్ధి పొందుతూనే ఉంది. ఈ పొలం కట్టా శ్రావణీ పేరు తొలగించి తమ పొలం తమ పేరుతో ఎక్కించాలని సుబ్బారావు గత కొన్ని ఏళ్లుగా ఒంటిమిట్ట రెవెన్యూ కార్యాలయం చుట్టూ కాళ్లరిగేలా తిరిగాడు. అయినా ప్రయోజనం లేకపోవడంతో అప్పుల ఊబినుంచి గట్టెక్కలేమని భావించి సుబ్బారావు రైలు కింద పడి మరణించాడు. సుబ్బారావు భార్య పద్మ(37), కుమార్తె వినయ(17) ఇంట్లోనే విషద్రావణం సేవించి బలవన్మరణానికి పాల్పడ్డారు. సుబ్బారావు సూసైడ్ నోట్‌లో రెవెన్యూ అధికారుల అవినీతే కారణం అని పేర్కొన్నాడు. ఈ సంఘటన శనివారం ఉదయం వెలుగుచూసింది. సుబ్బారావు ఇంటికి వెళ్లిన వారికి విగతజీవులై పద్మ, వినయ పడిఉన్న దృశ్యాన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఇంతలోపే ఒంటిమిట్ట చెరువుకట్ట సమీపంలో సుబ్బారావు కూడ ఆత్మహత్య చేసుకున్న సంఘటన వెలుగుచూసింది. ఒకే కుటుంబంలో ముగ్గురు మరణించడంతో అంతా చేనేత కార్మికులు ఉన్న కొత్త మాధవరం గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. నందలూరు రైల్వే పోలీసులు, ఒంటిమిట్ట పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. రెవెన్యూ అధికారుల అవినీతి వల్లే చేనేత కార్మిక కుటుంబం బలవన్మరణానికి పాల్పడినట్లు సూసైడ్ నోట్‌తో సహా సామాజిక మాధ్యమాల్లో పెద్దఎత్తున ప్రసారం కావడంతో రికార్డుల తారుమారుపై కడప జిల్లా కలెక్టర్ విజయరామరాజు విచారణకు ఆదేశించినట్లు తెలుస్తోంది.

ఒంటిమిట్ట మండలంలో భూ అక్రమాలు పెద్ద ఎత్తున జరిగిఉన్నాయి. అక్రమాలపై రెవెన్యూ అధికారులు సిద్ధం చేసిన నివేదిక అక్రమార్కులపై కొరడా ఝులిపించలేని నిస్సహాయ స్థితిలో కనిపిస్తోంది. అధికారపార్టీ నేతల అక్రమాలకు ఒంటిమిట్ట మండలంలో అడ్డుఅదుపు లేకుండా పోయింది. సుబ్బారావు బలవన్నరణానికి కారణమైన రెవెన్యూ అధికారులపై ఇప్పటికైన ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందో లేదో వేచి చూడాల్సిందే.

## వారం - వర్జ్యం

**తేది: 24-03-2024, ఆదివారం,**
**శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,**
**ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం,**
**శిశిర ఋతువు, శుక్ల పక్షం**
చతుర్దశి ఉ 9:56 , పుబ్బ ఉ 7:33
వ,మ 02:40 -5:28,
దు:సా 04:46 - 05:35,
శుభసమయం ఉ.7:00-8:00,
రాహుకాలం - సా . 04:30-6:00 వరకు

## వార్తాఫలం

**మేషం:** ఇంటర్వ్యూలలో పాల్గొంటారు. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**వృషభ:** పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. భూవివాదాలు తీరి లబ్ధి పొందుతారు .

**మిథునం:** బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. ఇంటర్వ్యూలలో విజయం.

**కర్కాటకం:** పాతమిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలం.

**సింహం:** పాతమిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలం.

**కన్య:** భాగస్వామ్య వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు. భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**తుల :** బంధువులను కలిసి కీలక వార్తలు వింటారు. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**వృశ్చికం:** విలువైన ఆభరణాలు, వాహనాలు కొనుగోలు చేస్తారు. కాంట్రాక్టులు లభిస్తాయి.

**ధనుస్సు:** జీవిత భాగస్వామి సలహాతో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

**మకరం :** ముఖ్యమైన పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు. కాంట్రాక్టులు లభిస్తాయి.

**కుంభం:** బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. కళల పట్ల ఆకర్షణ కలుగుతుంది.

**మీనం:** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్వినియోగం చేసుకోండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

24-3Pg3exHMNWJQE.qxd:24-3Pg3exHMNWJQE.qxd 01/01/01 7:33 AM Page 1



## ఉల్లంఘనలపై ఫిర్యాదు చేస్తే దాడులా?

### చంద్రబాబు ట్వీట్

**అమరావతి, మార్చి 23, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎలక్షన్‌కోడ్ ఉల్లంఘనలపై ఫిర్యాదు చేస్తే.. దాడులకు తెగబడతారా? అంటూ టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు శనివారం ట్వీట్ చేశారు. కడప టిడిపి నేత మాధవీరెడ్డిపై గన్నవరంలో వైసిపి మూకల దాడిని ఖండిస్తున్నానని పేర్కొన్నారు. సి-విజిల్ యాప్ ద్వారా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసేందుకు మాధవీరెడ్డి ఫొటోలో తీస్తుంటే బెదిరించి దాడికి తెగబడినవారిపై వెంటనే కేసు నమోదుచేయాలని పేర్కొన్నారు. ఆమెనే స్టేషన్‌కు రావాలంటూ పోలీసులు ఒత్తిడి చేయటంపై ఎన్నికల కమిషనర్ వెంటనే చర్యలు తీసుకోవాలని చంద్రబాబు టీట్ పోస్ట్ చేశారు.

## రైల్వే మజ్దూర్ యూనియన్ అదనపు సహాయ కార్యదర్శిగా మధుసూధన్

**గుంతకల్లు రైల్వే, మార్చి 23 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో రానున్న రోజుల్లో మజ్దూర్ యూనియన్ చేపట్టబోయే ఉద్యమాలను, పోరాటాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు డివిజన్ కమిటీలో కొత్త ర క్తాన్ని నింపే చర్యలకు శ్రీకారం చుట్టింది. గుంతకల్లు డివిజనల్ సహాయ కార్యదర్శి పని చేసిన కె.యం డి.గౌస్ అనారోగ్యంతో మృతి చెందడంతో ఏర్పడిన ఖాళీని, ఆయన స్థానంలో జోనల్ వర్కింగ్ కమిటీ సభ్యుడిగా పని చేస్తున్న జి.మధుసూధన్‌రావును ఎంపిక చేశారు. ఇతని స్థానంలో గుత్తి ఓపెన్ లైన్ బ్రాంచి కార్యదర్శిగా పని చేస్తున్న కె.శేఖర్‌బాబును జోనల్ వర్కింగ్ కమిటీ సభ్యుడిగా సర్దుబాటు చేస్తూ సంబంధిత అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

# ఎలుగుబంటి దాడిలో ఇద్దరు మృతి

## మరొకరికి తీవ్ర గాయాలు

**శ్రీకాకుళం, మార్చి 23 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా వజ్రపుకొత్తూరు మండలం అనకాపల్లి గ్రామంలో ఎలుగుబంటి తోటలో పనుల్లో నిమగ్నమైన వారిపై ఊహించని రీతిలో దాడిచేసింది. ఈ దాడిలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే వజ్రపుకొత్తూరు మండలంలోని పలు గ్రామాల్లో ఎలుగుబంట్లు స్వైరవిహారం చేస్తున్నాయి. ఇటీవల కాలంలో పలువురిపై దాడులు కూడా చేశాయి. ప్రస్తుతం జీడి పిక్కల సీజన్ కావడంతో ఎలుగుబంట్లు తోటల్లోకి వచ్చేస్తున్నాయి. ఉదయం జీడితోటల్లో పనులకు వెళ్లి వారంతా పనులు చేసుకుంటుండగా ఆకస్మాత్తుగా ఎలుగుబంటి ఆ తోటలో ప్రత్యక్షమై దాడి చేసింది. ఈ దాడిలో ఇప్పికొండ కూర్మారావు (45), సీడిపల్లి లోకనాథం (46)లు తీవ్రంగా



గాయపడి అక్కడికక్కడే మృతిచెందారు. అలాగే సావిత్రమ్మ అనే మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో మిగతా వారు చెరో పక్కకు పరుగులు తీశారు. ఈ విషయం గ్రామస్తులకు తెలియడంతో వారంతా కూడా ఘటనా స్థలానికి చేరుకున్నారు. సావిత్రమ్మకు గాయాలు కావడంతో ఆమెను చికిత్స కోసం 108 ద్వారా పలాస ఆసుపత్రికి తరలించారు.

గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులను ఎలుగుబంటి పొట్టన పెట్టుకున్న విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న గ్రామస్తులు, స్థానికులు ఇంకెంత మందిని ఆ భల్లూకం బలి తీసుకుంటుందోనని ఆందోళన చెందుతున్నారు. ఎలుగుదాడి ఘటన సమాచారం తెలుసుకున్న అటవీ, పోలీస్ అధికారులు అనకాపల్లి గ్రామానికి చేరుకుని దానిని బంధించేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు. అటవీశాఖ అధికారులు కంటి తుడుపు చర్యలు తీసుకుని పోస్టర్లును అతికించి వెళ్లిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోకుండా అటవీశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## తిరుమల సమాచారం



### ఉభయ దేవేరులతో తెప్పపై మలయప్ప అభయం

**తిరుమల,మార్చి 23ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలోని పవిత్ర పుష్కరిణిలో జరుగుతున్న సాలకట్ల తెప్పోత్సవాల్లో నాల్గవరోజు శనివారం సాయంత్రం శ్రీదేవి భూదేవిసమేత మలయప్పస్వామి తెప్పపై భక్తులకు దర్శనమిచ్చారు. భక్తుల గోవిందనామస్మరణల మధ్య పుష్కరిణిలో ఐదుచుట్లు ప్రదక్షణలు చేశారు. ఈ తెప్పోత్సవాల్లో టిటిడి పెద్దజీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, విఎస్ఒలు నందకిశోర్, గిరిధర్, తిరుమల 1టౌన్ సిఐ విజయకుమార్, 2టౌన్ సిఐ సత్యనారాయణ. ఆలయ అర్చకులు,భక్తులు పాల్గొన్నారు.

# ఎన్నికలలో భాగమే మోడీ దాడులు



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

## కాంగ్రెస్ నేత మాంగాటి గోపాల్ రెడ్డి ఆగ్రహం

**తిరుపతి హెల్త్, మార్చి 23, ప్రభాతవార్త:** రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రతిపక్షాలను బలహీనం చేయడానికి తెలంగాణలో బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుమార్తె కవితను అలాగే ఆమ్ ఆద్మీ పార్టీ స్థాపకులు, ఢిల్లీ సిఎం అరవింద్ క్రేజీవాల్ తదితర జాతీయ ప్రతిపక్ష నేతల అక్రమ కేసులను వెలికి తీసి అరెస్టులకు పాల్పడడం బిజెపికి వెన్నతో పెట్టిన విద్య అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రైతు నాయకుడు మాంగాటి గోపాల్ రెడ్డి ఆరోపణలు చేశారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో శనివారం మీడియా ముం దు కాంగ్రెస్ నాయకులతో కలిసి మాంగాటి మాట్లాడుతూ ప్రధాని మోడీ ఈ సారి ఎన్నికల్లో నాలుగు వందల సీట్లు సాధిస్తామని ప్రగల్భాలు పలుకుతున్నారని, భాజాపా 200 స్థానాలు కూడా గెలవదని, బిజెపికి దమ్ము, ధైర్యం ఉంటే నీతి నిజాయితీతో ఎన్నికల్లో గెలవాలి కానీ ఇలాంటి పుట్టిన రోజులు చేయకూడదని ఆయన హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల బాండ్ల వ్యవహారం ప్రజలు దృష్టి మార్చడానికి కాంగ్రెస్ పార్టీ బ్యాంకు ఖాతాలు తొమ్మిది చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్రిజ్ చేసిన కాంగ్రెస్ పార్టీ బ్యాంక్ ఖాతాలను వెంటనే రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి రానున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు.



### రేపు పౌర్ణమి గరుడసేవ

**తిరుమల,మార్చి 23ప్రభాతవార్తప్రతినిధి:** మాఘమాసం పౌర్ణమి ఘడియల్లో సోమవారం సాయంత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి గరుడవాహనాన్ని అధిరోహించి భక్తులకు దర్శనమివ్వనున్నారు. రేపు పౌర్ణమి సందర్భంగా సాయంత్రం మలయప్పస్వామి సర్వాలంకారభూషితుడై వాహనమండపం వద్ద గరుడ వాహనాన్ని అదిరోహించి ఆలయ మాఢవీధుల్లో రాత్రి 7గంటల నుండి 9గంటల వరకు భక్తులకు దర్శనమిస్తారు.

# మరో శవం డోర్ డెలివరీ

## చిత్తూరులో ఘటన

### హత్య చేసిన వారిని అరెస్టు చేయాలని చిత్తూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట కుటుంబ సభ్యులు ధర్నా

**చిత్తూరు, మార్చి 23 ప్రభాతవార్త:** లారీ డ్రైవర్‌గా విధులు నిర్వర్తించడానికి వెళ్ళిన ఓ వ్యక్తి తిరిగి ఇంటికి మృ తదేహమై డోర్ డెలవరీ కావడంతో చిత్తూరు జిల్లా గంగాధరనెల్లూరు మండలం పాచిగుంట గ్రామం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. లారీ ఓనర్‌తో పాటు లారీ డ్రైవర్‌కు సన్నిహితంగా వుంటే ఓ వ్యక్తి తన భర్తను హత్య చేసి మృతదేహంను డోర్ డెవలరీ చేశారని తన భర్తను హత్య చేసిన వారిని సత్వరం అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం చిత్తూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట పాచిగుంట దళితవాడలోని మృతుడి బంధువులు, గ్రామస్తులు ధర్నాకు దిగడంతో ఉద్రిక్తత చోటుచేసుకొంది. వన్‌టౌన్‌ఇన్‌స్పెక్టర్ విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ షెక్షావలీ నేతృత్వంలో పోలీసులు ఈ ఘటనపై విచారించి కేసు నమోదు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలిలా వున్నాయి. గంగా ధరనెల్లూరు మండలం పాచిగుంట దళితవాడకు చెందిన సుధాకర్(48) లారీ డ్రైవర్‌గా లారీ యాజమాని నాగరాజు వద్ద పని చేస్తుండేవాడు. ఈ క్రమంలో లారీ లోడ్ తీసుకొని సుధాకర్ బెంగళూరు వెళ్ళి శుక్రవారం తెల్లవారుజాము చిత్తూరు కొంగారెడ్డిపల్లి చేరుకొని లారీలోని మద్యం సేవించి పడుకొన్నాడు. సుధాకర్‌కు మద్యం సేవించే అలవాటు వుండటంతో శుక్రవారం ఉదయం లారీని రోడ్డు ప్రక్కన వదలి సుధాకర్ మద్యం సేవించి నిద్రపోతుండటంతో యాజమాని నాగరాజు లేచి ఇంటికి వెళ్ళాల్సిందిగా చెప్పినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో నిద్రపోతున్నసుధాకర్ లారీనుండి లేక పోవడంతో సుధాకర్‌తో పాటు డ్రైవర్‌గా విధులు నిర్వర్తించే రఘును తీసుకువచ్చి సుధాకర్ లారీలో మద్యం మత్తులో పడివున్నాడు. అతనిని ఆటోలో తీసుకెళ్ళి ఇంటి వద్ద దింపిరా అని చెప్పి లారీలో నిద్రపోతున్న సుధాకర్‌నుఇద్దరు పట్టి ఆటో ఎక్కించాడు. సుధాకర్‌తోపాటు రఘు తోడుగా పాచిగుంటలోని సుధాకర్ ఇంటి వరకు వెళ్ళి ఆటో నుండి సుధాకర్‌ను దించి ఇంట్లోని వారితో ఏమి మాట్లాడకుండా తిరిగి వచ్చి వేశాడు. ఇంటి ఎదుట మృతదేహంలా పడి



చిత్తూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా చేస్తున్న పాచిగుంట దళితవాడ ప్రజలు

వున్న సుధాకర్‌ను చూసి కుటుంబ సభ్యులు లేపగా అతను లేవకపోవడంతో అనుమానం వచ్చి సమీపంలోని తుంగూంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు చికిత్స నిమిత్తం తరలించారు. ఈ మేరకు అప్పటికే సుధాకర్ మృతి చెంది వుండటంతో అక్కడి వైద్యులు అతని మృతదేహంనుపోస్టుమార్టంనిమిత్తంచిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ లోపు సుధాకర్ కుటుంబ సభ్యులు సుధాకర్‌ను లారీ యాజమాని నాగరాజు, సుధాకర్ స్నేహితుడు రఘులు కలిసి హత్యచేసి మృతదేహంను ఇంటికి పార్శిల్ పంపారని ఆరోపిస్తూ రోడ్డెక్కారు. సత్వరం సుధాకర్‌ను హత్య చేసిన లారీ యాజమాని నాగరాజు, సుధాకర్ స్నేహితుడైన మరో డ్రైవర్ రఘును అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు స్పందించిన చిత్తూరు వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ విశ్వనాథరెడ్డి ధర్నా చేస్తున్న వారి వద్దకు వచ్చి విచారించి న్యాయం చేస్తామని చెప్పడంతో వారు ధర్నా ఉపక్రమించారు. ఈ మేరకు పోస్టుమార్టం నివేదిక అందిన మేరకు సుధాకర్‌ను హత్య చేశారా! లేక నిజంగానే సుధాకర్ మద్యం సేవించి మృతి చెందాడా! అనే విషయాలపై స్పష్టత రానుంది.

## దేశం అన్ని విధాలా అభివృద్ధికి నరేంద్రమోడీ మళ్లీ ప్రధాని కావాలి: మాజీ ఎంపి సిఎం రమేశ్



**తిరుమల,మార్చి 23ప్రభాతవార్తప్రతినిధి:** భారతదేశం అన్ని విధాలా మరింత అభివృద్ధి జరగాలంటే మళ్లీ ప్రధానమంత్రిగా నరేంద్రమోడీ రావాలని, అందుకు అవసరమైన ఆశీస్సులు స్వామివారిని వేడుకున్నట్లు మాజీ ఎంపి సిఎం రమేశ్ తెలిపారు. రాష్ట్రంలో రాక్షసపాలన పోవాలని, ప్రతి ఒక్కరూ గత ఐదేళ్ళలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ఈ దేశం సర్వోతోముఖాభివృద్ధికి మోడీ కృషి చేస్తున్నారన్నారు. ఎన్నికలకు ముందు శనివారంఉదయం తిరుమలకువచ్చిన ఆయన విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. తీర్థప్రసాదాలు అందుకున్నారు.

## శ్రీవారి సేవలో రైల్వే జిఎం జైన్



**తిరుమల,మార్చి 23ప్రభాత వార్తప్రతినిధి:** దక్షిణమధ్యరైల్వే జిఎం ఎకె జైన్ కుటుం బంతో కలసి శనివారం ఉదయం శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌దర్శనంలో ఆలయం వద్ద వీరికి టిటిడి అధికారులు స్వాగతం పలికారు. స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# 25, 26తేదీల్లో చంద్రబాబు కుప్పం పర్యటన

**అమరావతి, మార్చి 23, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు తన సొంత నియోజకవర్గం కుప్పంలో ఈనెల 25, 26 తేదీల్లో పర్యటించనున్నారు. ఈనెల 25న ఉదయం 9.30 గంటలకు హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయం నుంచి ఆయన బయలుదేరి 10.40కి బెంళులూరు హాల్ ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. అనంతరం హెలికాప్టర్‌ద్వారా కుప్పం న్యూపేటకు చేరుకుంటారు. తదుపరి కన్యకా పరమేశ్వరి ఆలయాన్ని సందర్శిసానతరు.. అనంతరం కుప్పం టిడిపి కార్యాలయంలో పార్టీనేతలతోసమావేశమవుతారు. మధ్యాహ్నం 3.30 గంటలకు కుప్పం ఆర్టీసీ బస్టాండ్ వద్ద ప్రజల నుద్దేశించి బహిరంగసభలో మాట్లాడారు.. రాత్రికి కెవిఆర్ కల్యాణమండపంలో ఇఫ్తార్ విందుకు హాజరవుతారు. అనంతరం టిడిపి కార్యాలయంలోపార్టీ నేతలతో బాబు సమావేశమవుతారు. రాత్రికి కుప్పం ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో బసచేస్తారు.

26వ తేదీన ఉదయం కెవిఆర్ కళ్యాణ మండపంలో పలువురు నేతలు పార్టీలో చేరే కార్యక్ర మంలో పాల్గొంటారు. తదుపరి మధ్యాహ్నం 1గంట నుంచి బాబునగర్‌లో బాబుష్యూరిటీ-భవిష్యకు గ్యారెంటీ.. ఇంటింటి ప్రచారంలో చంద్రబాబు పాల్గొ ననున్నారు. సాయంత్రం 4.30 గంటలకు రాజుపేట గ్రామంలో హంద్రీనీవా సుజల స్రవంతిని సందర్శిస్తారు. అనంతరం సాయంత్రం 6గంటలకు కుప్పం టిడిపి కార్యాలయంలో పార్టీనేతల సమావేశంలో ఆయన పాల్గొంటారు. రాత్రికి కుప్పం ఆర్అండ్‌బి గెస్ట్‌హైస్‌లో చంద్రబాబు బసచేస్తారు.

# పొరుగురాష్ట్రాలనూ ప్రమాదంలోకి నెట్టేసిన ఎపి గంజాయి మాఫియా


## వైఎస్సార్సీ ప్రభుత్వ దాష్టీకానికి కడప జిల్లాలో చేనేత కుటుంబం బలి: చంద్రబాబు

**అమరావతి, మార్చి 23, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలోని గంజాయి మాఫియా మన రాష్ట్ర ప్రజలనేకాదు పొరుగు రాష్ట్రాలవారిని కూడా ప్రమాదంలో నెట్టేసిందని టిడిపి జాతీయ అధ్యక్షుడుచంద్రబాబు పేర్కొన్నారు.. తెలంగాణ రాష్ట్రం, జగిత్యాలలో గంజాయి ముఠా అరెస్టు సమయంలో వెలుగుచూసిన వాస్తవాలు నివ్వెర పరిచాయని తెలిపారు. గంజాయి విక్రయిస్తున్న ఈ ముఠాకి విశాఖలోని సీలేరు నుంచి గంజాయి సరఫరా కావటం ఎంతో ఆందోళన కల్గిందని అన్నారు.. మన రాష్ట్రంలో గంజాయి అమ్మకాల గురించి పొరుగు రాష్ట్ర పోలీసులుచెబుతుంటే, ఈ ముఖ్యమంత్రికి సిగ్గు అన్పించటం లేదా? అని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ అధికారులకు అవమానకరంకాదా? అంటూనిలదీశారు.. దేశంలోఎక్కడ ఏ గంజాయి కేసుకైనా మూలాలు ఆంధ్రప్రదేశ్‌లో ఉండటం జగన్ రెడ్డి పాలనా దౌర్భాగ్యం అని పేర్కొన్నారు. నిన్ననే 25 వేల కిలోల డ్రగ్స్ విశాఖ పోర్టులో పట్టుబడ్డాయని, రాష్ట్రాన్ని ఇలా అభాసుపాలు చేసిన జగన్ గ్యాంగ్‌పాపాలకు ప్రజలే శిక్ష విధిస్తారని అన్నారు.. నాడు అభివృద్ధిలో దేవంలో వెలిగిన మన రాష్ట్రం.. నేడు గంజాయతోచీకట్లోకి వెళ్లిపోయిందని చంద్రబాబు పేర్కొన్నారు.

**చేనేత కుటుంబం బలి:** రెవెన్యూ సిబ్బంది ద్వారా వైసిపి నాయకులు చేసిన అధికారిక కబ్జా నిండు కుటుంబం ఉసురుతీసిందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. రికార్డుల్లో పేర్లు మార్చిన వైపిసి భూ బకాసురులతో పోరాడలేక పేద బిసి కుటుంబం బలవంతంగా ప్రాణాలు తీసుకుందని, మాటలకు అందని ఈ విషాదం రాష్ట్రంలోని ప్రతి ఒక్కరినీ ఆందోళనలోపడేస్తోందని చంద్రబాబు పేర్కొన్నారు.

కడప జిల్లా, ఒంటిమిట్ట మండలం, కతనత మాధవంరలో చోటుచేసుకున్న ఈ దారుణంపై ఏ సమాధానం చెబుతావు జగన్ రెడ్డి? అంటూచంద్రబాబు ప్రశ్నించారు. ఎంత ఆవేదన , ఎంత క్షోభ ఉంటే ఓ నిండు కుటుంబం ఇలా ప్రాణాలు తీసు కుంటుందో మీకు, మీ కబ్జాకోరులకు తెలుసా? అంటూ నిలదీశారు. సొంత జిల్లాలో చోటుచేసుకున్న ఈ అమా నవీయ ఘటనపై జగన్‌రెడ్డి తక్షణమే స్పందించాలని అన్నారు. ఇందుకు కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని చంద్రబాబు డిమాండ్ చేశారు.

## బర్డ్ ట్రస్ట్‌కు రూ.10లక్షలు విరాళం



**తిరుమల,మార్చి 23ప్రభాతవార్తప్రతినిధి:** ముంబైకి చెందిన కమల్ ఝుంఝున్వాలా బాల సుదర్శన్‌రెడ్డి టిటిడి బర్డ్ ట్రస్ట్‌కు 10లక్షలు రూపాయలు చెక్కును అందించారు. ఈ విరాళం మొత్తాన్ని శనివారం ఉదయం బర్డ్ ఆస్పత్రి ప్రత్యేకాధికారి డాక్టర్ రెడ్డప్పరెడ్డికి అందజేశారు. ఎందరో పేద చిన్నారులు, పేదవర్గాల ప్రజలు పలు రకాల వైద్యసేవలకు బర్డ్‌కు వస్తున్నారు. వారందరికీ సేవలందించేందుకు దాతలు విరాళాలిస్తున్నారు.

# నన్ను ఓడించేందుకు జగన్ రూ.300 కోట్లు పంపారు

### పెన్షన్లు, సంక్షేమం ఆగిపోతాయని పేటిఎం బ్యాచ్‌తో తప్పుడు ప్రచారం

### సంక్షేమాన్ని దేశానికి పరిచయం చేసింది టిడిపినే

### మంగళగిరిలో నారా లోకేష్

**అమరావతి, మార్చి 23, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం జగన్ గంజాయి, ఇసుక, మద్యం ద్వారా వేలకోట్లు సంపాదిస్తున్నారని, నన్ను మంగళగిరిలో ఓడించేందుకు రూ.300 కోట్లు పంపారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి, వైసిపి కుట్రలను తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. మాయ మాటలకు మోసపోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. శనివారం సాయంత్రం ఆయన తాడేపల్లి, ఎన్టీఆర్‌కట్ట, ప్రాతూరు చర్చిసెంటర్, మెల్లంపూడి మసీదు వద్ద నిర్వహించిన రచ్చబండ సభల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా లోకేష్ మాట్లాడుతూ, టిడిపి ప్రభుత్వం వస్తే, పెన్షన్లు, ఇతర సంక్షేమ పథకాలు రద్దుచేస్తారంటూ వైసిపి పేటియం బ్యాచ్ తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దు అని అన్నారు. రాబోయే ప్రజాప్రభుత్వంలో వలంటీర్ల ద్వారా పెన్షన్‌తోపాటు ఇతర సంక్షేమపథకాలను అందజేస్తామని లోకేష్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో పెన్షన్ మొదట ప్రవేశపెట్టింది ఎన్టీఆర్ అని అన్నారు. 2014కు ముందు రూ.200ఉన్న పెన్షన్‌ను చంద్రబాబు రూ.2వేలకు పెంచారని అన్నారు. అన్నక్యాంటీన్లు, పసుపుకుంకుమ, పెళ్లికానుకలు, చంద్రబీమా, వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రామలను అమలుచేశామని అన్నారు. దేశానికి సంక్షేమాన్నిపరిచయం చేసిన మాపై తప్పుడు ప్రచారానికి దిగుతున్నారని లోకేష్ మండిపడ్డారు.. గత ఎన్నికల్లో ఓడిపోయినా నేను మంగళగిరిలో 29 అభివృద్ధి,సంక్షేమ కార్యక్రామలు చేపట్టానని అన్నారు. తాడేపల్లిలో ఆరోగ్య ఉపకేంద్రం ఏర్పాటు చేశామని అన్నారు. వాటర్ ట్యాంకర్‌ను అందుబాటులో ఉంచామని, తోపుడుబండ్లు, కుట్టుమిషన్లు అందించామని వెల్లడించారు.

**మాయమైన ఆర్కే:** ఆళ్ల రామకృష్ణారెడ్డి 2019 ఎన్నికల సమయంలో కన్పించారని, ఎక్కడ ఇళ్లపట్టాలు అడుగుతారేమోనని తప్పించుకుని తిరిగి మళ్లీ ఇపుడే కన్పిస్తున్నారని లోకేష్ అన్నారు. ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లో గంజాయిపై ఉక్కుపాదం మోపుతామని లోకేష్ అన్నారు.

అమరావతి కొనసాగి ఉంటే నిరుద్యోగం ఉండేది కాదని లోకేష్ వ్యాఖ్యానించారు. రాబోయే ఎన్నికల్లో నేను ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక దేశమంతా మంగళగిరివైపు చూసేలా అభివృద్ధిచేస్తామని, నియోజకవర్గంలో పేదరికాన్ని నిర్మూలిస్తామన్నారు.

**మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్‌పై సానుకూల నిర్ణయం:** మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్ అంశం కోర్టు పరిధిలో ఉందని, పన్నుల భారంతో పేదలుసతమత మవుతున్నారని లోకేష్ అన్నారు. దీనిపై చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటాఇమని తెలిపారు. పేదలకు విద్యను దూరంచేసే ఎయిడెడ్ విద్యాసంస్థల విలీనం జీవో 117ను రద్దుచేస్తామని లోకేష్ వెల్లడిం చారు.

అనంతరం ప్రాతూరు వాసులు పలు సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకురాగా ఆయా సమస్యలను పరిష్కరిస్తామని లోకేష్ హామీనిచ్చారు.



శనివారం రాత్రి మంగళగిరిలో ప్రసంగిస్తున్న నారా లోకేష్, సమావేశానికి హాజరైన స్థానిక ప్రజలు

## తెలంగాణలో అత్యధిక ఎంపి స్థానాలు కాంగ్రెస్‌వే

### ఇచ్చిన హామీలు అమలుచేస్తున్నాం: టిఎస్ మంత్రి రాజనర్సింహ



**తిరుమల,మార్చి 23ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ ప్రజల ఆకాంక్ష,ఆశయాలతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటైందని, ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని తెలంగాణ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. ప్రజాప్రభుత్వం నడుస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు ప్రజలకు మంచి పరిపాలన అందించే దిశగా పనిచేస్తున్నా మన్నారు. తెలంగాణలో వందరోజుల పాలనలో ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నామన్నారు. ఇదే స్ఫూర్తితో తెలంగాణ ప్రజలు జరగనున్న ఎంపి ఎన్నికల్లో మళ్ళీ కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు సిద్ధమయ్యారన్నారు. గత ప్రభుత్వం మాటల్లోనే ప్రజలను నమ్మించి మోసంచేసిందని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వంలో మంత్రిగా బాధ్యతలు చేపట్టిన దామోదర రాజనర్సింహ తొలిసారిగా శనివారం తిరుమలకు చేరుకుని స్వామివారికి తలనీలాలు సమర్పించారు. మొక్కులు తీర్చుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి దర్శనం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు.

24-3pg4.qxd:24-3pg4.qxd 01/01/01 7:34 AM Page 1



తాజా జాబితాలో టిడిపి సీనియర్ నేత దేవినేని ఉమా మహేశ్వరరావుకు అవకాశం లభించకపోవడం గమనార్హం. తెలుగుదేశం ఆవిర్భావం నుంచి ప్రతి ఎన్నికల్లో పోటీ చేస్తూ వచ్చిన దేవినేని కుటుంబం ఈ సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేసే అవకాశం కోల్పోవటం చర్చనీయాంశమైంది. తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల్లో 14సీట్ల గెలుపులక్ష్యంగా పనిచేస్తోంది. తొలి జాబితాలో నాలుగు లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన ఎఐసిసి, తాజాగా మరో జాబితాలో ఐదుస్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. ఇంకా ఎనిమిది స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. ఈస్థానాలపై కాంగ్రెస్ అధిష్ఠానం కసరత్తు చేస్తోంది. హోలీ పండుగ తర్వాతనే తెలంగాణకు సంబంధించి మూడో విడత జాబితా వెల్లడయ్యే అవకాశం ఉంది. తెలంగాణలో విపక్షంలో ఉన్న బిఆర్ఎస్ రిటైర్డ్ ఐపిఎస్,ఐఎఎస్ అధికారులను లోక్‌సభ ఎన్నికల బరిలో దింపింది.నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థిగాఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్(రిటైర్డ్ ఐపిఎస్), మెదక్ లోక్‌సభ స్థానానికి రిటైర్డ్ ఐఎఎస్ అధికారి వెంకట్రామిరెడ్డి(ఎమ్మెల్సీ) పోటీ చేస్తున్నట్లు తెలిపింది. ఇటీవలే చేవెళ్ల అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, వరంగల్ నుంచి డాక్టర్ కడియంకావ్య,జహీరాబాద్ నుంచిఅనిల్‌కుమార్, నిజామాబాద్ నుంచి బాజిరెడ్డి గోవర్దన్, కరీంనగర్ నుంచి వినోద్‌కుమార్,పెద్దపల్లి నుంచి కొప్పుల ఈశ్వర్, ఖమ్మం నుంచి నామా నాగేశ్వర రావు,మహబూబాబాద్ నుంచి మాలోత్ కవిత,మహబూబ్‌నగర్ నుంచి మన్నె శ్రీనివాస్ రెడ్డి,మల్కాజిగిరి నుంచి రాగిడి లక్ష్మారెడ్డి, ఆదిలాబాద్ నుంచి మాత్రం నక్కు పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటివరకు 13 స్థానాలకు బిఆర్ఎస్ అభ్యర్థులను ఖరారు చేసింది. హైదరాబాద్, సికింద్రాబాద్, నల్లగొండ, భువనగిరి స్థానాలు పెండింగ్‌లో ఉన్నాయి. బిజెపి 17 స్థానాల్లో 15 మంది స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. మరో ఖమ్మంతో పాటు మరో స్థానం ప్రకటించాల్సి ఉంది.

# పెరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల వేడి

డాక్టర్ వై.నాగేశ్వర్‌రావు

దేశంలో సార్వత్రిక ఎన్నికల నగారా మోగింది. తాజాగా లోక్‌సభతో పాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తేదీలను కేంద్రం ఎన్నికల సంఘం ప్రకటించింది. మొత్తం ఏడు దశల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఏప్రిల్ 19న తొలి విడత పోలింగ్ జరుగనుంది. జూన్1న జరిగే ఏడో విడత పోలింగ్‌తో ఎన్నికల ప్రక్రియ ముగియనుంది. జూన్ 4న ఓట్ల లెక్కింపు చేపట్టి అన్ని ఫలితాలను వెల్లడించనున్నారు. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీలు ఇక ఢిల్లీ నుంచి గల్లీదాకా దేశం నలుమూలలా ప్రచారంతో మోత మోగించే పనిలో పడ్డాయి. ఒక వైపు విడతల వారీగా అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తూ మరోవైపు ఎన్నికల ప్రచార హోరులో పడ్డాయి. పోటాపోటీగా ఓటర్లపై హామీల వర్షం కురిపించి అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సన్నద్ధమయ్యాయి. రాజకీయ పక్షాల మధ్య విమర్శలు,ప్రతి విమర్శలు ప్రారంభమయ్యాయి. ప్రధానమంత్రి నరేంద్రమోడీ చరిష్మా ఆధారంగా నడుస్తున్న హామీ 'మోదీకి గ్యారంటీ' ఇటీవల రాజస్థాన్,మధ్యప్రదేశ్, చత్తీసగఢ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇది వర్కౌట్ అయింది. ఈ మూడు రాష్ట్రాల్లోనూ కనీసం ముఖ్యమంత్రి అభ్యర్థులను ప్రకటించకుండానే ప్రధాని మోడీ ఒంటరిగా ప్రచార రథాన్ని లాగారు. ఈ నినాదం బాగానే ఓట్లు రాల్చింది. ఫలితంగా కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాజస్థాన్, చత్తీస్‌గఢ్ కూడా బిజెపి అకౌంట్‌లోకి వచ్చేశాయి. అందుకే సార్వత్రిక ఎన్నికల్లోనూ దీనికి బిజెపి టాప్ ప్రయారిటీ ఇస్తుంది.యువత, మహిళలు, రైతులు,బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన కేంద్ర ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు మోడీకి గ్యారంటీ అనే ట్యాగ్‌ను విరివిగా వాడుతున్నారు.కాగా, కాంగ్రెస్ నారీ న్యాయ్ పేరుతో మహిళలకు ఐదు కీలక హామీలను కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. అర్హులైన నిరుపేద మహిళలకు ఏటా రూ.లక్ష ఆర్థికసాయం అందించే జనా కర్షక స్కీమ్ కూడా వీటిలో ఉంది.ఇక కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ నిర్వహించిన భారత్ జోడోన్యాయ్ యాత్రలోనూ ఈ హామీలను బాగానే ప్రచారం చేశారు. ఈసారిఎన్నికల్లో ఉచిత హామీలపైనే కాంగ్రెస్ పార్టీ ఆశలు పెట్టుకుంది. గెలుపు ఓటములను అవే నిర్ణయిస్తాయని భావిస్తోంది. కేంద్రంలో అధికారంలోకి రాగానే లక్షలాది ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లను ప్రకటిస్తామని రాహుల్ ప్రకటిస్తున్నారు. రేషన్ షాపుల వ్యవస్థను మరింత పటిష్టం చేస్తామని ఆ పార్టీ చెబుతోంది. కాగా, పదేళ్లు దేశాన్ని పరిపాలించిన కాంగ్రెస్‌పార్టీ వరుసగారెండుసార్లు ఓడిపోవడం వల్ల దేశ వ్యాప్తంగా పార్టీ రాజకీయ ప్రతిష్ఠ గణనీయంగా దెబ్బతింది. నరేంద్రమోదీ నాయకత్వంలో బిజెపి శక్తివంతంగా



మారడం వల్ల పార్టీప్రతిష్ఠ మసకబారకుండా పోరాడుతున్నకాంగ్రెస్ పార్టీ రానున్న ఎన్నికల్లో కఠినపోటీని ఎదుర్కోనుంది. భారతదేశ స్వాతంత్ర్యం పొందినప్పటి నుండి దశాబ్దం వరకు దేశ రాజకీయాలపై ఆధిపత్యం చలాయించిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఉనికికోసం పోరాడుతోంది. కర్ణాటక,హిమాచల్‌ప్రదేశ్, తెలంగాణ కేవలం మూడు రాష్ట్రాల్లో మాత్రమే కాంగ్రెస్ పార్టీ సొంతంగా అధికారంలో ఉంది. అటువంటిది రానున్న ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీల కూటమి ఇండియాకు కాంగ్రెస్ నాయకత్వం వహించడం ప్రశ్నార్థకమే. అయితే ఈసారి పార్లమెంట్ ఎన్నికలు వేదికగా బిజెపి,కాంగ్రెస్ మధ్య సైద్ధాంతిక యుద్ధం జరగనుంది. లౌకిక వాదం పేరుతో కాంగ్రెస్ జాతీయ వాద హిందుత్వం పేరుతో బిజెపి తలపడనున్నాయి. చారిత్రక వైభవాన్ని కాపాడుకుంటూ దేశాన్ని వికాస పథంలో తీసుకెళ్లడమే తమ లక్ష్యమని బిజెపి అంటోంది.కులమతాలకు తావు లేకుండా శాంతియుత వాతావరణం ఉన్నప్పుడే దేశం పురోగతి సాధిస్తుందని కాంగ్రెస్ వాదిస్తోంది. ఇదే వాదనను ఇరు పార్టీలు ప్రజల్లోకి తీసుకెళ్లనున్నాయి. 2024లో ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో ఎన్నికలు జరుగుతున్నాయని,ఈ సంవత్సరాన్ని ఎలక్షన్ ఇయర్ గా చెప్పుకోవచ్చని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ అభివర్ణించారు. దేశ వ్యాప్తంగా 97 కోట్ల మంది ఓటు వేసేలా ఏర్పాట్లు చేశామని వివరించారు. ఈ ఎన్నికల్లో 55లక్షల ఈవీఎంలు వినియోగించనున్నట్లు తెలిపారు. 1.25 కోట్ల మంది సిబ్బందితో ఎలాంటి లోపం లేకుండా ఎన్నికలు నిర్వహిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. 85 ఏళ్లు పైబడిన వారికి,వికలాంగులకు ఇంటి నుంచి ఓటు వేసే అవకాశాన్ని కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రకటించారు. దేశంలో మొత్తం ఓటర్లు 96.8 కోట్లు, పురుష ఓటర్లు 49.7 కోట్లు, మహిళా ఓటర్లు 47.1 కోట్లు, తొలిసారి ఓటు వేయనున్న యువత 1.85 కోట్లు, 49వేల మంది ట్రాన్స్‌జెండర్లు, 88.4లక్షల మంది దివ్యాంగులు, 12 రాష్ట్రాల్లో పురుష ఓటర్ల కంటే మహిళాఓటర్లే ఎక్కువ.పోటీ చేస్తున్న అభ్యర్థుల పూర్తి వివరాలు కెవైసీ యాప్‌లో చూడవచ్చన్నారు.1951లో తొలి లోక్‌సభ ఎన్నికలు జరిగినప్పటి నుంచి ఇప్పటివరకూ సార్వత్రిక ఎన్నికల్లో 71వేల మందికి పైగా అభ్యర్థులు సెక్యూరిటీ డిపాజిట్లు కోల్పోయారు. వీటిని కాపాడుకోవడంలో జాతీయ పార్టీలు ఎంతో కొంత ముందున్నాయి. తొలి లోక్‌సభ ఎన్నికల్లో నామినేషన్ సమయంలో సెక్యూరిటీ డిపాజిట్ కింద జనరల్ అభ్యర్థులకు రూ.500 ఉండేది, ఎస్సీ,ఎస్టీలకు అందులో సగం అంటే రూ.250 ఉండేది, క్రమంగా సెక్యూరిటీ డిపాజిట్‌ను ఎన్నికల సంఘం పెంచుతూ వచ్చింది. ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో జనరల్ అభ్యర్థులు రూ.25వేలు, ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులు రూ.12.500లకు పెరిగింది. అసెంబ్లీ ఎన్నికలకు అయితే జనరల్ అభ్యర్థులు రూ.10వేలు, ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులు రూ.5000 ఎన్నికల అధికారులకు సమర్పించాలి. ఎన్నికల్లో గెలిచినా, ఎన్నికల తేదీ ముందు అభ్యర్థి చనిపోయినా, నిర్దేశిత తేదీలోగా నామినేషన్ ఉపసంహరించుకున్నా ఆ మొత్తాన్ని అభ్యర్థికి తిరిగి ఇస్తారు. లేదా నియోజకవర్గంలో పోలైన చెల్లుబాటయ్యే మొత్తం ఓట్లలో ఆరింట ఒకవంతు కన్నా ఎక్కువ వచ్చినా సెక్యూరిటీ డిపాజిట్‌ను తిరిగి ఇచ్చేస్తారు. ఆరింట ఒక వంతు కన్నా తక్కువ ఓట్లు వస్తే మాత్రం డిపాజిట్ గల్లంతవుతుంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు ఒకేసారి పోలింగ్ జరగనున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో 17 ఎంపీ స్థానాలతోపాటు ఇటీవల లాస్య నందిత మృతితో ఖాళీ అయిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే స్థానానికి మే 13న ఎన్నికలు జరగనున్నాయి. జూన్ 4న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోనూ మే 13న ఎన్నికల పోలింగ్ జరగనుండగా, జూన్ 4న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఏపీలో 175 అసెంబ్లీ స్థానాలు, 25 పార్లమెంట్ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ మేరకు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏప్రిల్ 18న ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనుంది. ఏప్రిల్ 25న నామినేషన్ల స్వీకరణకు తుదిగడువు కాగా.26 నామినేషన్ల పరిశీలన, 29న నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుంది. మే 13న పోలింగ్, జూన్ 4న ఓట్ల లెక్కింపు అనంతరం ఫలితాలను వెల్లడించనున్నారు.దేశవ్యాప్తంగా 7 విడతల్లో పోలింగ్ జరగనుండగా, మే 13న నాలుగో విడతలో భాగంగా ఏపీ,తెలంగాణలో పోలింగ్ జరగనుంది. తెలుగు రాష్ట్రాల్లో లోక్‌సభ ఎన్నికలు రసవత్తరంగా జరుగనున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో విపక్షంలో ఉన్న టిడిపి,జనసేన, బిజెపిలతో పొత్తులు పెట్టుకుని పోటీ చేస్తుండగా, అధికారంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుంది. 2014లో రాష్ట్ర విభజన తర్వాత టిడిపి, బిజెపిలు మళ్లీ జట్టు కట్టాయి. ఈసారి ఎన్నికల్లో ఈ రెండు పార్టీలతో జనసేన కూడా జత కలిసింది. అప్పట్లో గుంటూరులో జరిగిన సభలో మోడీ, చంద్రబాబు,పవన్ ఒకే వేదికపై ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మళ్లీపదేళ్ల తర్వాత ఇటీవల చిలకలూరిపేట వద్ద భారీ బహిరంగ సభలో ముగ్గురు అగ్రనేతలు ఒకే వేదికపై కలిసి ప్రచారం సాగించారు. చరిత్రలో నిలిచేలా ప్రజాగళం సభ విజయవంతమైంది. బిజెపి,జనసేనతో పొత్తుపెట్టుకున్న టిడిపి 31అసెంబ్లీ, 7లోక్‌సభ స్థానాలను మిత్ర పక్షాలకు కేటాయించింది. ఈ నేపథ్యంలో పార్టీలో తీవ్ర పోటీ నెలకొనగా,అభ్యర్థుల ఎంపికలో పలు సమీకరణాలు, సర్వేలు కీలకంగా మారాయి. తొలి,రెండు విడతలో సీనియర్లకు స్థానం దక్కలేదు. మూడో జాబితాలో అంతంత మాత్రమే.

రాష్ట్రం

మహారాష్ట్ర

# శరద్ 'చక్రం'!

ఎ.వి.వి ప్రసాద్

సార్వత్రిక ఎన్నికలకు సమర భేరి మోగడంతో రాజకీయ వేడి ఒక్కసారిగా అనేక రెట్లు పెరిగింది. రాజకీయ చైతన్యం ఎక్కువగా ఉండే మహారాష్ట్రలో ఈవేడి మరింత ఎక్కువగా కనిపిస్తోంది. సాధారణంగా ఒకటి రెండు పార్టీలు ఎక్కువ శక్తిమంతంగాను, మిగిలినపార్టీలు వాటి కంటె తక్కువ బలంతోను ఏరాష్ట్రంలోనైనా కనిపిస్తాయి. కానీ మహారాష్ట్రలో దానికి భిన్నమైన వాతావరణం ఉంది.ఇక్కడప్రతి పార్టీ రాజకీయంగా ఎక్కువ ప్రభావం చూపేవిగా కనిపించడానికి కారణం మహారాష్ట్రలోప్రతి ప్రాంతంలోను రాజకీయ చైతన్యం ఎక్కువగా ఉండడమే. మహారాష్ట్ర రాజకీయాలు గత కొన్నేళ్లుగా చీలిక పీలికలైనా, అవి జాతీయ రాజకీయాలను ప్రభావితం చేస్తుంటాయి.అందుకే ఈసారి కూడా ఒక్కసారిగా మరింత వేడి పెరిగి సమీకరణాలు మారిపోతున్నాయి. శివసేన,ఎన్సీపిలు నిలువునా చీలినా దేనికదే ప్రధానపార్టీ అనిపించుకుంటున్నాయి. ఈ రెండు పార్టీల నుంచి వేరుపడి, అసలు పార్టీలుగా ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన ఏక్‌నాథ్ షిండే, అజిత్‌పవార్ గ్రూపులు రెండూ బిజెపి కూటమిలోనే ఉన్నాయి.అవి చాలదన్నట్లు, రాజ్‌ఠాక్రే నాయకత్వంలోని మహారాష్ట్ర నవ నిర్మాణసేన (ఎంఎన్ఎస్)ను కూడా తన గొడుగు కిందకు తేవడానికి గతనాలుగు రోజులుగా బిజెపి తీవ్రంగా ప్రయత్నిస్తోంది.ఆ ప్రయత్నాలు నెరవేరినట్లే కనిపిస్తున్నాయి కూడా. దీనితో బిజెపి కూటమి అయిన ఎన్‌డిఎకు మరింత బలం పెరిగినట్లే భావించాలి.అయితే శివసేనలోని ఉద్ధవ్‌ఠాక్రే వర్గం, ఎన్సీపిలోని శరద్‌పవార్ వర్గం కూడా తక్కువేమీ కాదు.మరాఠామహానేతగా జాతీయ రాజకీయాల్లో సైతం చాలాకాలం చక్రం తిప్పిన శరద్‌పవార్ కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చిన తర్వాత నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపి)ని స్థాపించి మరొక బలమైన రాజకీయ శక్తిగా ఎదిగినా, ఆ పార్టీలోని మరో ముఖ్యనేత అజిత్‌పవార్ పార్టీలో చీలికతెచ్చి బిజెపికి మద్దతునిస్తూషిండే ప్రభుత్వంతో కలియడంతో గత సంవత్సరం ఒక్కసారిగా చాలా రాజకీయ పరిణామాలే సంభవించాయి. అయినా శరద్‌పవార్ నాయకత్వంలోని ఎన్సీపి కూడా తన ఉనికిని చాటుకుంటూ న్యాయపోరాటంసాగించింది. ఆపోరాటంలో అజిత్ గ్రూపు విజయం సాధించి, ఆయన నాయకత్వంలో ఉన్నదే అసలు ఎన్సీపిగా గుర్తింపు పొందినా శరద్‌పవార్ వర్గం కూడా లోక్‌సభ ఎన్నికలకు ఇనుమడించిన బలంతో ముందుకు కదులుతోంది. గత మంగళవారం (19,మార్చి) సుప్రీంకోర్టు వెలువరించిన నిర్ణయం శరద్‌పవార్ గ్రూపునకు నిజంగానే కొత్త శక్తినిచ్చిందని చెప్పవచ్చు. వారి రాజకీయ పార్టీ పేరును 'ఎన్సీపి-శరద్‌చంద్ర పవార్'గాను, ఎన్నికల గుర్తు 'బాకా'ను కొనసాగించాలని ఎన్నికల కమిషన్‌ను ఆదేశించింది. అంతేగాక లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి దేశంలో ఇతర ఏ పార్టీలకు అంటే ఏ స్వతంత్ర పార్టీకి గాని, అభ్యర్థులకు గాని ఆ పేరును,గుర్తును కేటాయించరాదని కూడా ఆదేశించింది. సుప్రీంకోర్టు ఇచ్చిన ఈతీర్పు రాజకీయంగా శరద్‌పవార్‌కు



శరద్‌పవార్

కొత్త శక్తినివ్వడమే.అజిత్‌పవార్ వర్గాన్నే అసలైన ఎన్సీపిగా గుర్తించిన ఇసి ఆపార్టీ జెండా,ఎన్నికల గుర్తు (గడియారం)ను కూడా వారికే కేటాయించింది. అయితే ఎన్నికల్లో సమాన అవకాశాలను దెబ్బతీస్తుందని పేర్కొంటూ, ఎన్సీపి ఆ గుర్తును ఉపయోగించకుండా ఆదేశించాలని కోరుతూ శరద్‌పవార్ వర్గం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే ఆ గడియారం గుర్తు ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉన్నందున తుది ఆదేశాలు వెలువడే దాకా అజిత్ వర్గం దానిని ఉపయోగించరాదని కూడా ఆదేశించింది. అన్న కొడుకు అజిత్‌పవార్ తన పార్టీని సొంతం చేసు కొన్నప్పటికి, సుప్రీంకోర్టు ఇచ్చిన కొత్త పేరుతోనే శరద్‌పవార్ ఇప్పుడు ప్రత్యక్ష ఎన్నికలకు సిద్ధమ వుతున్నారు. ఏక్‌నాథ్‌షిండే చీల్చగా మిగిలిన శివసేనతో కలిసి ఉంటే ఉద్ధవ్ ఠాక్రేతో కలిసి బిజెపిని ఎదుర్కొనడానికి సిద్ధమవుతున్నారు. ఇప్పుడాయన 83యేళ్లు. ప్రధాని కావాలన్నది ఆయన చిరకాల వాంఛ. కాంగ్రెస్‌లో ఉన్నప్పుడే ఆయన తన కోరికను వెలిబుచ్చారు.తర్వాతఎన్సీ పీని పెట్టి ప్రధాని కావాలనే ప్రయత్నం ముమ్మ రంచేశారు. కానీ ఇన్నేళ్లుగా ఆ కోరిక తీరకపోయి నా, ప్రతిసార్వత్రిక ఎన్నికల్లోను, అసెంబ్లీ ఎన్నికల్లోను ఆయన ప్రభావం చూపుతూనే ఉన్నారు. ప్రస్తుతం 'ఇండియా' కూటమికి మద్దతు ఇస్తుండడంతో ఈసారైనా తనకు ఆ అవకాశం రావాలనే ఎదురుచూపుతో కనిపిస్తున్నారు.రాష్ట్రంలోమొత్తం 48 ఎంపిసీట్లుండగా గత ఎన్నికల్లో శివసేన, బిజెపి కలిసిపోటీ చేసి 41 సీట్లు గెలుచుకొన్నాయి. తర్వాత శివసేనలో చీలికరావడంతో షిండే గ్రూపు బిజెపికి మద్దతు ఇస్తుండగా, ఉద్ధవ్‌గ్రూపు కాంగ్రెస్‌తో జతకడుతోంది. ఈ పొత్తులు ప్రతి ఎన్నికల్లోను అటు ఇటు మారడం మహారాష్ట్రలో మామూలే కావడంతో ఎన్నికల ముందు కొత్త సమీకరణాలు కూడాఏర్పడుతుంటాయి.కాంగ్రెస్, ఉద్ధవ్ శివసేన,శరద్ ఎన్సీపి ఈసారి బిజెపికి గట్టిపోటీనిస్తున్నాయి. శివసేన రెండుగా చీలినా ఉద్ధవ్ గ్రూపు (యుబిటి) మరాఠాల్లో ఎక్కువ ప్రభావం చూపుతోంది.అందుకే ఠాక్రే కుటుంబంలోని మరో ప్రజాకర్షక నేత అయిన రాజ్‌ఠాక్రేను తమవైపు తిప్పుకొనేందుకు బిజెపి ప్రయత్నించింది. 2006లో శివసేన నుంచి బయటకు వచ్చి 'మహారాష్ట్ర నవనిర్మాణసేన' ఏర్పాటుచేసిన రాజ్ ఠాక్రే కూడా గణనీయమైన ఓట్ల బలాన్నే కలిగి ఉండడంతో ఈఎన్నికల్లో ఆయన మద్దతు కూడా బిజెపి ఆశిస్తోంది. ఈ నేపథ్యంలో శరద్‌పవార్ తనపాతమిత్రులందరిని కూడగట్టుకొని'ఇండియా' కూటమికి కనీసం 20నుంచి 25స్థానాలు సాధించగలిగితే కేంద్రంలో మళ్లీ చక్రం తిప్పవచ్చునని భావిస్తున్నారు. కుమార్తె సుప్రియాసూలెకు రాజకీయంగా ఎన్నికలుఎక్కువ ప్రయోజనం కలిగించవచ్చని కూడా పరిశీలకులు భావిస్తున్నారు. శరద్ పవార్ కూటమికిఎక్కువ సీట్లువస్తే ఆమె కేంద్రంలోకి వెళ్లవచ్చనీ, ఇండియా కూటమికి అధికారం వస్తే శరద్‌పవార్‌కు గాని, ఆయన కుమార్తెకుగాని కీలక పదవులు లభించవచ్చనీ

దేశం

స్లోవేకియా

# అధ్యక్ష ఎన్నికపై 'ఉక్రెయిన్' ఎఫెక్ట్!

గన్ని మోహన్

మధ్య ఐరోపా దేశంగా కొనసాగుతున్న స్లోవేకియాలో జరుగుతున్న అధ్యక్ష ఎన్నికలు ఆ దేశ విదేశాంగ విధానానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. హంగరీ,పోలండ్, చెక్‌రిపబ్లిక్, ఆస్ట్రియా, ఉక్రెయిన్ దేశాల సరిహద్దులుగా ఉన్న స్లోవేకియాలో ఇప్పుడు అధ్యక్షపీఠంపైకి ఆరుగురు అభ్యర్థులు పోటీ పడుతున్నా చివరికి రంగంలో నిలిచింది ఇద్దరేనని చెప్పాలి.54లక్షలకు మించని జనాభా ఉన్న ఈచిన్నదేశం ఇప్పటివరకూ ఉక్రెయిన్‌కు మద్దతుగానే నిలిచింది. అయితే ఈ ఎన్నికల్లో ఇప్పుడు అధ్యక్షపదవికి జరిగే ఎన్నికలు రెండుగా చీలిపోయాయి.ఉక్రెయిన్‌కు మద్దతిచ్చేవర్గం ఒకటి అయితే రష్యాపట్ల సానుకూలంగా వ్యవహరించే వర్గం మరోటిగా తయారైంది. స్లోవేకియాకు ఇప్పటి వరకూ మొదటిసారిగా ఒక మహిళ జుజానా క్యాపుటోవా అధ్యక్షురాలిగా కొనసాగారు. అమె సైతం ఉక్రెయిన్‌పట్ల ఉదారవాదాన్నే అనుసరించారు. కాగా ఈ ఎన్నికల్లో ఇప్పుడు పార్లమెంటు స్పీకర్ పీటర్ పెల్లిగ్రిని, లిబరల్ పార్టీ నాయకుడు మాజీ విదేశాంగమంత్రి ఇవాన్ కోర్కాక్‌ల మధ్యనే పోటీ కొనసాగుతోంది. పోటీలో మొత్తం తొమ్మిది మందివరకూ ఉన్నప్పటికీ రేసులో మిగిలింది ఇద్దరేనని చెప్పాలి. స్పీకర్ పెల్లిగ్రినిని ప్రస్తుతప్రధాని రాబర్ట్‌ఫికో కూడా మద్దతిస్తున్నారు. రష్యా దండయాత్రపై ఉక్రెయిన్ సార్వభౌమత్వంపై వ్యాఖ్యలుచేసి వార్తల్లో నిలిచిన ఫికో ఇప్పుడు పెల్లిగ్రినికి మద్దతిస్తున్నారు. ఇక విపక్ష నాయకుడు కోర్కాక్ ఉక్రెయిన్ సానుకూల వాదంతోనే ముందునుంచి ఉన్నారు. ప్రస్తుత అధ్యక్షురాలు జుజానా క్యాపుటోవా తరహాలోనే ఉక్రెయిన్‌పట్ల ఉదారవాదంతో వ్యవహరించారు. అయితే జుజానా అధ్యక్షపదవికి రెండోసారి మళ్లీ పోటీలోకి రాకపోవడంతో ఇప్పుడు స్పీకర్, విపక్ష నేతల మధ్యనే పోటీనడుస్తోంది.శనివారం ప్రాథమిక స్థాయిలో జరిగిన ఓటింగ్‌లో పెల్లిగ్రినికి 39 శాతం ఓట్లు లభిస్తే కోర్కాక్‌కు 36శాతం ఓట్లు లభించాయి. ఎక్కువశాతం స్లోవేకియా ప్రజలు మాజీ ప్రధాని పెల్లిగ్రినివైపే నిలిచినట్లు తెలుస్తోంది. రెండోవిడతగా మళ్లీ ఏప్రిల్ ఆరవ తేదీ ఎన్నికలుజరగనున్నాయి. మొదటిరౌండ్ పూర్తయిన తర్వాత రెండోరౌండ్‌లో 50శాతానికిపైగా ఏ అభ్యర్థికి ఓట్లశాతం లభిస్తుందో అతనికే అధ్యక్షపదవి దక్కుతుందని ఆదేశ పార్లమెంటు చట్టాలు చెపుతున్నాయి. అయితే ఇతర దేశాల తరహాలోకాకుండా ఎవరికి ఓటువేయాలి? ఎందుకు ఓటు వేయాలి? అన్న వైఖరిని ఆదేశ ప్రజలు బాహాటంగానే చెపుతున్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో అనుభవజ్ఞుడు మాజీ ప్రధాని అయిన పెల్లిగ్రిని అయితేనే మంచిదని కొందరు చెపుతుంటే మరికొందరు కోర్కాక్ ఈ పదవికి సమర్థుడని పేర్కొంటున్నారు. పోల్ సర్వేలో పెల్లిగ్రినీని ఎన్నుకుంటేప్రస్తుతప్రధాని ఫికో 2.0గానే కొనసాగుతారని సర్వేలో అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఎవరు ఎన్నికైనా స్లోవేకియా పరంగా యాంటీ ఉక్రెయిన్ విదేశాంగ విధానానికే మద్దతిస్తారన్నది తెలుస్తోంది. ఈచిన్నదేశం స్లోవేకియాలో ఉక్రెయిన్




పెల్లిగ్రిని

యుద్ధం ఆదేశ రాజకీయాలను రెండుగాచీల్చింది. ఒకవర్గంయుద్ధం కొనసాగాల్సిందేనని చెపుతుంటే మరొక వర్గం యుద్ధం అశాంతిని పెంచిందని, ప్రజలకు అపారమైన నష్టంతెచ్చిపెట్టిందని ఇలాంటి యుద్ధం అవసరమా కేవలం సామ్రాజ్యవిస్తరణ కాంక్షకాక మరేమిటి? అన్నవాదనలు కూడా వచ్చాయి. వెంటనే శాంతిచర్చలు జరపాలని ప్రస్తుతపోటీలో ఉన్న పెల్లిగ్రిని చెపుతున్నారు. అతని దీర్ఘకాలిక మిత్రు డు ప్రస్తుతప్రధాని ఫికో అయితే తన మిత్రుడికి అనేక ఉన్నతస్థాయి పదవులు కూడా ఇచ్చాడు. విద్యామంత్రిగాకొనసాగిన పెల్లిగ్రినిని ప్రస్తుతం స్పీకర్‌పదవికి కూడా నామినేట్‌చేసాడు.అందుకోసమే ఇపుడు ఉక్రెయిన్ యుద్ధతంత్రం మధ్య యూరోప్ దేశాన్ని రాజకీయంగా రెండుగా చీల్చిందని చెప్పాల్సివస్తోంది. గతంలో కోర్కాక్‌అమెరికా, జర్మనీ, స్విట్జర్లాండ్‌లలో స్లోవేకియా రాయబారిగా కొనసాగారు. అందువల్లనే ప్రధాని ఫికో వాదనను నిరంతరం వ్యతిరేకిస్తూనే వచ్చారు. తాను ఎన్నికైతే స్లోవేకియా దౌత్యవిధానం,విదేశాంగ విధానాన్నే సమూలంగామార్చివేస్తానని చెపుతున్నాడు. ఉక్రెయిన్‌పై రష్యాక్షిపణుల దాడులను ముందు నిలిపివేసేందుకు కృషిచేస్తానని ఆయన బాహాటంగానే చెపుతున్నాడు.అదే పెల్లిగ్రిని అయితే వెంటనేకాల్పుల విరమణ పాటించి శాంతిచర్చలను ప్రారంభించాలని తనప్రసంగాల్లో చెప్పుకుంటూ వస్తున్నాడు. ప్రభుత్వంలో మిత్రులపై అవినీతి ఆరోపణలు వచ్చినా వాటికి క్షమాభిక్ష ప్రసాదిస్తామని కూడా ఆయన తాయిలాలు చూపిస్తున్నాడు.రంగంలో ఇంకా రష్యాసానుకూల నేత సుప్రీంకోర్టు చీఫ్ స్టెఫాన్ హరాబిన్, వామపక్ష నేత మాజీ ఎంపి మారియన్ కోట్లేబా,అవినీతి వ్యతిరేక ఉద్యమనేత మాజీ ప్రీమియర్ఇగార్ మాటోవిక్‌లు కూడా రంగంలో ఉన్నాప్రస్తుతం పోటీమాత్రం పెల్లిగ్రిని, కోర్కాక్‌లమధ్యనే కొనసాగుతోంది. అభివృద్ధిచెందిన, అడ్వాన్సుడ్ దేశంగా పరిగణిస్తున్న ఈ చిన్న యూరోపియన్ దేశంలో జిడిపి ర్యాంక్‌చూస్తే ప్రపంచవ్యాప్తంగా 59వర్యాంక్‌లోఉంది. మొత్తం 54.28లక్షల జనాభాఉన్న ఈదేశంలో జరుగుతున్న ఎన్నికలు ఆదేశ ఆర్థికాభివృద్ధికి కీలకం కానున్నాయి.ఇతరదేశాలకు 107 బిలియన్ డాలర్లమే ఎగుమతులు చేసింది.ఆటోమొబైల్,విద్యుత్,అణు రియాక్టర్లు,బ్లాస్ట్ ఫర్నేసులు,ఇనుము,ఇతర ఖనిజ వనరులు,ఇంధనాలుకూడా ఎగుమతులుచేస్తోంది. జర్మనీ, చెచియా,పోలండ్,ఫ్రాన్స్, హంగరీ,ఆస్ట్రియా,యుకెలకు ఎగుమతులుచేస్తోంది. ఆదాయ వనరులు జిడిపిలో41.5శాతం ఉంటే వ్యయాలు కూడా 42.8శాతంగా ఉన్నాయి.ఇతర యూరోపియన్ కూటమినుంచి వనరులు పొందుతున్న ఈ దేశంఎన్నికలు ఐరోపా కూటమిపట్ల అనుసరించే విధానం,ఉక్రెయిన్‌పట్ల కొనసాగించే ధోరణికి కీలకంగా నిలుస్తున్నాయి.ఒకచిన్న యూరోపియన్ దేశంలో జరుగుతున్న ఈఎన్నికలకు ఉక్రెయిన్‌పై రష్యా కొనసాగిస్తున్న దండయాత్రం కీలకఅంశంగా నిలి చిందంటే ప్రపంచదేశాల్లో ఈ యుద్ధంపై ఉన్నభావనేమిటోసులువుగా

# మహిళా సాధికారతకు పెను సవాలు జెండర్ వివక్ష!

డాక్టర్ నీలం సంపత్

పురుషుల దయాదాక్షిణ్యాల మీద, వారి అనుమతులపైన ఏ కోణంలోనూ ఆధారపడకుండా వారితో సమానంగా స్వతంత్ర వైఖరితో జీవించగలగడమే కాకుండా భావజాల పరంగా పురుషులచే, సంఘం లేదా సమాజం చేత ఎలాం టి వివక్షకు లోనుకాకుండా స్వేచ్ఛతో కూడిన జీవితాలను అనుభవించగలగడం. సునిశితమైన జెండర్ దృక్పథంతో పరిశీలించినప్పుడు జనన, మరణాలతోపాటు విద్య, వైద్య, ఆరోగ్య, ఉపాధి, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాలలో పురుషులతో సమానమైన అవకాశాలను కల్పించే ప్రత్యేక స్థితియే మహిళా సాధికారతగా భావించాలి. ఈ నేపథ్యంలో మనదేశంలో మహిళా సాధికారత వర్తమాన స్థితిపై దృష్టిని సారించినప్పుడు కళ్లకుకట్టినట్లు కనపడే దృశ్యాలలో మొదట మన దేశంలో స్త్రీలను దేవతలుగా ఆరాధిస్తామంటూ పాలకులు చర్విత చర్వణంగా చెప్తున్న ఊకదంపుడు మాటలే. మన వేదభూమిలో వారిని దేవతలుగా పూజించడం మాట దేవుడెరుగు.తల్లిగర్భంలో శిషువుగా ఉన్నప్పుడే బాలిక అని నిర్ధారణ జరిగిన మరుక్షణమే అనేకమంది భ్రూణహత్యలకు బలవుతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. ఒకవేళ పిండం ఆ గర్భస్రావ గండాన్ని అధిగమించి పురుడుపోసుకునే అదృష్టాన్ని సొంతం చేసుకునే అవకాశాలను పొందగలిగినా మగపిల్లలతో సమానంగా పోషక విలువలతో కూడిన ఆహారంతోపాటు నాణ్యమైన విద్య, వైద్య సదుపాయాలను పొందడంలో పూర్తిస్థాయిలో వివక్షకు గురవుతున్న వైనం నిస్సందేహంగా బాధను కలిగించేదే.దేశంలో ఆరోగ్య మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం ఎనభైశాతం మంది మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారు. ముప్పైశాతం మంది అవిద్యతో అల్లాడుతున్నారు. ఫలితంగా ఎనభై శాతం మంది నైపుణ్యాలు గల శ్రామికులుగా మారలేకపోతున్నారు. అంతే కాకుండా పురుషులతో సమాన వేతనాలను పొందలేకపోతున్నారు. సాంప్రదాయ ఉక్కుసంకెళ్లలో చిక్కి విలవిల్లాడుతున్న ఫలితంగా ఎలాంటి సామాజిక, ఆర్థికస్వేచ్ఛ లేనిపరాన్న జీవులుగా మెజార్టీ మహిళలు బతుకులీడ్చాల్సి నదుర్భర పరిస్థితులు నెలకొని ఉన్న వైనం ఆందోళన కలిగిస్తోంది. వంటగదీ, పడకగదీతో కూడిన నాలుగు గోడల మధ్యబందీగా జీవిస్తూ పురుషాధిక్య భావజాలానికి బానిసలుగా వ్యవహరిస్తున్న మహిళలు వారి కుటుంబ వ్యవస్థల నిర్వహణకు సంబంధించిన నిర్ణయీకరణతోపాటు పంచుకునే హక్కులను కలిగి లేకపోవడం శోచనీయమే. కనీసం తమ జీవిత భాగస్వాములను సైతం ఎంపిక చేసుకునే స్వేచ్ఛకూడా వారికి లేకపోవడం అత్యంత దురదృష్టకరం. ప్రేమలతో నిమ్నకులాల వారిని వివాహం చేసుకోవాలనుకునే నిర్ణయం తీసుకుంటున్న అనేక మంది యువతులు పరువుహత్యల పాలవుతున్న వైనం గుండెల్ని ద్రవింపచేస్తోంది. ఈ నేపథ్యంలో 76 యేళ్ల స్వతంత్ర భారతంలో మహిళల రక్షణ కోసం, భద్రత కోసం రూపొందించిన వరకట్న నిషేధచట్టం, గృహహింస నిరోధక చట్టం, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నుండి రక్షణ చట్టం లాంటి చట్టాలను వందల సంఖ్యలో జారీ చేసినా పురుషాధిక్య సమాజపు క్రీనీడలో కొనసాగుతున్న రాజకీయ క్రీడలో భాగంగా ఆచరణలో ఆ చట్టాలన్నీ చట్టుబండలవుతున్నవేళ అరవైశాతంమంది మహిళలు అమానవీయ గృహహింసకు బలవుతూ చావుబతుకులతో పోరాడుతున్నారనే సత్యాన్ని నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరోగణాంకాలే చాటిచెప్తున్నాయి. ఇక రాజ్యాంగం పురుషులతోపాటు మహిళలకు సమాన రాజకీయ అధికారానికి అవకాశాలను కల్పించినప్పటికీ దాని మాట దేవుడెరుగు చట్టసభల్లో కనీసం ముప్పై మూడు శాతమైనా మాకివ్వండంటూ దాదాపు మూడు దశాబ్దాలుగా పోరాడుతున్న మహిళలకు ఎట్టకేలకే నిన్నటికి నిన్న మహిళలకు చట్టసభల్లో ముప్పైమూడు శాతం రిజర్వేషన్లను ప్రతిపాదిస్తూ కేంద్ర ప్రభుత్వం నారీ శక్తి వందన్ పథకాన్ని ప్రవేశపెట్టింది.ఈ నేపథ్యంలో కొవిడ్ కారణంగా 2021వ సంవత్సరంలో చేయాల్సిన జనాభా గణనతోపాటు డీలిమిటేషన్, నియోజకవర్గాల పునర్విభజన లాంటి షరతులను తృప్తి పరిచిన తర్వాత చట్టసభల్లో మూడోవంతు మహిళలకు రిజర్వేషన్లను కల్పిస్తామని తిర



కాసు పెట్టిన వైనం బహిరంగ రహస్యమే. రాజకీయ విశ్లేషకుల అంచనా ప్రకారం పై షరతులను తృప్తి పరచడానికి తక్కువలో తక్కువ పది సంవత్సరాల కాలమైనా పట్టవచ్చుననే నిష్ఠురసత్యాన్ని ఈ దేశ మహిళాలోకం జీర్ణించుకోక తప్పదు. కనీసం ఆ పదేళ్ల తర్వాతనైనా మహిళా జనాభాలో అరవైశాతానికిపైగా ఉన్న వెనుకబడిన తరగతులకు చెందిన మహిళలకు చట్టసభల్లో ప్రవేశించే అధికారం లభిస్తుందనే రాజ్యాంగపరమైన హామీ ఈచట్టంలో లేకపోవడం వల్ల సింగిల్ డిజిట్‌లో ఉన్న అగ్రవర్ణాలకు చెందిన మహిళలతే ఎన్నికలలో పోటీ చేస్తూ ప్రజాప్రతినిధులుగా చట్టసభల్లో ప్రవేశిస్తూ మెజార్టీ తలరాతల్ని రాసే విధాన కర్తలుగా మారిపోకతప్పదు.ఈనేపథ్యంలో జనాభాలో మెజార్టీగా కొనసాగుతున్న ఒబిసి వర్గాలకు చెందిన మహిళలకు మహిళా రిజర్వేషన్ల చట్టం అమలులోకి వచ్చినా చట్టసభల్లో మూడోవంతు ప్రాతినిధ్యం కలగా,కల్లగా మారే అవకాశముందని చెప్పక తప్పదు.ఇకపోతే వరల్డ్ ఎకనామిక్ ఫోరంఅధ్యయనం ప్రకారంమరో 267సంవత్సరాల తర్వాత మాత్రమే ఈదేశంలో రాజకీయ సమానత సాధ్యమవుతుంది. జనాభాలో సగభాగంగా కొనసాగుతున్న మహిళలు రాజకీయ వైకుంఠపాళిలో పావులుగా మారి ఆయా రాజకీయ పార్టీల ప్రయోజనాల పరిరక్షణకోసం తమ తోటిమహిళలపై జరుగుతున్న లైంగిక దాడులు, హత్యలు,అమానవీయమైన హింస పట్ల కుట్రపూరితమైన మౌనాన్ని పాటించడంతో వారిని బలిపశువులుగా మారుస్తున్నారు. ఢిల్లీలో, ఉత్తరప్రదేశ్‌లో, మధ్యప్రదేశ్‌లో, మహారాష్ట్రలో, గుజరాత్‌లో, ఆంధ్రప్రదేశ్, కేరళ, మణిపూర్, పశ్చిమబెంగాల్‌లలోనే కాకుండా ఇతర అనేక రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో మహిళలపై లైంగిక దాడులతోపాటు అత్యంత కిరాతకంగా హత్యల పరంపర కొనసాగుతున్నా జాతీయమహిళా కమిషన్‌తోపాటు ఆయా రాష్ట్రాల మహిళా కమిషన్లు రాజ్యాంగ సంస్థలుగా తమ అస్థిత్వానికి తగిన విధంగా వ్యవహరిస్తూ మహిళల రక్షణ కోసం పాటుపడడంలేదని బుద్ధిజీవులు అనుకుంటున్నారు. జాతి,మత, విద్వేషాల పోరాటంగా చిత్రీకరించబడి అగ్ని గుండంగా రగిలిపోతున్న మణిపూర్‌లో ఓ మతానికి, జాతికి చెందినస్త్రీలపై జరిగిన అత్యంత హేయమైన దాడిని దేశంతోపాటు మొత్తం ప్రపంచమంతా ఖండించిన రెండు నెలల తర్వాతవరకు జాతీయ మహిళా కమిషన్ స్పందించలేదు. ఇలాంటి హేయమైన సంఘటనలను లోతుగా పరిశీలించినప్పుడు తమ జాతిఅస్థిత్వం కోసం మనుగడ కోసం కలిసికట్టుగా పోరాడాల్సిన మహిళలు, పురుషుల కుట్రలూ, కుతంత్రాల వలలోచిక్కుకుని తమను తామే నరకంలోకి తీసుకుంటున్నవైనం ఆందోళన కలిగిస్తోంది. వీటన్నింటి ఫలితంగా ప్రపంచ వేదికపై జెండర్ సమానతతో, మహిళా సాధికారతలో భారతదేశ స్థాయి అత్యంత దయనీయమైన స్థాయికి నెట్టి వేయబడిందనడానికి ఇటీవల వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ తయారుచేసిన గ్లోబల్ జెండర్‌గ్యాప్‌ఇండెక్స్ లో చేర్చబడిన 156 దేశాలలో మనదేశం స్థానం 140గా గుర్తించబడడమే తిరుగులేని ఉదాహరణగా భావించకతప్పదు.ఈ నేపథ్యంలో మరో 136.06సంవత్సరాలు గడిస్తే తప్ప దేశంలో జెండర్ సమానత సాధ్యంకాదు. తరతరాలుగా సాంప్రదాయ ఉక్కు సంకెళ్లలో చిక్కుకుని విలవిల్లాడుతున్న మహిళలు ఐక్యపోరాటాలతో ఆ ఉక్కుసంకెళ్లను చేధించుకొని బయటకు రావాలి.పురుషాధిక్య సమాజంపై రాజీలేని పోరాటాలతోనే సమానత్వ సాధన సాధ్యమవుతుందనే సత్యాన్ని గుర్తించాలి. విద్య ద్వారానే మహిళల ఆర్థిక స్వావలంబన సాధ్యమవుతుందని ఆశించినప్పటికీ సదరు విద్యతో ఉన్నత ఉద్యోగాలు సంపాదించిన మహిళల్లో అధికశాతం మంది తమ భర్తలకు ఎటియమ్ కార్డులుగా మారుతున్న వైనం శోచనీయమే. దేశంలో మహిళలపై వివక్షను సమూలంగా నిర్మూలించడానికి భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 14,15,16,51లద్వారాపురుషులతో సమాన హక్కుల సాధన కోసం న్యాయ పోరాటాలతోపాటు విస్తృతమైన మహిళా ఉద్యమాలను చేపట్టాలి. సామాజిక, ఆర్థిక, రాజకీయ స్వేచ్ఛతో స్వావలంబనవైపు సాగిపోవడానికి అవసరమైనచట్టాలు, విధానాల రూపకల్పనతోపాటు వాటిని వంద శాతం అమలుపరిచే చిత్తశుద్ధిని ప్రభుత్వాలుప్రదర్శించినప్పు

MN 5 PG -bzffff.qxd:MN 5 PG -bzffff.qxd 01/01/01 9:22 AM Page 1



# డ్రగ్స్ కథా చిత్రంలో వేళ్లన్నీ తాడేపల్లి ప్యాలెస్ వైపే : ప్రత్తిపాటి

చిలకలూరిపేట,మార్చి23,ప్రభాతవార్త: విశాఖపోర్టులో పట్టుబడిన భారీ డ్రగ్ కంటైనర్ కేంద్రంగా దుమారం రేపుతున్న డ్రగ్స్ కథా చిత్రంలో వేళ్లన్నీ తాడేపల్లి ప్యాలెస్, వైకాపా పెద్దలవైపే చూపిస్తున్నాయని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శనివారం సాయంత్రం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నేరాలలో, ఘోరాలలో వైకాపా



బ్యాచ్ ఎంతగా ముదిరిపోయారో, దేశాలు, ఖండాలు దాటి నెట్‌వర్క్‌ను ఎలా విస్తరించారో ఈ పరిణామాలు అన్ని అందరి కళ్లకు కట్టినట్లు చూపుతున్నాయని ధ్వజమెత్తారు. అత్యంత కీలకమైన ఎన్నికల సమయంలో రూ50వేల కోట్లు విలువైన మత్తుపధార్థాలను ఇంత బాహాటంగా తరలించి తీసుకొని వచ్చారంటే ఎవరిని చూసుకొని వారికి ఆ ధైర్యమో అర్థం కావడంలేదని అన్నారు. రాష్ట్రాన్ని చంద్రబాబు సంస్కరణలలో, పెట్టుబడులలో, అభివృద్ధిలో నెంబర్1 చేయాలని కలలు కంటే, జగన్ 5 సంవత్సరాలలో అందుకు పూర్తివిరుద్ధంగా గంజాయి, డ్రగ్స్‌కు రాజధానిగా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సంధ్య ఆక్వా యండి కూనం వీరభద్రరావు,సిఈఓ కూనం కోటయ్య కుటుంబం తొలినుంచి వైకాపాకు అత్యంత సన్నిహితులు అన్న విషయంపై తాడేపల్లి పెద్దలు ఎందుకు నోరు మెదపడంలేదని ప్రత్తిపాటి ప్రశ్నించారు. వారి బంధానికి సంబందించిన ఫోటోలు, విరాళాలిచ్చిన వివరాలు కూడా బయటకు పొక్కినతరువాత కూడా తేలు కుట్టిన దొంగల్లా ఎందుకు మిన్నకుండిపోయారని ప్రత్తిపాటి చురకలు వేశారు. కూనం కరోనా సమయంలో ముఖ్యమంత్రి సహాయనిధికి రూ 50లక్షలు విరాళాలు ఇవ్వడం, విజయసాయిరెడ్డితో ఫోటోలు దిగి సామాజిక మాధ్యమాలలో పెట్టుకోవడం నిజం కాదా అని ప్రత్తిపాటి నిలదీశారు. మొత్తంమీద చూస్తే ఇప్పటికే దేశంలోఎక్కడ గంజాయి దొరికినా దాని మూలాలు ఏపిలోనే అన్న అపప్రథ మూటకట్టుకున్నది చాలక ఇప్పుడు ఇంత భారీ ఎత్తున డ్రగ్స్‌డీల్‌కు పాల్పడటం దారుణమైన విషయం అని ప్రత్తిపాటి అన్నారు. ఎక్కడో బ్రెజిల్ దేశంలో అధ్యక్షుడు మారితే వైకాపా నెంబర్2 విజయసాయి ట్విట్టర్‌లో అతనిని ట్యాగ్‌చేసి అభినందనలు చెప్పడం ఏమిటో, ఇప్పుడు ఇదే బ్రెజిల్ దేశంనుంచి విశాఖకు 25వేల కిలోల డ్రగ్స్ రావడం ఏమిటో, ప్రజలన్నీ గమనిస్తున్నారనే ఉన్నారని ప్రత్తిపాటి తెలిపారు. ఏపిలోని ఒక సాధారణ రాజకీయనాయకుడికి బ్రెజిల్ దేశానికి అధ్యక్షుడిగా ఎన్నికైన వ్యక్తికి శుభాకాంక్షలు తెలియచేయాల్సిన అవసరం ఏమిటో ప్రజలకు తెలియచేస్తే మంచిదని ప్రత్తిపాటి తెలిపారు. అన్నింటికి మించి ఇంటర్‌పోల్ ఇచ్చిన సమాచారం ఆధారంగా సిబిఐ వాళ్లు విశాఖ పోర్టులో సోదాలు చేస్తే అక్కడ పోర్టుసిబ్బంది, జగన్ యంత్రాంగం అడ్డుతగలాలని చూడటం, ఆ విషయాన్ని సిబిఐ స్వయంగా తమ ఎఫ్ఐఆర్‌లో ప్రస్తావించడంపై ఏం సమాధానం చెపుతారని ప్రత్తిపాటి ప్రశ్నించారు. తాడేపల్లి ప్రమేయం లేకుండానే ఇవన్నీ జరిగాయా, మార్చి16నే కంటైనర్ వస్తే మార్చి20వరకు సిబిఐ అధికారులను నిలువరించింది ఎవరో చెప్పాలని అధికార పక్షాన్ని ప్రత్తిపాటి డిమాండ్ చేశారు. ఇందుకోసమే విశాఖను పాలనా రాజధాని అంటూ హడావుడి చేస్తుంది, ఆ మాటున భూకబ్జాలు,డ్రగ్స్ మాఫియాలను పెంచి పోషించడానికేనా అని తీవ్రస్థాయిలో ప్రత్తిపాటి ధ్వజమెత్తారు. విశాఖ కేంద్రంగా జగన్ సాగిస్తున్న దారుణాలపై, అరాచక, అనైతిక కార్యక్రమాలపై గత ఎడాదే కేంద్ర హోంమంత్రి అమీత్‌షా కూడా తీవ్రవ్యాఖ్యలు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రత్తిపాటి గుర్తుచేశారు.

# ఘనంగా వివా ఐబి గ్రాడ్యుయేషన్ డే

పెదకాకాని,మార్చి23,ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్‌తొలి ఐబిపాఠశాల వివా నందు అంతార్జాతీయస్థాయి ఐబి (ఇంటర్నేషనల్ బాకలారియేట్)విద్యావిధానంలో ప్రీప్రైమరి విద్యను ముగించుకొని మిడిల్‌స్కూల్‌కు ప్రవేశం పొందుతున్న విద్యార్థులగ్రాడ్యుయేషన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రేడ్1,గ్రేడ్6 తరగతులకు ప్రవేశించనున్న విద్యార్థులను అభినందిస్తూ ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్




సర్టిఫికేట్ ను ప్రదానం చేశారు.ఈకార్యక్రమములో ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ చదువులో గొప్పగా రాణించాలంటే విద్యార్థులు సంతోషంగా ఉండాలని అన్నారు. విద్యాప్రమాణాలు,క్రమశిక్షణతో వివా అందించు విద్యవారిని ఇష్టపడి చదువుకునే మార్గంగా నిలుస్తుందని తెలిపారు.చదువుతో పాటు ఇతర అంశాలకు ప్రాధాన్యతనిస్తూ,ఒత్తిడిలేని అత్యుత్తమ విద్యను వివా అందిస్తుందని అన్నారు.ఈకార్యక్రమంలో వివా డైరెక్టర్ లెఫ్టినెంట్ కమాండర్ కె.ఎస్.రావు, ప్రిన్సిపల్ చదలవాడ సరళ,ఐబిప్రోగ్రాం సంధానర్త,కె.మాధవి,జూనియర్ క్యాంపస్ హెడ్ మామిళ్లపల్లి వేదవాణి,తల్లిదండ్రులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# ముస్లీం సమస్యల పరిష్కారమే ఎంహెచ్‌పిఎస్ లక్ష్యం

గుంటూరు విద్య, మార్చి 23,ప్రభాతవార్త : ముస్లీం సమస్యల పరిష్కారానికే ముస్లీం హక్కుల పోరాట సమితి ఏర్పాటైందని రాజకీయాలకి అతీతంగా సమస్యలపై గత 10సంవత్సరాలుగా పనిచేస్తూనే ఉందని ముస్లీం హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఖాజావలి అన్నారు.లాలాపేటలో జరిగిన ముస్లీం హక్కుల పోరాట సమితి సమావేశంలో జిల్లా అధ్యక్షుడు షేక్ ఇలియాస్ నియమితులైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక సామాజిక రాజకీయ రంగాల్లో




ముస్లీం లు వెనుకబడి ఉన్నప్పటికీ ప్రభుత్వాలు చిత్తశుద్ధిగా వారి అభివృద్ధికి నేటికి కృషిచేయకపోవడం విచారకర మన్నారు.ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన కమిషన్లు ముస్లీంల వెనుకబాటు గురించి స్పష్టంమైన నివేదికలు ఇచ్చినప్పటికీ నేటికీ ముస్లీంల కోసం ప్రత్యేక మైన పథకాలు ప్రవేశపెట్టకపోవడం దురదృష్టకరమన్నారు.ప్రసు_తం జరుగుతున్న ఎన్నికల్లో సైతం రెండు ప్రధాన పార్టీలు సైతం ఒక లోక్‌సభ స్థానం కూడా ముస్లీంలకు కేటాయించకపోవడం వారి వివక్షతకు నిదర్శనమని ఆయన ధ్వజమెత్తారు.ముస్లీంలలో ఉన్న అనైక్యత వలన ముస్లీంఉ తమకు రావలసిన న్యాయమైన వాటాను పొందలేకపోతున్నారని ఆయన తెలిపారు.ఐకమత్యమే ముస్లీంలకు శ్రీరామరక్ష అని ఖాజావలి అన్నారు.ఈ సందర్భంగా ముస్లీం హక్కుల పోరాట సమితి గుంటూరు జిల్లా అధ్యక్షులుగా నియమితులైన షేక్ ఇలియాస్ మాట్లాడుతూ ముస్లీం హక్కుల పోరాట సమితిని జిల్లాలోని అన్ని మండలాల్లో పర్యటించి కమిటీలు ఏర్పాటు చేస్తానని ముస్లీంలు ఎదుర్కొనే ఎటువంటి సమస్య అయినా ఆ సమస్య పరిష్కారానికి చిత్తశుద్ధిగా కృషిచేస్తానని తెలిపారు.తనపై విశ్వాసం ఉంచి తనను జిల్లా అధ్యక్షునిగా ఎంపిక చేసిన సభ్యులందరికీ ఇలియాస్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముస్లీం హక్కుల పోరాట సమితి యువజన విభాగం అధ్యక్షులు పఠాన్ అమీర్‌ఖాన్ షేక్ రహీంభాయ్ షేక్ అజీజ్,పల్నాడు జిల్లా అధ్యక్షులు షేక్ సిరాజ్ రాష్ట్ర కార్మిక నాయకులు షేక్ బాబు నగర అధ్యక్షులు షేక్ మీరావలి,షేక్ షాకీర్,షేక్ యాసిన్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన షేక్ ఇలియాస్ ను సభ్యులంతా అభినందించారు.

## స్వీడిష్ బైక్ మేకర్ నూతన ఆవిష్కరణ

విజయవాడ, మార్చి 23, ప్రభాతవార్త : స్వీడిష్ బైక్ మేకర్ హస్క్వర్నా విట్పిలెన్ 250ని రూ.2.19లక్షల ఎక్స్ షోరూమ్‌తో భారతదేశంలో ఆవిష్కరించిన రోజునే విడుదల చేసింది. ఇంజిన్ కెటిఎం 250 డ్యూక్ 13.5 లీటర్ ఫ్యూయల్ కెపాసిటీతో, 240 ఎమ్ఎమ్ డిస్క్ వెనుక, ముందు 350ఎమ్ఎమ్ డిస్క్ బ్రైబే బ్రేక్‌లతో 17 అంగుళాల సిక్స్ స్పోక్‌డ్ వీల్స్, ఎంఆర్ఎఫ్ టైర్లను కలిగి వుంది. కార్యక్రమంలో వరుణ్‌మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పివి సత్యనారాయణ, జనరల్ మేనేజర్ వి.పద్మజ, ఎజిఎం డి.సుధాకర్, ఏరియా మేనేజర్ ఎ.గోపిచంద్ తదితరులు పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా విజయలక్ష్మీ అమ్మవారి కళ్యాణం

గుంటూరు కల ్చరల్, మార్చి 23,ప్రభాతవార్త : స్థానిక అరండల్‌పేటలోని అష్టలక్ష్మీ సమేత శ్రీ లక్ష్మీనారాయణ స్వామి 29వ వార్షికబ్రహ్మోత్సవాల్లో శనివారం ఉదయం శ్రీచక్రాభిషేకం,నిత్యపూజలు అనంతరం విజయలక్ష్మీ నారాయణుల కళ్యాణం ఆలయ ప్రధానార్చకులు మర్రిపాటి ప్రసాద్, బృందం ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ,సముహూర్తం ,మాంగల్యపూజ,మాంగల్యధారణ అనేక పుష్పాలతో అభిషేకం,తలంబ్రాలు,విశేష హారతి మంత్రపుష ్పం,అష్టోత్తర పూజ వంటి కార్యక్రమాలతో కనులపండువగా జరిగింది.

అమరావతి వార్త



# చెక్‌పోస్టుల వద్ద నిరంతర నిఘా

### -ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
### -అక్రమ మద్యం, నగదు ఇతరత్రాలను గుర్తిస్తే తక్షణ చర్యలు
### -ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు

అమరావతి, మార్చి 23, ప్రభాతవార్త ప్రతినిధి: సాధారణ ఎన్నికల నేపథ్యంలో మద్యం, నగదు, విలువైన వస్తువులు తదితర అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు ఏర్పాటుచేసిన చెక్‌పోస్టుల వద్ద నిరంతర నిఘా ఉంటుందని జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు పేర్కొన్నారు.. శనివారం సిపి కాంతిరాణాతో కలిసి వివిధ చెక్‌పోస్టులను కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రకాశం బ్యారేజ్‌వద్ద వాహనాల తనిఖీని



పరిశీలించారు. ఇబ్రహీంపట్నం అటవీ చెక్‌పోస్టుతోపాటు తిరువూరు అంతరాష్ట్ర సరిహద్దు సరిహద్దు చెక్‌పోస్టు తదితర ప్రాంతాలను పరిశీలించారు. చెక్‌పోస్టుల వద్ద కార్యకలాపాలను పరిశీలించి, తిరువూరు, మైలవరం పరిధిలోని డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లను వివిధ ప్రాంతాలను సందర్శించారు.. ఈసందర్భంగా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడారు.. జిల్లాలో 21 చెక్‌పోస్టులు కార్యకలాపాలను ఎప్పటికపుడుపరిశీలిస్తున్నట్లు తెలిపారు.. లోపాలు ఏమైనా ఉంటే వెంటనే చక్కదిద్దుతున్నట్లు తెలిపారు. అధిక మొత్తంలోన నగదు, మద్యం, మత్తు పదార్థాలు , విలువైన వస్తువలు అక్రమ రవాణాపై పటిష్ట నిఘా ఉంటుందని, నిబంధనలు ఉల్లంఘించేవారిపై చట్టప్రకారం



చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. పోలీసు, ఎక్సయిజ్, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సిబ్బందితో పాటు సిఆర్‌పిఎఫ్ సిబ్బందిని కూడ మోహరించినట్లు తెలిపారు. ప్రస్తుతం ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు చేయటం జరుగుతోందని తెలిపారు. జిల్లాలో 42 ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు సమర్థవంతంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. రూ.50వేలకు మించి నగదు తీసుకెళ్లకూడదని, తప్పనిసరైతే అందుకు సంబంధించిన ఆధారాలు ఉండాలని లేకుంటే నిబంధనల మేరకు చర్యలు తీసుకోవటం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. తిరువూరు ఆర్డీఓ కె.మాధవి, ఎసిపి మురళీమోహన్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 'చట్టాలపై అవగాహన తప్పనిసరి'

ఎ కొండూరు, మార్చి 23, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలం ఎ కొండూరు కస్తూర్భా గాంధీ బాలికా విద్యాలయంలో బాలల చట్టాలపై అవగాహన



సదస్సు సామర్థ్యం పెంపుదలపై బాలికలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ రైట్స్ కౌన్సిలర్ జీవన్ కుమార్, ఎల్‌సిపిఓ కిరణ్, ఐసిపిఎస్ లత, ధనలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం వల్ల అనేక అనర్థాలు ఏర్పడతాయని బాల్య వివాహాలు జరపడం చట్ట వ్యతిరేకమని బాల్య వివాహాలు జరుగకుండా ప్రభుత్వం అధికారులు కఠిన చర్యలు తీసుకుంటున్నారని, ఈ సందర్భంగా బాలికల చట్టాలు, హక్కులపై అవగాహన కలిగి ఉండాలని కోరారు బాలికలు తల్లిదండ్రుల చైతన్యం కావాలని అవగాహన కల్పించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కెజిబివి ప్రిన్సిపల్ ఎస్‌కె మీరున్నీసా తిరువూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ జి.సత్యవతి, ఎసిడిపిఓ ఝాన్సీ, ఎ కొండూరు సెక్టార్ సూపర్‌వైజర్ టి.శివకుమారి ఆరోగ్య సిబ్బంది, సూపర్‌వైజర్, సచివాలయ మహిళ సంరక్షకురాలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ఐగా బాధ్యతల స్వీకారం

ఎ కొండూరు, మార్చి 23, ప్రభాతవార్త : :ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధిలో తిరువూరు సర్కిల్‌లోని మండల కేంద్రమైన ఎ కొండూరు ఎస్సైగా చల్లా కృష్ణ బాధ్యతలు చేపట్టారు. ఏలూరు జిల్లా పెదపాడు పోలీస్‌స్టేషన్ ఎస్సైగా బాధ్యతలు నిర్వహిస్తూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బదిలీల్లో భాగంగా ఎస్సై చల్లా కృష్ణను ఎ కొండూరుకు పోలీస్ ఉన్నతాధికారులు బదిలీ చేశారు.




## తహశీల్దార్‌కు ఎపియుడబ్ల్యుజె వినతి

మైలవరం, మార్చి 23, ప్రభాతవార్త : పాత్రికేయ కుటుంబీకులుగా, దేశ స్వాతంత్ర్య పోరాట యోదులుగా చరిత్ర పుటల్లో స్థానం పొంది సమాజంలో ప్రస్తుత జర్నలిస్టులకు స్ఫూర్తి ప్రధాతగా నిలిచిన భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా ఐజెయు మరియు ఏపియుడబ్ల్యుజె పిలుపు మేరకు జర్నలిస్టుల దేశవ్యాప్త కోరికల దినం కార్యక్రమాన్ని ఎపియుడబ్ల్యుజె వర్కింగ్ జర్నలిస్ట్ మైలవరం శాఖ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో తమ సమస్యలను పరిష్కరించాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మైలవరం తహశీల్దార్ రాజేశ్వరరావుకు అందచేయగా, జర్నలిస్టుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తహశీల్దార్ హామీయిచ్చారు. కార్యక్రమంలో ఎపియుడబ్ల్యుజె రాష్ట్ర కమిటీ సభ్యులు, ఎన్‌టిఆర్ జిల్లా కన్వీనర్ యు.వెంకట్రావు, ఉమ్మడి కృష్ణాజిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు చండీ నాగప్రసాద్, కార్యవర్గ సభ్యులు పగడాల శ్రీనివాస్ సీనియర్ పాత్రికేయులు మన్నే సాంబశివరావు, షేక్ జబ్బార్, బుద్దారపు వెంకట్రావు, వైవి కృష్ణ ప్రసాద్, రాజారెడ్డి, యర్రంశెట్టి రామకృష్ణ, వైడిపి రెడ్డి, కె.నరేష్, వంకా సాంబశివరావు, కోయ శివరామకృష్ణ, కెవిన్విడి ప్రసాద్, షేక్ సమీర్, ఎన్ శ్రీనివాస్, వై.నరేష్, కె.బాబు తదితరులు పాల్గొన్నారు.

# యువత భవిష్యత్‌ను అంధకారం చేసిన ప్రభుత్వం : జీవి

నరసరావుపేట టౌన్, మార్చి 23 ప్రభాతవార్త : రాష్ట్రంలోయువత భవిష్యత్‌ను అంధకారం చేసి వైకాపా ప్రభుత్వం ఎన్నో కుటుంబాలను చీకటిలోకి నెట్టిందని టిడిపి జిల్లా అధ్యక్షులు జివి ఆంజనేయులు అన్నారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రాన్ని



డ్రగ్స్ అడ్డాగా మార్చారని ఆరోపించారు. కల్తీ మద్యం, గంజాయి, డ్రగ్స్ మత్తులో వైకాపా యువత జీవితాలతో ఆట అడుతుందన్నారు. విశాఖలో దొరికిన డ్రగ్స్ వైకాపా చెందిన నాయకులకు సంబంధించినదిగా పేర్కొన్నారు. ఈ నెల 16న కంటైనర్ వస్తే 20వ తేది వరకు సిబిఐ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. టిడిపి హాయంలో పెట్టుబడుల ఆకర్షణలో ఏపి ముందు ఉంటే వైకాపా మాత్రం డ్రగ్స్, గంజాయి దిగుమతికి ప్రథమ స్థానంలో నిలపాటం శోచనీయమని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో అధికార పార్టీ వారు డ్రగ్స్ వ్యవహారం తెలుగుదేశానికి అంటగట్టే ప్రయత్నం కుట్ర చేయటం దుర్మర్గంగా ఉందని జిల్లా టిడిపి అధ్యక్షులు జివి ఆంజనేయులు అన్నారు.

## మంచినీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

గురజాల, మార్చి 24 ప్రభాతవార్తః పట్టణంలోని బంగ్లా సెంటర్‌కు చెందిన సుమారు 100 మంది మహిళలు తాగునీటి కోసం రోడ్డెక్కారు. ఖాళీ బిందెలతో గురజాల - మాచర్ల ప్రధాన రహదారిపై బైటాయించి ఆందోళనకు దిగారు. 20 రోజులుగా తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నామని,



అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ వార్డులో వాటర్ ట్యాంకు ఉన్నప్పటికీ నీటిని మాత్రం అందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు సంఘటనా స్థలానికి చేరుకొని మహిళలతో మాట్లాడారు. నీటి ట్యాంకరును పిలిపించి నీటిని అందించడంతో మహిళలు ఆందోళన విరమించి వెళ్లిపోయారు.

# బాపట్లకు రావడం పుట్టింటికి వచ్చినట్లుంది

### మంచి విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు
### బాపట్ల లోక్‌సభ ఉమ్మడి అభ్యర్థి టి.కృష్ణప్రసాద్

బాపట్ల,మార్చి23,ప్రభాతవార్త: బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థిగా తనను తెలుగుదేశం పార్టీ జాతీయ అద్యక్షులు ఎంపిక చేయడం అదృష్టంగా బావిస్తున్నానని టిడిపి.బిజేపి.జనసేన ఉమ్మడి పార్లమెంట్ అభ్యర్థి టి.కృష్ణప్రసాద్ తెలిపారు.స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్రవర్మతో కలిసి పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా తోలుత కార్యాలయ అవరణలో ఉన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి




పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈసందర్భంగా కృష్ణప్రసాద్ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో బాపట్ల పార్లమెంట్‌లోని అన్ని శాసన సభస్థానాలు టిడిపి కైవసం చేసుకుంటుందన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మంచి విజన్ ఉన్న నాయకుడన్నారు. ఆయన సారద్యంలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గంలో సమర్థవంతమైన న్యాయకత్వం ఉందన్నారు. తాను బాపట్ల రావడం పుట్టింటికి వచ్చినట్లు ఉందన్నారు.గతంలో ఉమ్మడి గుంటూరు జిల్లా ఎస్పీగా విదులు నిర్వహించానని ఈప్రాంతంపై తనకు పూర్తి అవగాహన ఉందన్నారు. హైదరాబాద్ వంటి నగరాన్ని అభివృద్ధి చేసింది చంద్రబాబు నాయుడే నన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ రావడం వలన రాష్ట్రం,దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ రావాలంటే తెలుగుదేశం కూటమికి ఓటు వేసి గెలిపించాలన్నారు.అనంతరం ఎంపి అభ్యర్థి కృష్ణప్రసాద్‌ను నరేంద్రవర్మ,జనసేన సమన్వయ కర్త నామన వెంకటశివన్నారాయణ,నాయకులు,కార్యకర్తలు పూలమాలలు,దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## విద్యాభివృద్ధితోనే ఉన్నతస్థానాలు

గుంటూరు విద్య, మార్చి 23,ప్రభాతవార్త : దళితులు ఆదివాసీలు విద్య ఉద్యోగ సామాజిక రంగాల్లో అభివృద్ధి సాధిస్తేనే సమాజంలో ఉన్నతమైన స్థాయిలో ఉంటారని రాష్ట్ర హార్టికల్చర్ అడిషనల్ డైరెక్టర్ కె.బాలాజీ నాయక్ అన్నారు.డాక్టర్ రంజన్‌బాబు అండ్ డాక్టర్ స్వర్ణలతా దేవి ఫౌండేషన్ 5వ వారి ్షకోత్సవ సందర్భంగా గుంటూరు సంతోష్‌నగర్ కార్డ్ ్స ఆర్నాల్డ్ పౌలస్ ఆడిటోరియంలో ఏర్పాటుచేసిన ఉమెన్ ఆఫ్ ది ఇయర్ అవార్డ్సు సభకు ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు.సామాజిక సేవయే పరమావధిగా పనిచేస్తున్న డాక్టర్ రంజన్‌బాబు డాక్టర్ స్వర్ణలతాదేవి ఫౌండేషన సమాజంలో ఆయా రంగాల్లో విశేష సేవలందించిన మహిళా మూర్తులకు అవార్డుల ప్రధానోత్సవం చేయడం ద్వారా వారిలో మరింత స్ఫూర్తిని నింపినట్లు అయిందని ఆయన పేర్కొన్నారు.కార్య క్రమానికి ఫౌండేషన్ కోశాధికారి ఎం.సత్యవాణి అధ్యక్షత వహించగా,వెడ్స్ డైరెక్టర్ స్వర్ణలతాదేవి , ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సంధ్యాకోల్ , ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఛైర్మన్ డాక్టర్ ఫ్రాంక్ విశ్వనాద్ మాట్లాడుతూ ఫౌండేషన్ సేవలు ఎనలేనివన్నారు.వివిధ రంగాల్లో విశేష కృషిచేసిన మహిళా మణులు డాక్టర్ సంధ్యాకోల్,డాక్టర్ షమా సుల్తానా,డాక్టర్ వై.మేరీ భారత్ జ్యోతి,డాక్టర్ ఎం.స్వర్ణలత,డాక్టర్ సుగుణదీన మేరీ కృపా,బాయ్ ఆర్.జి.షీలాలకు ఉమెన్ ఆఫ్ ది ఇయర్ అవార్డ్సు ప్రధానం చేయడం జరిగింది.

## భగత్‌సింగ్‌కి ఘననివాళి

విజయవాడ, మార్చి 23, ప్రభాతవార్త : షహీద్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల 93వ వర్ధంతి సందర్భంగా ఆల్ ఇండియా జైహింద్ (ఏఐజెపి) పార్టీ వ్యవస్థాప అధ్యక్షులు నాగిరెడ్డి దశరథరామ్ రెడ్డి గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో శనివారం సమావేశం నిర్వహించారు. ఆ క్రమంలో ఆయన మాట్లాడుతూ వివిధ పార్టీలకు చెందిన నాయకులందరూ ప్రజా సమస్యలపై పోరాడుతున్నారని భగత్‌సింగ్‌ని ఉరితీయడం అన్యాయమని, ఆయన సహచరులు బ్రిటీష్‌వారితో కలిసి




చంపడం, బ్రిటీష్‌వారు లాలా లజపతిరాయ్‌పై లాఠీచార్జ్ చేయడం భగత్‌సింగ్ చలించి, బ్రిటీష్‌వారి ప్రజా వ్యతిరేక చట్టాలు తయారు చేస్తున్న పార్లమెంట్‌లో భయపెట్టాలనే ఉద్దేశ్యంతో ఈ ముగ్గురు పొగబాంబులు వేశారని తెలిపారు. కార్యక్రమంలో జాతీయ నవరంగ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ జలీల్, ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జిఎస్ ఫణిరాజు, కందుల పరమేష్, సిరంశెట్టి నాగేంద్రరావు, కె.శ్రీనివాసరావు, పోతుల బాలకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## 'పెన్షన్ పెట్టుబడికి సరైన సమయం'

విజయవాడ, మార్చి 23, ప్రభాతవార్త : భారతదేశంలో వడ్డీరేట్లు రాబోయే కొద్ది నెలల్లో ప్రస్తుత సాయిల నుండి తగ్గుతాయన్న మార్కెట్ నిపుణుల అభిప్రాయం ప్రకారం కస్టమర్లకు ప్రస్తుత 7శాతం వడ్డీ రేటు, యాన్యుటీ ప్రోడక్ట్‌లో తమ పెట్టుబడిని లాక్‌ఇన్ చేసుకునే అవకాశాన్ని కల్పిస్తోంది. ఐసిఐసిఐ ప్రూ గ్యారెంటీడ్ పెన్షన్ ప్లాన్ ఫ్లెక్సీ యాన్యుటీ ఉత్పత్తుల్లో ప్రత్యేకంగా నిలుస్తూ చెల్లించిన ప్రీమియంలకు 100శాతం వాపసును అందిస్తుందని సంస్థ తెలిపింది.

--------

# ఎన్నికల్లో కీలకంగా దొంగ ఓట్లు కట్టడి, సానుకూల ఓటింగ్ పెంపు :ప్రత్తిపాటి

చిలకలూరిపేట,మార్చి23,ప్రభాతవార్త: చావోరేవోగా మారిన సార్వత్రిక ఎన్నికల అంతిమ ఘట్టంలో కార్యకర్తలంతా అదే స్ఫూర్తితో పనిచేయాల్సిన అవసరం ఉందని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. విజయవాడ ఎ1 కన్వెన్షన్ సెంటర్‌లో శనివారం తెలుగుదేశం పార్టీ అభ్యర్దుల వర్క్‌షాప్‌లో పాల్గొన్న మాజీమంత్రి ప్రత్తిపాటి మాట్లాడుతూ ముఖ్యంగా అధికారపార్టీ కనుసన్నలలో ఇప్పటికి లక్షల సంఖ్యలో ఉన్న దొంగ ఓట్ల కట్టడి, సానుకూల ఓటర్లసంఖ్య





రోజురోజుకి పెంచుకోవడం, అధికార వైకాపా ఎన్నికల అక్రమాలని ఎక్కడికక్కడ అడ్డుకోవడం, తెలుగుదేశం రాక అవసరాన్ని రాష్ట్ర ప్రజలందరికి వివరించడంలో మరింత క్రియాశీలకంగా పనిచేయాల్సిన అవసరం ఉందని ప్రత్తిపాటి సూచించారు.రానున్న45రోజులు ఇదొక యజ్ఞంగా పెట్టుకొని శ్రమిస్తే తప్పక ఆశించిన లక్షాలు చేరుకోని తీరుతామని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధినేత చంద్రబాబు హజరై దిశానిర్ధేశం చేసారు. రాబోయే రెండు నెలల ఎన్నికల కార్యాచరణ, ఎన్నికల వ్యూహం, పోల్ మేనేజ్‌మెంట్‌లో అనుసరించాల్సిన వూహలపై అవగాహన కల్పించారు. అభ్యర్దులతో పాటు ప్రతి నియోజకవర్గానికి సంబంధించి వారు ఇప్పటికే నియమించుకున్న అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్, పొలిటికల్ మేనేజర్,సోషల్ మీడియా మేనేజర్లు ఈ కార్యక్రమానికి హజరయ్యారు. చిలకలూరిపేట నుంచి ప్రత్తిపాటితో పాటు ఆ నలుగురు కూడా సమావేశంలో పాల్గొన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి, అభ్యర్దులకు ఉండే హక్కులు, అధికార పార్టీ కుట్రలవంటి అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఎన్నికల్లో ప్రచారం, నామినేషన్ల దాఖలు వంటి అంశాలపైన దివా నిర్ధేశం చేశారు. చంద్రబాబు నాయుడు స్వయంగా దీనిపై అభ్యర్దులందరికి వివరించారు. జనసేన, బిజెపిల నుంచి ఆ పార్టీ రాష్ట్ర నాయకులు కూడా ఒక్కొక్కరు వంతున ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## జనసేన నాయకుడిపై హత్యాయత్నానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి : బాలాజీ

చిలకలూరిపేట,మార్చి23,ప్రభాతవార్త: ఓటమి భయంతో వైసిపి నాయకులు ప్రతిపక్ష నాయకులపై భౌతికదాడులకు పాల్పడుతున్నారని, రానున్న రోజులలో వైసిపి గూండాలకు తగిన రీతిలో బుద్ధి చెపుతామని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్రా కో కన్వీనర్ పెంటేల బాలాజీ అన్నారు. శనివారం తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దుర్గి మండలం, మించాలపాడు గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకులు పసుపులేటి ప్రసాద్, హనుమంతురావు, సింగంశెట్టి మధు, దాసరి చెన్నయ్యలపై దారికాచి వైసిపి వర్గీయులు హత్యాయత్నానికి పాల్పడిన ఘటనను బాలాజీ తీవ్రంగా ఖండించారు. మీ అంతు చూస్తాం, చంపేస్తామంటూ గాయలు పైకి కనపడకుండా పిడిగుద్దులు గుప్పించారని, నలుగురు



జనసేన నేతలను దారుణంగా చితకబాదారని, గొడ్డళ్లతో కారును ధ్వంసం చేశారని బాలాజీ వివరించారు. చిలకలూరిపేట సభకు వెళ్లి రావడం, ఉమ్మడి అభ్యర్ది గెలుపుకోసం ప్రచారం చేస్తున్న కసితో ఇటువంటి దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇటువంటి సంఘటనలు ఎటువంటి సంకేతాలు అందిస్తాయో వైసిపి ఆలోచిం చుకోవాలని సూచించారు. ప్రశ్నిస్తే దాడులు, తమ పార్టీకి వ్యతిరేకంగా ప్రచారం నిర్వహిస్తే హత్యాయత్నమా, అసలు ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నామా అని ప్రశ్నించారు. ఈ ఎన్నికల్లో ఉమ్మడి కూటమి పోరాడుతున్నది అరాచకాన్ని, హింసను, కక్ష సాధింపును నమ్ముకున్న పార్టీతో అన్నవిషయాన్ని జనసేన పార్టీ అధినేత గతంలోనే స్పష్టం చేశారని గుర్తుచేశారు. అధికారులు ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని బాలాజీ డిమాండ్ చేశారు.

## కనపర్రు హైస్కూల్‌లో భగత్‌సింగ్ వర్ధంతి

నాదెండ్ల,మార్చి23,ప్రభాతవార్త: చిలకలూరిపేట రోటరిక్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని కనపర్రు నైస్ పాఠశాలలో శనివారం సర్దార్ భగత్‌సింగ్ 93వ వర్దంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు చిలకలూరిపేట రోటరిక్లబ్ అధ్యక్షుడు కాపు వెంకట్రావు అధ్యక్షత వహించారు. తొలుత సర్దార్ భగత్‌సింగ్ చిత్రపటానికి రోటరి నాయకులు, పాఠశాల ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రోటరిక్లబ్ మాజీ అధ్యక్షుడు, సిఆర్ కళాశాల చరిత్రోపన్యాసకులు తోటకూర వేంకట



నారాయణ విద్యార్దులకు భగత్‌సింగ్ జీవిత చరిత్రగురించి వివరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ డైరక్టర్లు వెంకట రాఘవులు, కొల్లా శివప్రసాద్, పాఠశాల డైరక్టర్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## 'భగత్‌సింగ్ పోరాట స్ఫూర్తితో యువత ఉద్యమించాలి'

చిలకలూరిపేట,మార్చి23,ప్రభాతవార్త: నిరంతర సమస్యల పరిష్కారం కోసం యువత భగత్‌సింగ్ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని సిపిఐ ఏరియా కార్యదర్శి సుబ్బాయమ్మ పిలుపునిచ్చారు. శనివారం సిపిఐ కార్యాలయంలో సర్దార్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల 93వ వర్దంతి సందర్బంగా ఏర్పాటుచేసిన సభలో ఆమె మాట్లాడుతూ సమసమాజ స్దాపనే ధ్యేయంగా సోషలిజాన్ని కాంక్షించిన భగత్‌సింగ్ ఆశయాలకోసం యువత పాటుపడాలని అన్నారు. 23 సంవత్సరాల వయసులో దేశంకోసం ప్రాణాలు అర్పించిన పోరాట యోధులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌లని తెలిపారు. వారు సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా పోరాడితే నేడు మోడీ ప్రభుత్వం వారినే ఆహ్వానించి దేశసంపదను కట్టబెడుతుందని విమర్శించారు. తొలుత సర్దార్ భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు తాళ్లూరి బాబూరావు, పేలూరి రామారావు, చెరుకుపల్లి నిర్మల, నాయుడు శివకుమార్, గాత్రం భగత్‌సింగ్, బొంగా భగత్‌సింగ్, మున్సిపల్







వర్కర్స్ యూనియన్ నాయకులు చెంచయ్య, పోతురాజు, సురేష్, నియోజకవర్గ ఏఐఎస్ఎఫ్ నాయకులు టి ధ్వని, నాగేశ్వరరావు, సాయినా యక్, పృధ్వీ, ఎమ్మార్పీయస్ జిల్లా అధ్యక్షుడు అద్దంకి బాబు, టి రమేష్, రత్నబాబు, సిపిఐ నాయకులు తాడి వెంకటయ్య, ఆరాధ్యుల రామకృష్ణ, రత్నకాంత్, సుబ్బాయమ్మ, నరసమ్మ, లక్షాధికారి తదితరులు పాల్గొన్నారు. గిరిజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సర్దార్ భగత్‌సింగ్ 93వ వర్దంతి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన చిత్రపటానికి ఐక్యవేదిక నాయకులు పూలమాలలువేసి నివాళులు అర్పిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటీష్‌పాలనను వ్యతిరేకిస్తూ ఉద్యమాలను చేపట్టిన కుటుంబంలో భగత్‌సింగ్ జన్మించారని అన్నారు. యుక్తవయసులోనే ఐరోపా విప్లవ ఉద్యమాలను గురించి చదివిన భగత్‌సింగ్, అరాచకవాదం, సామ్యవాదానికి ఆకర్షితులైనారని అన్నారు. భారత బ్రిటన్ రాజకీయ ఖైదీలకు సమాన హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తూ జైలులో 64రోజులు నిరాహారదీక్షను చేపట్టడం ద్వారా భగత్‌సింగ్ విపరీతమైన మద్దతును కూడగట్టుకున్నారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి శీనునాయక్, వివిధ సంఘాల నాయకులు బి చిననాయక్, దేవరడేవిడ్, డి రాంబాబు నాయక్, కె నాగేశ్వరరావు, టి వీరేంద్ర, బి వెంకట్, చుండూరి ఆనందబాబు, మోగిలి సాంబయ్య తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు. సిఐటియు కార్యాలయంలో సర్దార్ భగత్‌సింగ్ 93వ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. సిఐటియు మండల కన్వీనర్ పేరుబోయిన వెంకటేశ్వర్లు, సిఐటియు సంఘాల ప్రతినిధులు టి భారతీ, టి ప్రతాప్‌రెడ్డి, సాతులూరి లూథర్, సాత్విక్, కాకాని రోశయ్య, ఫైరోజ్, ఉషారాణి, షేక్ రిహానా, ప్రకాస్, సాతూలూరి బాబు, బి కోటానాయక్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# పల్నాడు జిల్లా వార్త



## వాగ్దేవి కళాశాలలో జాబ్‌మేళా

నరసరావుపేట, మార్చి 23 ప్రభాతవార్త : వాగ్దేవి డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన మెగా జాబ్‌మేళా విజయవంతమైంది. వివిధ కంపెనీలకు 252మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారు. వివరాలను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్‌తెలిపారు. సథర్లాండ్ గ్లోబల్ సర్వీసెస్, టెలీ పెర్ఫార్మన్స్, యాక్సిస్, హెడ్ఎఫ్‌సి, సన్ ఫ్యాబ్, న్యూ టెక్ ఇండస్ట్రీస్, టాటా ఎలక్ట్రానిక్స్, డిబిఎస్, మణిపాల్ సిగ్న, ఎబిక్ష్ కాష్, టెక్నోటాస్క్, వన్ బీపీఓ,



ఐడిబిఐ బ్యాంక్ తదితర 20 కంపెనీలు జాబ్‌మేళాలో పాల్గొన్నాయని తెలిపారు.హెచ్ఆర్ అండ్ సిఓ హైదరాబాద్ వారి సహకారంతో జాబ్‌మేళా నిర్వహించామని పేర్కొన్నారు. వివిధ కళాశాలలకు చెందిన 800మంది యువత పాల్గొన్నారని తెలిపారు. వారిలో 252మంది ఆయా కంపెనీలు ఉద్యోగాలు ఎంపిక చేయటం జరిగిందన్నారు. వారికి ఏడాదికి వార్షిక వేతనం రూ.150.000 నుండి రూ. 4,20,000 వరకు ఉంటుందన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్స్ ఓగూరి నాగేశ్వరరావు, రామ కోటేశ్వరరావు, సూదా సురేష్, ఎం కోటేశ్వరరావు, కృష్ణరావు, ఇస్కేపల్లి క్రిష్ణకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## చైన్‌స్నాచింగ్ కేసులు చేధించిన పోలీస్‌లు: -రూ.8 లక్షల బంగారు వస్తువుల రికవరీ

నరసరావుపేట, మార్చి 23 ప్రభాతవార్త : పలు ప్రాంతాలలో చైన్ స్నాచింగ్ చోరీలకు పాల్పడుతున్న నిందితున్ని, ఆతనికి సహాయం చేస్తూభాగస్వామిగా మారిని మరో యువకుడిని పోలీస్‌లు పట్టుకున్నారు. వివరాలను పట్టణ ఒన్ టౌన్ సిఐ సిహెచ్ కృష్ణారెడ్డి, టూటౌన్ సిఐ భాస్కర్, ఎస్ఐలు



అశోక్‌లు విలేకరుల సమావేశంలో తెలిపారు. బల్లికురవ గ్రామానికి చెందిన షేక్ నాగుర్ బాబు అలియాస్ బాషా చోరీలకు అలవాటు పడ్డాడు. ఇతనిపై 15 చోరీ కేసులు నమోదు అయ్యాయి. చైన్ స్నాచింగ్‌లకు అధికంగా పాల్పడి జైలు జీవితం గడిపాడు. గుంటూరుజైలులో ముప్పాళ్ళ మండలం దమ్మలపాడు గ్రామానికి చెందిన అరె మురళి మోహన్‌రెడ్డి పరిచయం అయ్యాడు. నరసరావుపేటకు చెందిన ఒక మహిళతో పరిచయం పెట్టుకున్న నిందితుడు బాషా పనికి వెళుతున్నాని చెప్పి గత నెలలో ఎం సరోజినమ్మ అనే మహిళ మెడలో బంగార ం చోరీ చేసాడు. వారి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తును జిల్లా ఎస్పీ వై రవిశంకర్‌రెడ్డి, డిఎస్‌పి వర్మ ఆదేశాల మేరకు చేసామని సిఐలు తెలి పారు. నాదెండ్ల, నకరికల్లు, నరసరావుపేట పిఎస్‌ల పరిధిలో నిందితుడు చోరీలు చేసాడు. తమ పిఎస్‌లు సైదా, సుబ్బారావు, వీరాంజనేయులు, స్టేషన్ రైటర్ శ్రీనివాసరెడ్డిలు పాత చెక్ పోస్టు వద్ద నాగుర్ బాషా, మురళీమోహన్‌రెడ్డిలను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి రూ.8 లక్షల విలువ చేసే బంగారు వస్తువులను స్వాధీనం చేసుకున్నారని సిఐ సిహెచ్ కృష్ణారెడ్డి, టూటౌన్ సిఐ భాస్కర్‌లు వివరించారు.


## 'సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైకాపా ప్రభుత్వం రావాలి '

నరసరావుపేట, మార్చి 23 ప్రభాతవార్త : పట్టణంలోని 1వ వార్డులో650 మందికి అమ్మఒడి, 136 మందికి విద్యా దీవెన, 318 మందికి ఇళ్ళ పట్టాలు, విద్యా దీవెన, పెన్షన్‌లు 750మందికి . కాపు నేస్తం 299మందికి ప్రభుత్వం అందించిందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. వార్డు పర్యటనలో ఆయన ఇంటింటికి వెళ్లి స్దానికులతో మాట్లాడారు. ఇంజనీరింగ్ వంటి చదువులు చదివే వారికి ఫీజ్ రీఎంబర్స్‌మెంట్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. డ్వాక్రా మహిళలలకు రుణామాఫీ రూ.26వేల కోట్లు చేసారని తెలిపారు.డ్వాక్రా గ్రూపు రుణాలకురుణా మాఫీ మళ్లీ సియం జగన్ మోహన్‌రెడ్డి ఇస్తారని తెలిపారు. 90 రోజుల్లో ఇళ్ళ స్దలాలకు స్దల సేకరణ చేసి దరఖాస్తు చేసిన



వారికి అందిస్తామని తెలిపారు. పవన్ కళ్యాణ్ అభిమానులు ఆలోచన చేయాలని సియం పదవిలో ఎటువంటి కేటాయింపు లేకుండా చంద్రబాబు వాడుకునే కార్యక్రమం చేసారన్నారు. కాపులకు రాజ్యాధికారం లేకుండా కేవలం ఓట్లు కోసం డ్రామాలు ఆడే టిడిపికి ఓటు వేయ వద్దన్నారు. మంత్రి వర్గంలో పెద్ద స్దానం కల్పించి, కాపు నేస్తం వంటి పథకాలతో అనేక విధాలుగా అండగా కాపులకు సియం వైఎస్ జగన్ నిలిచారని తెలిపారు. అన్ని వర్గాలకు సంక్షేమం, అభవృద్ధి అందించే వైకాపా ప్రభుత్వాన్ని తిరిగి గెలిపించుకునే బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. అత్యధిక మెజార్టీతో నరసరావుపేటలో వైకాపాను వరుసుగా హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోరారు. కార్యక్రమంలో పుడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, ఏపి కనీసవేతనల బోర్డు మెంబర్ రామిశెట్టి కొండా స్దానిక నాయకులు పాల్గొన్నారు.

## ఓటమి భయంతో టిడిపి, జనసేనలపై దాడులు : టిడిపి



నరసరావుపేట, మార్చి 23 ప్రభాతవార్త : సార్వత్రిక ఎన్నికలలో ఓటమి భయంతో అధికార పార్టీ వైకాపా ప్రతిపక్ష పార్టీలపై దాడులు చేస్తుందని జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య ఆరోపించారు. దాడులను ఆయన శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఖండించారు. గత 30రోజుల కాలంలో ఎన్నికల కమీషన్ షెడ్యుల్ ప్రకటించే ముందు, ప్రకటించిన తర్వాత అధికార పార్టీ అరాచాకలు పెరిగాయని తెలిపారు. మరీ ముఖ్యంగా పల్నాడు జిల్లాలో ఏ నియోజకవర్గంలో గెలుపు అవకాశాలు లేని వైకాపా దాడులతో భయపెట్టి విజయంసాధించలని ప్రయత్నాలు ప్రారంభించటం జరిగిందన్నారు. మాచర్ల, గురజాల, వినుకొండ వంటి నియోజకవర్గాలలో టిడిపి, జనసేనకు చెందిన నాయకులను టార్గెట్ చేసుకుని వారి అస్తులను ధ్వంసం చేస్తున్నారని, వారికి చెందిన వాహనాలు దగ్ధం చేయటం జరిగిందన్నారు. ఈ సంఘటనలపై పోలీస్‌లు ఫిర్యాదు చేసిన పట్టించుకునే పరిస్దితి లేక పోవటం ఎంత దారుణంగా ఉందో అర్దం చేసుకోవాలన్నారు. టిడిపి, జనసేనల పై జరుగుతున్న దాడులపై ఎన్నికల కమీషన్, జిల్లా ఎన్నికల అధికారుల స్పందించాలని కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య డిమాండ్ చేసారు.

## జిల్లా ఎన్నికల అధికారులతో కలెక్టర్ సమావేశం

నరసరావుపేట టౌన్, మార్చి 23 ప్రభాతవార్త : ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలకు సంబంధించి జిల్లా ఎన్నికల అధికారులతో కలెక్టర్‌ఎల్ శివశంకర్ శనివారం వీడియా కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. సి-విజిల్ యాప్ పెర్ఫార్మెన్స్‌ను పరిశీలించారు. సివిజల్‌లో వస్తున్న సమస్యలను పరిష్కారించాలని ఆదేశాలు ఇచ్చారు. యాప్ సమస్యలు పరిష్కారిస్తున్న అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించారు. ఎవైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకుని రావాలని కోరారు. సువిధ యాప్‌లు గురించి వివరాలు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల ఫారమ్‌లను సకాలంలో పరిష్కారించాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్న ప్రదేశాలలో అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఫ్లయింగ్ స్క్వాడ్ టీములకు జిపిఎస్ అనుసంధానం జరిగిందన్నారు. చెక్‌పోస్ట్‌ల వద్ద సీసి కెమెరాలు అనుసంధానం చేసామని తెలిపారు. రిటర్నంగ్ అధికారులు రోజువారీ నివేదికలు పంపాలని ఆదేశాలు జిల్లా కలెక్టర్ ఎల్ శివశంకర్ ఇచ్చారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ, జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు పీఆర్కే పరామర్శ


మాచర్ల, మార్చి 23 ప్రభాతవార్తః నియోజకవర్గ పరిధిలో అనారోగ్య కారణాలతో మృతిచెందిన పలువురికి శనివారం ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు ఆర్ధికసాయం అందించారు. మండలంలోని రాయవరంకు చెందిన దొండపాటి నాసర్‌రెడ్డి అనారోగ్య కారణాలతో మృతిచెందగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పీఆర్కే గ్రామానికి చేరుకున్నారు. నాసర్‌రెడ్డి భౌతికకాయం



వద్ద నివాళులర్పించారు. అలాగే మాచర్ల పట్టణంలోని 10వ వార్డుకు చెందిన యండపల్లి జానీబాషా మృతిచెందగా అతని కుటుంబసభ్యులను పరామర్శించి రూ. 10 వేల ఆర్ధికసాయం అందించారు. అలాగే వెల్దుర్తి మండలం గంగిరెడ్డిపల్లెకు సచివాలయ కన్వీనర్ నాగరాజు మృతిచెందగా ఎమ్మెల్యే పీఆర్కే మృతుని కుటుంబసభ్యులను పరామర్శించి రూ. 10 వేల ఆర్ధికసాయం అందించారు. మృతుల కుటుంబాలకు అండగా ఉంటానని హామీనిచ్చారు.

## కాకతీయ కమ్మసత్రంలో భారీ అన్నదానం

మాచర్ల, మార్చి 23 ప్రభాతవార్తః రెంటచింతల మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన సత్రశాలలో శివపార్వతుల కల్యాణం జరిపి 16 రోజులు పూర్తయిన సందర్భంగా శనివారం సత్రశాలలోని కాకతీయ కమ్మ సత్రంలో భారీ అన్నదానం జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ సీనియర్ నేత, మాచర్ల మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు హాజరయ్యారు. కాగా సత్రం



అధ్యక్షునిగా ఉన్న సీతారామయ్య అనారోగ్య కారణాలతో తన పదవి నుంచి తప్పుకోవడంతో యాగంటి మల్లికార్జునరావు నూతన అధ్యక్షునిగా పులుకూరి సుందరరావును నియమించారు. సత్రంలో టీడీపీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కమిటి నిర్ణయించింది. యాగంటి మాట్లాడుతూ కమ్మ వర్గీయులు ఐక్యంగా ఉంటూ ముందుకు సాగాలన్నారు. వర్గీయులంతా సత్రం అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఈ కార్యక్రమంలో కావూరి నాగయ్య, లింగా పున్నారావు, పుల్లయ్య, నరసింహారావు, చిరుమామిళ్ల కాంతయ్య, సీతారామయ్య, గోనుగుంట్ల రామ్మూర్తి, పులుకూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం స్వాధీనం

మాచర్ల, మార్చి 23 ప్రభాతవార్తః దుర్గి మండలం అడిగొప్పులలోని నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి ఆలయం వెనుకవైపు ప్రాంతంలో శనివారం మాచర్ల సెబ్ అధికారులు దాడులు నిర్వహించారు. చల్లా పున్నారావు అనే వ్యక్తి 13 బాటిళ్ల అక్రమ మద్యం కలిగి ఉండడాన్ని గుర్తించారు. అతడ్ని అదుపులోకి తీసుకొని మద్యం స్వాధీనం చేసుకున్నారు.



## నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలి: ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్యాంప్రసాద్

మాచర్ల, మార్చి 23 ప్రభాతవార్తః అధికారులు నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్యాంప్రసాద్ అన్నారు. మండలంలోని విజయపురిసౌత్‌లో గల రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టును శనివారం ఆయన పరిశీలించారు. చెక్‌పోస్టు వాహనాలు తనిఖీ జరుగుతున్న తీరును దగ్గరుండి పర్యవేక్షించారు. అనంతరం అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతి అధికారి తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. విధి నిర్వహణలో అలసత్వం పనికిరాదన్నారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి సీజ్‌లను ఈఎస్ఎంఎస్ పోర్టర్‌లో నివేదించాలన్నారు. వాహనాల రాకపోకలపై పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో సమాచారాన్ని అందించాలని రిటర్నింగ్ అధికారి శ్యాంప్రసాద్ సూచించారు.



## కారు ధ్వంసం కేసును తప్పుదోవ పట్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

మాచర్ల, మార్చి 23 ప్రభాతవార్తః టీడీపీ నేత ఇర్లా సురేష్ కారు ధ్వంసం కేసును తప్పుదోవ పట్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు డిమాండ్ చేశారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వైసీపీ పాలనలో కులాల మధ్య చిచ్చుపెడుతున్నారని మండిపడ్డారు. నియోజకవర్గంలో నాలుగుసార్లు గెలిచాం



అని చెప్పుకోవడం తప్ప అభివృద్ధి చేసిందేమీ లేదన్నారు. తురకా కిషోర్ అనే వ్యక్తిని అడ్డుపెట్టుకొని వడ్డెర సామాజిక వర్గాన్ని నాశనం చేస్తున్నారన్నారు. వైసీపీ ఆగడాలు ఇంకెంతో కాలం సాగవని, వారిని ఇంటికి పంపించే రోజులు దగ్గర పడ్డాయని అన్నారు.

## నేడు శ్రీ ప్రసన్నాంజనేయస్వామివారి తిరుణాళ్ల

యడ్లపాడు, మార్చి 23, ప్రభాతవార్త : మండల పరిధిలోని చెంఘీస్ఖాన్‌పేట పంచాయితీ పరిధిలోని సంగం గోపాల పురం గ్రామ సమీపంలో కొండలలో వేంచేసియున్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామివారి 33వ తిరుణాల ఈ నెల 24వ తేది అదివారం జరుపనున్నట్లు అలయ నిర్వాహక కమిటి తెలిపింది. పురాతన చరిత్ర కలిగిన ప్రాంతములో కొండవీడు కొండలలో వెలసిన ఈ స్వామికి ప్రతిసంవత్సరం క్రమం తప్పకుండా ఈ ప్రాంత వాసులు తిరుణాల నిర్వహించుతున్నారు. పరిసర ప్రాంత వాసులే కాకుండా సుదూర ప్రాంతాల నుండి స్వామిని దర్శించుకొనుటకు భక్తులు భారీగా తరలి వస్తారు. ఈ తిరుణాల సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగ కుండా స్దానిక పంచాయితీ అధికారులు ఏర్పాట్లు చేపట్టారు.



MN 7 PG - GNT.qxd:MN 7 PG - GNT.qxd 01/01/01 8:40 AM Page 1



## 'మన్నెయ్య, యేగయ్యలను గ్రామ బహిష్కరణ చేయాలి'

మాచర్ల, మార్చి 23 (ప్రభాతవార్త): తనపై దాడికి పాల్పడిన మన్నెయ్య, యేగయ్యలను గ్రామ బహిష్కరణ చేయాలని జనసేన నేత పసుపులేటి ప్రసాద్ కోరారు. జంగమహేశ్వరపాడులో గురువారం రాత్రి జనసేన నేతలపై జరిగిన దాడికి సంబంధించి శనివారం పట్టణంలోని రెవెన్యూ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్యాంప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు. దుర్గి మండలం మించాలపాడుకు చెందిన తనతోపాటు సింగంశెట్టి మధు, పసుపులేటి హనుమంతురావు, దాసరి చెన్నయ్య కలిసి గురువారం మాచర్ల పట్టణం వచ్చి స్కార్పియో తిరిగి రాత్రి స్వగ్రామానికి వెళ్తున్నామన్నారు. మార్గ మధ్యంలోని జంగమహేశ్వరపాడు వద్ద



మన్నెయ్య, అతని సోదరుడు యేగయ్యలతోపాటు మరికొంతమంది వ్యక్తులు తమ వాహనంపై రాళ్ల రువ్వారన్నారు. మహిళలు కొందరు కంట్లో కారం చల్లారన్నారు. దౌర్జన్యంగా తమపై కర్రలు, రాడ్లతో దాడి చేశారన్నారు. వారి నుంచి తమకు ప్రాణ హాని ఉందని, రక్షణ కల్పించాలని కోరారు. అలాగే కారంపూడి సీఐ, దుర్గి ఎస్ఐలకు స్థాన చలనం కల్పించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆయన వెంట జనసేన జిల్లా కార్యదర్శి పులి రావు, సమన్వయకర్త బూసా రామాంజనేయులు, మండల అధ్యక్షుడు గుండెబోయిన సాంబశివరావు, కేసానుపల్లి కృష్ణబాబు, వీర మహిళ కొప్పుల రమణ, అమరయ్య, లక్ష్మయ్య, టీడీపీ నేతలు నేరేటి వీరాస్వామి, సైదారావు, సుబ్బారావు తదితరులు ఉన్నారు.

## ఘనంగా అనిల్‌కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు

గురజాల, మార్చి 23 (ప్రభాతవార్త): వైసీపీ నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్ జన్మదిన వేడుకలను శనివారం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా వైసీపీ మండల కన్వీనర్ గాంధీ మాట్లాడుతూ బీసీ యువతకు ప్రాధాన్యతనిచ్చి పార్లమెంట్‌కు పంపిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో అనిల్‌కుమార్ యాదవ్ అత్యధిక



మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మస్తాన్ ప్రసాద్, పార్లమెంట్ యూత్ అధ్యక్షుడు కొమ్మినేని రవి, నాగులమీస్త్రి, కర్రా గిరి, అమలారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎపిఆర్‌జెసి ప్రవేశానికి దరఖాస్తులు

విజయపురిసౌత్, మార్చి 23 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ గురుకుల డిగ్రీ కళాశాల (బాలుర) నాగార్జునసాగర్‌లో మొదటి సంవత్సరం ప్రవేశానికై నోటిఫికేషన్ మార్చి 1న విడుదలయింది. ఏపీఆర్‌డీసీ సెట్-2024 ప్రవేశ పరీక్షకు ఆసక్తిగల విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ వైఎస్ఎన్ చౌదరి తెలియజేశారు. ఆన్‌లైన్ దరఖాస్తులు ఈ నెల 31వ తేదీలోపు పెట్టుకోవాలన్నారు. డిగ్రీకళాశాల ఏపీఆర్‌డీసీ సెట్ ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 25న మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందన్నారు. 26 జిల్లా కేంద్రాల్లో ఈ పరీక్ష నిర్వహించబడుతుందన్నారు. గురుకుల డిగ్రీ కళాశాలల్లో మంచి విద్యాప్రమాణాలు, సదుపాయాలు ఉన్నాయన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకునేవిధంగా ప్రోత్సహించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభగల పేద



విద్యార్థులకు అన్ని వసతులతో కూడిన నాణ్యమైన విద్యాబోధన అందించడమే గురుకుల కళాశాలల లక్ష్యంగా పేర్కొన్నారు. విద్యార్థులు ఈ నెల 31వ తేదీలోపు ఆన్‌లైన్ [illegible] ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## 3న ఉచిత సామూహిక ఉపనయనం

గుంటూరు కల్చరల్, మార్చి 23,ప్రభాతవార్త : స్థానిక బ్రాడీపేటలోని బ్రాహ్మణ సేవా సమితిలో ఏప్రిల్ 3వ తేదిన జరిగే ఉచిత సామూహిక ఉపనయనం లకు సంబంధించిన కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం శనివారం సమితి కార్యాలయంలో జరిగింది.బ్రాహ్మణ సేవా సమితి ఎన్నో సంవత్సరాల నుండి ఉచిత సామూహిక ఉపనయనం చేస్తున్నట్లు కార్యదర్శి తుళ్ళూరు ప్రకాష్



తెలిపారు.ఉపనయనం చేయించుకునేవారు ఈనెల 25లోగా సమితి కార్యాలయంలో వటువు యొక్కపేరు నమోదు చేయించుకోవాలని తెలియజేశారు.ఈ అవకాశం కేవలం బ్రాహ్మణులకు మాత్రమే అని చెప్పారు.వివరాలకు కమిటీ కన్వీనర్ కర్లపాలెం బాలకృష్ణ 9440041241నెంబర్‌లో కాని సమితీ కార్యాలయంలో 7013156879 నెంబర్‌లో కానీ సంప్రదించవచ్చని వెల్లడించారు.కార్యక్రమంలో కోశాధికారి కర్లపాలెం బాలకృష్ణ,కార్యవర్గ సభ్యులు పొత్తూరి మురళీమోహనరావు,సభ్యులు వీరంరాజు కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి ముసుగువేసిన అధికారులు



గుంటూరు కల్చరల్, మార్చి 23,ప్రభాతవార్త : ఎలక్షన్ కోడ్ క్రింద నగరంలోని విగ్రహాలన్నింటి మోహాలు కూడా చూడకుంగా ముసుగులు వేస్తున్నారని కొత్తపేట కూడలి లోని జాతీయ నాయకుడు నేతాజీసుభాష్‌చంద్రబోస్ విగ్రహానికి కూడా పనిలో పనిగా ముసుగేసి తమ పని పూర్తయినట్లు భావించారని అవగాహన సంస్థ విమర్శిస్తుంది.దేశ ప్రజలకు సూ ర్తిగా నిలిచిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి ముసుగువేయడం అధికారులు నిర్లక్ష్యదోరణికి నిదర్శనమని వెంటనే ఆ ముసుగు తీసివేసేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని అవగాహన సంస్థ డిమాండ్ చేస్తుంది.

## 31న ఏసి కళాశాలలో మెగా రక్తదాన శిబిరం

గుంటూరు విద్య,మార్చి 23,ప్రభాతవార్త : మానవతా రక్తదాత సంస్థ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో ఈస్టర్ పండుగ సందర్భంగా ఈనెల 31వ తేది ఉదయం 9.30గంటలకు స్థానిక ఆంధ్ర క్రైస్తవ కళాశాలలో మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు మానవత కో-కన్వీనర్ సలీం మాలిక్,ఆంధ్రక్రైస్తవ



కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ పోలే ముత్యం తదితరులు జిజిహెచ్‌లో జరిగిన మీడియా సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వై.కిరణ్‌కుమార్ మాట్లాడుతూ గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రతిరోజు ఆయా రోగులకు 70నుంచి 80యూనిట్ల మేరకు రక్తం అవసరమవుతుందని పేర్కొన్నారు.ఈ అవసరాలను గుర్తించిన మానవతా సంస్థ కో-కన్వీనర్ సలీంమాలిక్ ఈనెల 31వ తేదిన ఈస్టర్ పండుగ సందర్భంగా స్వచ్ఛందంగా రక్తదాన శిబిరాని న్ని నిర్వహించి పేద రోగులకు ఉచితంగా రక్తాన్ని అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు.జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె.విజయలక్ష్మి మాట్లాడుతూ అన్ని దానాల్లో కెల్లా రక్తదానం చాలా గొప్పదన్నారు.మానవతా సంస్థ కో-కన్వీనర్ సలీం మాలిక మాట్లాడుతూ రక్తదాన శిభిరాలకు యువత స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు.ఆంధ్రక్రైస్తవ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ డాక్టర్ పోలే ముత్యం మాట్లాడుతూ రక్తదాన శిబిరాల్లో యువత ఆసక్తిగా పాల్గొని రక్తదానాన్ని అందించాలని పిలుపునిచ్చారు.రక్తదాతలు స్వచ్ఛందంగా అందించే రక్తదానం ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఎందరి ప్రాణాలను కాపాడుతుందనే విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.ఎస్ఎస్9 న్యూస్ చానల్ ఎండి సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హోలి వేడుకలు

పొన్నూరు, మార్చి 23,ప్రభాతవార్త: సర్వమత సమ్మేళన సమాహారమే హోలి వేడుకలని ఎంపిడిఓ రత్నజ్యోతి అన్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో వివిధ పాఠశాలల విద్యార్థులకు హోలి వేడుకల సందర్భంగా ముగ్గులు పోటీలతోపాటు వివిధ రకాలైన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ రత్నజ్యోతి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు



ఆట,పాటల్లో కూడా రాణించాలన్నారు. సర్వమత సమ్మేళనానికి సంబందించిన పండుగలు నిర్వహించడం ద్వారా సర్వమాన సౌభ్రాతృత్వం పరిఢవిల్లుతుందన్నారు. విద్యార్థులు హోలీ వేడుకల్లో పాల్గొని ఉత్తమ ప్రదర్శనలివ్వడం శుభపరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు రుద్రపాటి శోభాచంద్, కె.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు.

## భగత్‌సింగ్ ఆశయ సాధనకు యువత కృషి చేయాలి

పొన్నూరు, మార్చి 23,ప్రభాతవార్త: యువత భగత్‌సింగ్ ఆశయ సాధన కోసం పోరాడాలని, తద్వారా ఆయన కలలుగన్న సమ సమాజస్థాపన సాధించాలని ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఆరేటి



రామారావు అన్నారు. స్థానిక ఆటో కార్మికులు ఏర్పాటు చేసి భగత్‌సింగ్ వర్ధంతి సభలో ఆయన మాట్లాడారు. భరతమాత దాస్య శృంఖలాలను తెంచి దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం తీసుకురావడంలో భగత్‌సింగ్ చూపిన తీరు అద్భుతమన్నారు. తొలుత భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పి.సబ్బయ్య, మిక్కిలి బాబూరావు, శ్రీను నాగాంజనేయులు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## భగత్‌సింగ్ మార్గాన్ని అనుసరించాలి

పొన్నూరు, మార్చి 23,ప్రభాతవార్త: కోర్కెల సాధనకు భగత్‌సింగ్ మార్గాన్ని అనుసరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎపియుడబ్ల్యూజె నాయకులు అన్నారు. స్థానిక షాదీఖానాలో శనివారం



జరిగిన భగత్‌సింగ్ వర్ధంతి వేడుకల సందర్భంగా పలువురు జర్నలిస్టు సంఘాల నాయకులు భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే, టిడిపి అభ్యర్థి ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, వైకాపా అసెంబ్లీ అభ్యర్థి అంబటి మురళీకృష్ణలను కలిసి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి వినతిపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో షరీఫ్, షేక్ బాషా, సత్తార్, ధూళిపాళ్ళ శ్రీధర్, పెరవలి చలపతిరావు, ప్రసాద్, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## భావన్నారాయణస్వామి ఆదాయం రూ.1.97లక్షలు

పొన్నూరు, మార్చి 23,ప్రభాతవార్త: పట్టణంలో వేంచేసియున్న సాక్షి శ్రీ భావనారాయణస్వామి దేవాలయంలో స్వామివారికి భక్తులు సమర్పించిన కానుకలను శనివారం లెక్కించారు. ఈ సందర్భంగా దేవాలయంలోని అన్ని హుండీలను తెరచి లెక్కించగా రూ.1,97,528వచ్చినట్లు అసిస్టెంట్ కమిషనర్ మండేపూడి పానకాలరావు చెప్పారు. దేవాలయం అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కోరారు. దేవాలయంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాల్సి ఉందన్నారు. దాతల సహకారంతోనే దేవాలయాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయం సిబ్బంది, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# టిడ్కో కాలనీ వాసుల సమస్యలు పరిష్కరించాలి

పొన్నూరు, మార్చి 23,ప్రభాతవార్త: నిడుబ్రోలు టిడ్కో ఇళ్ళలో నివాసం ఉండే వారు అనేక ఇబ్బందులు పడుతున్నారని, కనీసం తాగునీరు కూడా అందడం లేదని, విద్యుత్ సక్రమంగా సరఫరా కావడంలేదని, వీధి లైట్లు లేవని, పారిశుద్ధ్యం పడకేసిందని, పాములు సంచరిస్తున్నాయని,



మునిసిపల్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారంటూ టిడిపి, జనసేన పార్టీ నాయకుల ధ్వజమెత్తారు. ప్రభుత్వం పన్నులు వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ వసతులు కల్పించడంలో చూపించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. మునిసిపల్ అధికారులు టిడ్కో నగర్‌లో వసతులు కల్పించని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. అనంతరం మునిసిపల్ కమిషనర్ సీఎంఎ నయీం అహ్మద్‌కు వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో నాయకులు యరసాని శ్రీరామమూర్తి, యరసాని మునలయ్య, యరసాని నాగభూషణం, షేక్ కరీముల్లా, పఠాన్ అహ్మద్‌ఖాన్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్, సిలార్‌బాషా, అనిశెట్టి వీరబాబు, దేశంశెట్టి సూర్య తదితరులున్నారు.

## వీరపుత్రుడు భగత్‌సింగ్

బాపట్లరూరల్,మార్చి23,పభాతవార్త: దేశంకోసం చిరునవ్వుతో బలిపీఠమెక్కిన భరతమాత వీరపుత్రుడు భగత్ సింగ్ అని ఫోరంఫర్‌బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పీసీ సాయిబాబు చెప్పారు.శనివారం భగత్ సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా స్థానిక విద్యావనరుల శాఖ కార్యాలయ ఆవరణలోని ఆయన విగ్రహానికి బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాయిబాబు మాట్లాడుతూ చిన్న వయస్సులో ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్ భారతీయులకు



సర్వదా చిరస్మరణీయుడన్నారు. ఆయన త్యాగానికి జోహార్లులర్పించటం మన కనీస కర్తవ్యమన్నారు. లాలా లజపతిరాయ్ వంటి గొప్ప నాయకుల మరణానికి కారకులైన బ్రిటీష్ సైనికులపై ప్రతీకారం తీర్చుకోడానికి భగత్‌సింగ్ విప్లవ పంధాననుసరించాడన్నారు. బ్రిటీష్ వారికి సింహ స్వప్నంగా నిలిచాడన్నారు. సమాజంలో అసమానతలు సమసిపోవాలని,సమసమాజం సిద్ధించాలని ఆయన కాంక్షించారని తెలిపారు. భగత్‌సింగ్‌ను బ్రిటీష్ ప్రభుత్వం 1931 మార్చి23న ఉరితీసిందన్నారు.వారి జీవితం ,త్యాగం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఎపిఎం బి.సురేష్,న్యాయవాది జమ్రుద్‌బాషా.రామకోటేశ్వరరావు,దాసరి లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.


## ఎన్నికల కోడ్ అమల్లో ఉంది.. ఎలాంటి బ్యానర్లు ఉండకూడదు: ఎమ్డీఒ

కొల్లిపర,మార్చి 23 ప్రభాతవార్త: ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున పంచాయతీ కార్యాలయాల్లో ప్రభుత్వానికి సంభందించిన ఎటువంటి బ్యానర్లు ఉండకూడదని ఎంపిడిఓ విష్ణుప్రసాద్ పేర్కొన్నారు.శనివారం మండల పరిధిలోని చక్రాయపాలెం,జెముడుబాడు,దావులూరు,తూములూరు గ్రామ పంచాయతీ కార్యాలయాలను పరిశీలించి ఎన్నికలపై తీసుకోవలసిన జాగత్రల గురించి పంచాయతీ కార్యదర్శులకు తగిన సూచనలు,సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా విష్ణుప్రసాద్ మాట్లాడుతూ గ్రామాల్లో విద్యుత్ స్థంబాలపై పార్టీలకు సంభందించిన ముద్రలు ఉంటే వాటిపై సున్నం రాయించాలన్నారు.ఎన్నికల నియమావళిని తప్పని సరిగా పాటించాల న్నారు .పంచాయతీ కార్యాలయాలను పరిశీలించిన వారిలో ఈఓపిఆర్‌డి పూర్ణశంకం రావు,పరి పాలనాధికారి చంద్రమోహన్ తదితరులు ఉన్నారు.



## మూల్పూరులో 10 కుటుంబాలు వైకాపాలో చేరిక

అమృతలూరు, మార్చి 23, ప్రభాత వార్త: పేదల అభివృద్ధికి కృషి చేసిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్ల అభిమానంతో ఎంతో మంది నాయకులు, కార్యకర్తలు వైయస్ఆర్‌సిపిలో చేరుతున్నారని వేమూరు నియోజకవర్గం వైయస్ఆర్‌సిపి ఎమ్మెల్యే అభ్యర్థి వరికూటి అశోక్‌బాబు తెలిపారు. మండల పరిధిలోని



మూల్పూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు మూల్పూరు శామ్యూల్, 10 కుటుంబాల కార్యకర్తలు అశోక్‌బాబు సమక్షంలో శనివారం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి అశోక్‌బాబు కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ తన గెలుపుకు పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

## తిరుపతమ్మ తిరునాళ్లను ప్రశాంతంగా జరుపుకోవాలి: డిఎస్‌పి మురళీకృష్ణ



కొల్లూరు, మార్చి 23, ప్రభాత వార్త: కొల్లూరు మండలం దోనేపూడి గ్రామంలో ఈ నెల 24వ తేది జరిగే తిరుపతమ్మ తిరునాళ్లలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని రేపల్లె డిఎస్‌పి మురళీకృష్ణ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డిఎస్‌పి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున తిరునాళ్లకు వచ్చే భక్తులు ట్రాక్టర్లు, మోటార్ వాహనాల మీద రాజకీయ పార్టీల బ్యానర్లు, ప్లెక్సీలు అందించరాదని హెచ్చరించారు. మైక్‌లు వినియోగించుకోవాలనుకున్న వాళ్లు పోలీస్ వారి అనుమతి తీసుకోవాలని తెలిపారు. తిరునాళ్లకు వచ్చే మహిళలు బంగారు ఆభరణాలు ధరించరాదని తెలిపారు. ఎవరైన అవాంచనీయ సంఘటనలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## భగత్‌సింగ్ బలిదానం నేటికీ స్ఫూర్తిదాయకం

గుంటూరు కల్చరల్, మార్చి 23,ప్రభాతవార్త : మారి చ 23 భగత్‌సింగ్,సుఖదేవ్,రాజ్‌గురు అమరులైన రోజని,మనదేశాన్ని,రాజ్యాంగాన్ని మతోన్మాద శక్తుల దాడులనుంచి పరిరక్షించుకొని ఆధునిక భారతాన్ని నిర్మించుకోవడానికి మనమంతా కలసికట్టుగా కదులుదామని ఈ సందర్భంగా ప్రతిన బూనుదామని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో జరిగిన భగత్‌సింగ్ 93వ వర్ధంతి కార్యక్రమంలో



ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ అన్నారు.స్థానిక కొత్తపేటలోని భగత్‌సింగ్ విగ్రహం వద్ద న్యాయవాది నడింపల్లి గురుదత్ అధ్యక్షతన జరిగింది.భగత్‌సింగ్‌సేవా సమితి కార్యదర్శి ఎం.వి.ఆర్.ఆర్.భరత్ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.కార్ యక్రమంలో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ భారత జాతీయోద్యమంలో పాల్గొని కేవలం 23ఏళ్ళకే దేశం కోసంపోరాడి ప్రాణాలర్పించిన గొప్పదేశ భక్తుడు భగత్‌సింగ్ అన్నారు.ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ నినదిస్తూ చావును సైతం చిరునవ్వుతో స్వాగతించి అమరులైన భగత్‌సింగ్,సుఖదేవ్,రాజ్‌గురు ల త్యాగం మరవలేని దన్నారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లింగంశెట్టి ఈశ్వరరావు మాట్లాడుతూ కుల,మత తత్వరాజకీయాలు నానాటికి ముదురుతున్న నేటి తరుణంలో మౌలికమార్పుకై ప్రజల్ని ఐక్యంచేసి ఎనోన్ముఖుల్ని చేయాల్సిన అవసరం రీత్యా భగత్‌సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలన్నారు.కార్యక్రమంలో సంస్థ సభ్యులు చంద్రయ్య,హరి,ఇందుశేఖర్,మురళీకృష్ణ,తదితరులు ప్రసంగించారు.

## నాన్ స్టాప్ ఎంటర్‌టైనర్: దిల్ రాజు

శ్రీహీరో విష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ, శ్రీహర్ష కొనగంటి దర్శకత్వం వహించిన చిత్రం ఓం భీమ్ బుష్... వి.సెల్యులాయిడ్, సునీల్ బలుసు కలిసి నిర్మించారు.. యూవీ క్రియేషన్స్ సమర్పించింది.. మార్చి 22న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన ప్రేక్షకులను అలరించింది.. బ్లాక్ బస్టర్‌విజయం అందుకుంది.. ఈ నేపథ్యంలో యూనిట్ సక్సెస్‌మీట్ నిర్వహించింది.. ప్రముఖ నిర్మాత దిల్‌రాజు, ప్రముఖ దర్శకుడు మారుతి ఈ వేడుకలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.. యంగ్ డైరెక్టర్ రామ్ అబ్బరాజు, హాసిత్ గోలి, పవన్ సాదినేని



తదితరులు పాల్గొన్నారు. దిల్ రాజు మాట్లాడుతూ, ప్రీమియర్‌ను చూశానని, థియేటర్ అంతా అద్భుతంగా ఎంజాయ్ చేశారన్నారు. నటీనటులు చాలా గొప్పగా నటించారని అన్నారు.. దర్శకుడు అద్భుతంగా కథ రాసుకుంటే, ఈ ముగ్గురు ఇంకా అద్భుతంగా నటించారని అన్నారు. తప్పకుండా థియేటర్లలో చూడాల్సిన సినిమా అన్నారు. కార్యక్రమంలో హీరో శ్రీవిష్ణు మాట్లాడుతూ ఈచిత్రం మంచి చిత్రంగా నిలిచిపోతుందని, మంచి విజయంతో దూసుకుపోతోందని తెలిపారు. రాహుల్ రామకృష్ణ, దర్శకుడు శ్రీ హర్ష కొనగంటి, నిర్మాత ఎస్కేఎన్, దర్శకుడు రామ్ అబ్బరాజు, దర్శకుడు హాసిత్ గోలి, దర్శకుడు పవన్ సాదినేని, దర్శకుడు హుస్సేన్ తదితరులు మాట్లాడారు.

## అలరించిన సునీత సంగీత విభావరి



మెలొడీస్ క్వీన్.. సునీత ఉపద్రష్ట తన గాత్ర మాధుర్యంతో సందర్శకులకు ఆహ్లాదాన్ని పంచారు.. మాదాపూర్ శిల్పకళా వేదికలో ఎస్‌వీఎం గ్రాండ్, టెంపుల్ బెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రముఖ సింగర్ సునీత సంగీత విభావరి ఆద్యంతం ఆహ్లాదకరంగా సాగింది.. సంగీత ప్రపంచంలో తనకంటూ ప్రత్యేకతను సంపాదించుకున్న సంగీత ప్రియుల్ని అలరించింది.. తెలుగు, హిందీ, తమిళ భాషల్లో ఉత్తమ మెలొడియస్‌ను ఆలపిస్తూ సందర్శకులను ఆకట్టు



కుంది.. కార్యక్రమంలో మీడియా రామ్, కోన వెంకట్, మణిశర్మ, దిల్‌రాజు ఫ్యామిలీ, దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి, ఇతర సినీ ,మరికొంతమంది సినీ ప్రముఖులు పాల్గొన్నారు,.

## తెలుగు సినిమా 90 ఏళ్ల చరిత్ర ..

తెలుగు సినిమా పరిశ్రమ 90 ఏళ్లు పూర్తి చేసుకుంది.. గతంలో వజ్రోత్సవం చేసినట్టు ఈసారి నవతిహే ఉత్సవం చేయబోతున్నారు. త్వరలో మలేషియాలో నవతిహ పేరిట చేయబోయే ఈ చారిత్రక ఈవెంట్ గురించి తెలియజేయటానికి శనివారం పార్క్‌హయత్‌లో మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు విష్ణు మంచు ఆధ్వరనయంలో మీడియాతో మాట్లాడారు. అనంతరం



ఆయన మాట్లాడారు.. మలేసియా నుంచి ఇక్కడికి వచ్చిన కమల్‌నాద్, పర్యాటక శాఖకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మలేసియా లోకల్ ఈవెంట్ ఆర్గనైజింగ్ రాష్ట్ర ఆర్గనైజర్ ఎంసి ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎడ్విన్ ఆనందరాజ్ తదితరులు మాట్లాడారు.

## సహజ నటుడిపై శ్రియా శరణ్ కామెంట్స్

నెపోటిజం ముసుగు వెనుక, చివరికి ప్రతి బయటి వ్యక్తి అంతర్గత వ్యకినగా మారాలని కోరుకుంటాడు.. ధర్మాటిక్ ఎంటర్‌టైన్‌మెంట్స్, డిస్నీప్లస్ హాట్‌స్టార్ నుంచి కొత్త సిరీస్ షోటైమ్.. అధికారికంగా ప్రారంభించారు. శ్రియాశరణ్‌ప, విశాల్ వశిష్ట, నీరజ్ మాధవ్, విజయ్ రాజ్, నసీరుద్దీన్‌షా నటిస్తున్నారు.. మహిమా మక్వానా దర్శకత్వం వహిస్తున్నారు.. సుమిత్ రాయ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈసందర్భగా నటి శ్రియ మాట్లాడారు. రాజీవ్ చాలా మంచివాడు..



ఇంకా చాలా దయగలవాడని అన్నారు. అతను మీరు అంతులేని సంభాషణలు చేయగల వ్యక్తి అన్నారు. అయినప్పటికీ అతని అంతర్గ ఆలోచనలు మిస్టరీగా ఉంటాయని తెలిపారు.. అన్నీ ఉన్నప్పటికీ తను చాలా సరళంగా , నిరాడంబరంగా ఉంటారన్నారు. ఆయనచాలా కఠినమైన ఆహారనియమాలు అనుకరిస్తాడని తెలిపారు.. ఆశ్చర్యకరగా గంభీరంగా కన్పించినప్పటికీ అతను సంతోషకరమైనదిగా ఉంటాడని తెలిపారు.. ఆయన ఎలాంటి పరిస్థితినైనా మరింత ఉల్లాసంగా ఉండేలా చేయగలడు అన్నారు.. ఆయన తన అంతర్గత వ్యవ్వనాన్ని కోల్పోలేదని అన్నారు.

============


# యువ ప్రతిభను ప్రోత్సహించే సౌత్‌ఇండియా ఫిల్మ్‌ఫెస్టివల్: చిరంజీవి

ఆహా.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంయుక్తంగా నిర్వహించిన సౌత్ ఇండియా ఫిల్మ్‌ఫెస్టివల్ ఇనాగరల్ ఎడిషన్ సినిమాటోగ్రఫీ , ఆర్అండ్‌బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఆహా కో ఫౌండర్ అల్లు అరవింద్, మై హోమ్ కన్‌స్ట్రక్షన్స్ అండ్ మేరు స్కూల్స్ డైరెక్టర్ మేఘన జూపల్లి, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ టీజీ





విశ్వప్రసాద్ , అజిత్ ఠాకూర్, ఆహా సిఇఒ రవికాంత్ సబ్నవిస్, డైరెక్టర్ వంశీ పైడిపల్లి వంటి ప్రముఖులచే జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంతో వైభవంగా ప్రారంభమైంది.. ఇది చారిత్రాత్మక ఘట్టా నికి, ప్రాంతీయ కథా,కథనాలు, సినిమాను సెలబ్రేట్ చేసుకునే అద్భుత వేడుకకు నాంది పలికింది.. ఆకట్టుకునే సంభాషణలు, ప్యానల్ చర్చలతోవేడుక సాగింది. ప్రముఖ సినీ విమర్శకుడు , పాత్రికేయుడు మయాంక్ శేఖర్, లెజండరీ అల్లు అరవింద్, తెలుగు సినిమాకు సంబంధించిన సంభాషలు జరిపారు.. కాగా కల్కి ప్రయాణాన్ని ఆవిష్కరిస్తూ స్వప్న దత్‌తో, ప్రముఖ ఫిల్మ్ క్రిటిక్ తరుణ్ ఆదర్శ్ నేతృత్వంలో సాగిన ఫైర్‌సైడ్ చాట్ హైలెట్‌గా నిలిచింది..సాయంత్రం ఈ వేడుక మరింత ఆకర్షణీయంగా సాగింది.. దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖులచే స్టార్‌స్టడెడ్ రెడ్ కార్పెట్ ఈవెంట్ నిర్వహించారు. పద్మవిభూషణ్‌మెగాస్టార్ చిరంజీవి ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మురళీమోహన్ చిరంజీవిని సత్కరించారు.. దర్శకుడు బాబీ, హీరోసందీప్ కిషన్, దామోదర ప్రసాద్,తమ్మారెడ్డి భరధ్వాజ పాల్గొన్నారు. లక్ష్మీ మంచు, నవదీప్ అద్భుతంగా హోస్ట్ చేశారు.. తర్వాత ఈవెంట్‌లో మూడు విభాగాల్లో విజేతలను ప్రకటించారు... జనవరి 1 2020 మధ్య నిర్మించిన షార్ట్‌ఫిల్మ్ , స్ప్లిట్ షార్ట్‌ఫిల్మ్, మ్యూజిక్ వీడియోలు, ఈ కేటగిరీలో ఉన్నాయి, మెగాస్టార్‌కి తేజ సజ్జ ఇచ్చి న ట్రిబ్యూట్ సాయంత్రం హైలెట్‌లలో ఒకటిగా నిలిచింది. అతని అసాధారణ డ్యాన్స్‌పెర్ఫామెన్స్ ప్రేక్షకులను అలరించింది.. చిరంజీవి మాట్లాడుతూ, ఆహా నిర్వహించిన కార్యక్రమానికి రావటం ఆనందంగా ఉందని అన్నారు. నాకు పద్మవిభూషణ్ అవార్డు వచ్చిన ఉదయాన్నే మా ఇంటికి వచ్చిపుష్పగుచ్ఛం ఇచ్చి చాలా ఆనందం పొందిన వ్యక్తి మురళీమోహన్‌గారని అన్నారు.. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించటం అభినందనీయమని ఆహాను ప్రశంసించారు. కార్యక్రమంలో ఆహా కోఫౌండర్, నిర్మాత అల్లు అరవింద్, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాత టీజీ విశ్వప్రసాద్, ఆహా సిఇఒ రవికాంత్ సబ్నవిస్ తదితరులు మాట్లాడారు.



## యువత గుండెల్లో గుబులు

సమంత రూత్ ప్రభు...ఇండ్రీలో పరిచయం అక్కర్లేని స్టార్ హీరోయిన్...గ్రేట్ కంబ్యాక్ కోసం ట్రై చేస్తోందన్పిస్తోంది.. సిటాడెల్ ప్రమోషన్స్‌లో ప్రస్తుతం బిజీగాఉంది.. వరుణ్‌ధావన్‌తో కలిసి ఆమె తన రెండో వెబ్‌సిరీస్ ప్రచారంలోపాల్గొంటోంది.. అదేసమయంలో పలు ఫొటో షూట్లు చేసి వెబ్ మాధ్యమంలో సంచలనం రేపుతోందీ భామ.. తాజాగా సమంత ఫుల్ బ్లాక్‌డ్రెస్‌లో మైరమంపించింది.. అందాలను ఆరబోస్తూ ఇచ్చిన ఈ ఫొటో షూట్ యువత గుండెల్లో గుబులు రేపుతోంది.. అంతేకాదు ఈ ఫొటోలకు'డిస్నీ యువరాణిగా విఫలమైంది.. ఇనేను ఇపుడు డ్రాగన్‌ని.. అంటూ కన్నుగీటుతున్న ఫొటోగ్రాఫన్ అమ్మడు షేర్‌చేయటం అదికాస్తా వైరల్‌అయి కూర్చుంది.

## 'భరతనాట్యం' హిట్ కళ కన్పిస్తోంది

సూర్యతేజ, ఏలే డెబ్యూమూవీ భరతనాట్యం.. దొరసాని ఫేమ్ కేవీఆర్ మహేంద్ర దర్శకత్వం వహించారు. పిఆర్ ఫిలింస్ పతాకంపై పాయల్ సరాఫ్ నిర్మించారు.. మీనాక్షి గోస్వామి హీరోయిన్‌గా నటించింది.. వేసవి కానుకగా ఈచిత్రం ఏప్రిల్ 5న విడుదల కానుంది.ప్రమోషన్స్‌ను



మేకర్స్ ముమ్మరం చేవారు. తాజాగా థ్రియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రముఖ రచయిత కోన వెంకట్, హీరోసూర్యతేజ, దర్శకుడు కేవీఆర్ మహేంద్ర, హీరోయిన్ మీనాక్షి గోస్వామి తదితరులు మాట్లాడారు.

## భావితరాల భవిష్యత్ కోసమే తీసిన సినిమా

బాబీ సింహా, వేదిక, అనుష్క త్రిపాఠి, ప్రేమ, ఇంద్రజ, మకరంద్ దేశ్ పాండే నటించిన చిత్రం రజాకారం.. సమర్‌వీర్ క్రియేషన్స్‌లో యాటా సత్యనారాయణ దర్శకత్వంలో గూడూరు నారాయణరెడ్డి నిర్మించారు. మార్చి15న విడుదలైన హిట్ అందుకుంది. ఈసందర్భంగా సక్సెస్‌మీట్ నిర్వహించారు.. ముఖ్యఅతిథిగా ప్రముఖ రచయిత విజయేంద్రప్రసాద్ మాట్లాడారు.. తెలంగాణలోని మార్మూల ప్రాంతాలకు వెళ్లేవాడినని, వాళ్ల అనుభవాలను వినేవాడిని అని అన్నారు. నిజామాబాద్‌లో ఖిల్లాకు వెళ్లానని, అక్కడ దాశరథిగారు రాసిన నా తెలంగాణ కోటి రతనాల వీణ రాశాని గుర్తుకొచ్చిందన్నారు.. వాటి ఇన్‌స్పిరేషన్‌తో రాజన్న సినిమా చేశానని తెలిపారు. దాంట్లో



రజాకర్ల గురించి టచ్ చేసినట్టు తెలిపారు.. దాన్ని పూర్తిగా ఎవరైనా తీస్తేబాగుంటుందని అనుకున్నానని తెలిపారు.. దాన్ని గూడూరు నారాయణరెడ్డిగారుచేశారని అన్నారు. ఇదొక మంచి చిత్రమని అన్నారు. నిర్మాత నారాయణరెడ్డి మాట్లాడుతూ,, భావితరాల భవిష్యత్ కోసమే ఈచిత్రాన్నితీయటం జరిగిందన్నారు. కార్యక్రమంలో శ్రవణ్, మహేష్ ఆచంట, ఇంద్రజ, యాటా సత్యనారాయణ, తదితరులు మాట్లాడారు.

తెలుగునాట యువతలో కల్ట్ ఫాలోయింగ్ అందుకున్న సినిమాల్లో డీజె టిల్లు ఒకటి.. టిల్లుగా స్టార్‌బాయ్ సిద్ధు జొన్నలగడ్డ పంచిన వినోదాన్ని ప్రేక్షకులు అంత తేలికగా మర్చిపోలేదరు. టిల్లు మాటలు, చేష్టలు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని స్థానం సంపాదించుకున్నాయి.. ఇపుడు

## అందరినీ మెప్పించే చిత్రం



డీజె టిల్లు చిత్రానికి సీక్వెల్‌గా టిల్లు స్క్వేర్ వస్తోంది. అనుపరమ పరమేశ్వరన్ హీరోయిన్.. మల్లిక్ రామ్ దర్శకత్వం వహిస్తున్నారు .సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తోంది.. మార్చి 29 ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈనేపథ్యంలో దర్శకుడు మలిక్ రామ్ మీడియాతో మాట్లాడారు.

**ఈ ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు?**

సిద్ధుతో నాకు ఎప్పటి నుంచో పరిచయం ఉంది.. దాదాపు ఇద్దరం ఒకేసారి జర్నీ మొదలుపెట్టాం... మేమిద్దరం కలిసి సినిమా చేయాలని అనుకుం టున్నాం.. నా మొదట సినిమా నరుడా డోనరుడా.. ఆ తర్వాత అద్భుతం అనేసినిమా చేశాను.. మధ్యలో పెళ్లిగోల అనే వెబ్‌సిరీస్ చేశాను.. అది నాకు పెద్ద హిట్ అయ్యింది... డీజే టిల్లు, అద్భుతం సినిమాలు ఇంచుమించు ఒకేసమయంలో వచ్చాయి.. నాగవంశీ గారు టిల్లు స్క్వేర్ చేస్తే బాగుంటుందని చెప్పారు..

**సీక్వెల్ అంగీకరించే ముందు ఆలోచించారా?**

అద్భుతం సినిమాకు కూడ కథ నాది కాదు.. ప్రశాంత్ వర్మ ఇచ్చిన కథను నేను దర్శకత్వం వహించాను..నరుడా డోనరుడా.. కూడ రీమేక్.. నాకు ఆ కథబాగా నచ్చి చేశాను.. నేను కథలు రాయగలను.. అలాగే ఇతరులు రాసిన కథలను తెరకెక్కించి వాటికి న్యాయం చేయగలను.. అలాగే సిద్ధుకి పేరు వస్తుందంటే నాకు ఆనందమే..

**ఈచిత్రంలో సిద్ధు ప్రమేయం ఎంతవరకు ఉంది?**

బయట ఏవోకొన్ని కథనాలు వస్తుంటాయి.. కానీ వాటిలో వాస్తవం లేదు.. సిద్ధు ఒక రచయితగా, నటుడిగా ఎంతవరకు ఇన్వాల్వ్ అవ్వాలో.. అంతవరకే ఉంటాడు.. దర్శకుడికి ఇవ్వాల్సిన స్వేచ్ఛను దర్శకుడికి ఇస్తాడు.. ఎలా చేస్తే బాగుంటుందనేది ఇద్దరం చర్చించుకుని చేశాం.. కథ చర్చల సమయంలో ఒక రచయితగా వ్యవహరిస్తాడు.. చిత్రీకరణ సమయంలో ఒక నటుడిగా ఏం చేయాలో అదిచేస్తాడు.. ఈసినిమా కోసం సిద్ధుతోకలిసి రెండేళ్లు ట్రావెల్ చేశా.. ఇద్దరం కలిసి సమన్వయంతో ఈసినిమా చేశాం.

**ఈ చిత్రం ఎలా ఉంటుంది?**

డీజే టిల్లు, టిల్లు స్క్వేర్‌కి వత్యాసం ఉంటుంది.. డీజే టిల్లు డెడ్‌బాడీ నేపత్యంలో సాగే బ్లాక్ కామెడీ... కానీ టిల్లు స్క్వేర్ అలా ఉండదు.. ఒక కమర్షియల్ సినిమాలా ఉంటుంది.. టిల్లు పాత్ర తీరు అలాగే ఉంటుంది.. రాధిక పాత్ర ప్రస్తావన ఉంటుంది.. మొదటి భాగాన్ని ముడిపెడుతూ, కొన్ని సీక్వెన్స్ చేయటం జరిగింది. అనుపమ గొప్ప నటి.. ఈసినిమాలో లిల్లీ పాత్ర చాలెంజింగ్ రోల్.. ఆపాత్రకోసం ఎందోపేర్లను పరిశీలించాం.. కానీ అనుపమనే ఛాయిస్‌అనుకున్నాం..

**సితార సంస్థ గురించి:**

బడ్జెట్ గురించిఎపుడూ మాట్లాడరు. కంటెంట్ గురించి, క్వాలిటీ గురించి ఎక్కువ మాట్లాడతారు.. యువ ప్రతిభను ప్రోత్సహించటంలో ముందుంటారు.. సితార బ్యానర్‌లోపనిచేయటం సంతోషంగా ఉంది.

24-3pg5f.qxd:24-3pg5f.qxd 01/01/01 7:34 AM Page 1



# స్వతంత్రులు సహా బిజెపిలో చేరిన కాంగ్రెస్ రెబల్స్!

## చిక్కుల్లో సుఖ్వీందర్‌సింగ్ సర్కార్



**సిమ్లా, మార్చి 23:** హిమాచల్‌ప్రదేశ్‌లోని కాంగ్రెస్ ప్రభుత్వానికి రానురాను చిక్కులు మరింత పెరుగుతున్నాయి. అనర్హత వేటుపడిన ఆరుగురు రెబెల్ ఎమ్మెల్యేలు నేడు భారతీయ జనతా పార్టీలో చేరుతున్నట్లు ప్రకటించారు. వారితో పాటు ముగ్గురు ఇండిపెండెంట్ ఎమ్మెల్యేలు కూడా అంతకుముందురోజే బిజెపిలో చేరారు. లోక్‌సభ ఎన్నికలపరంగా హిమాచల్‌ప్రదేశ్‌లో ఇపుడు బిజెపికి మరింత పెట్టుపెరిగినట్లయింది. హిమాచల్‌లో గేమ్‌ప్లాన్ బిజెపి జోరుగా సాగిస్తోంది. ఈ ఎమ్మెల్యేలను తమవైపునకు లాక్కోవడంతోపాటు రాష్ట్రంలో ఉన్న నాలుగు లోక్‌సభ స్థానాలను కూడా గెలుచుకునే పట్టుదలతో ఉంది. అంతేకాకుండా సుఖ్వీందర్ సింగ్ సుఖు నేతృత్వంలోని కాంగ్రెస్‌ప్రభుత్వానికి చెమటలు పట్టించాలన్నది కూడా లక్ష్యమే. లోక్‌సభ ఎన్నికలతోపాటు హిమాచల్‌ప్రదేశ్ మొత్తం ఈ తొమ్మిది అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. అంతకుముందు వీటిని స్వతంత్రులు, రెబెల్ ఎమ్మెల్యేలే గెలిచారు. అందువల్ల ఇపుడు బిజెపి నాలుగు లోక్‌సభస్థానాలతోపాటు తొమ్మిది అసెంబ్లీ స్థానాలను కూడా గెలిపించుకోవాలి అదే జరిగితే మళ్లీ హిమాచల్‌లో బిజెపి ప్రభుత్వం పాలన పగ్గాలుచేపట్టే అవకాశం ఉంది. 68 మంది సభ్యులున్న అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీకి 43 మంది ఎమ్మెల్యేల మద్దతుంది. వారిలో 40 మంది పార్టీకి చెందినవారే. ముగ్గురు స్వతంత్రులు ఉంటే మిగిలిన ఎమ్మెల్యేంతా 25 మంది బిజెపికి చెందినవారు కావడం గమనార్హం. గాంధీ కుటుంబానికి విధేయుడైన సుఖ్వీందర్‌సుఖును రాష్ట్రముఖ్యమంత్రిగా ఎంపికచేసారు. వీరభద్ర సింగ్ కుటుంబీకులు గట్టిపోటీ ఇచ్చినా సుఖుకే హైకమాండ్ మొగ్గుచూపించింది.

అయితే ఇపుడు ఆ సింగ్ కుటుంబీకుల ఆధ్వర్యంలోనే రెబెల్స్ తిరుగుబాటుచేసారు. దీనితో సుఖు ప్రభుత్వం మెజార్టీ కోల్పోతూవస్తోంది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి 34 మంది ఎమ్మెల్యేల మద్దతుంది. మెజార్టీమార్కు 35కు ఒకసీటు తక్కువలో ఉంది. ఇపుడు రెబెల్స్, స్వతంత్రులతో కలుపుకుంటే బిజెపికి కూడా 34 మంది ఎమ్మెల్యేలు వచ్చినట్లయింది. ఉప ఎన్నికల తర్వాత ఎమ్మెల్యేలు మళ్లీ గెలిస్తే హిమాచల్‌లో బిజెపి ప్రభుత్వం ఏర్పడుతుందని నిస్సందేహంగా చెప్పుకోవాలి. రాజ్యసభ ఎన్నికలవరకూ సుఖు ప్రభుత్వం సజావుగానే నడిచింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అభిషేక్‌సింగ్వీని నిలిపింది. ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాజీందర్‌సింగ్ రాణా, సుధీర్‌శర్మ, చైతన్యశర్మ, రవిఠాకూర్, ఇందర్‌దత్ లఖన్‌పాల్, దావిందర్‌భుట్టోలు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డారు. బిజెపి అభ్యర్థి హర్షమహాజన్‌కు ఓటువేయడంతో పార్టీ వీరిపై వేటువేసింది. ముగ్గురు స్వతంత్రులు హోషియార్ సింగ్, ఆశీష్ శర్మ, కెఎల్ ఠాకూర్‌లు సుఖు శిబిరంనుంచి బిజెపికి మారిపోయారు. అప్పటి నుంచి కాంగ్రెస్‌ప్రభుత్వం ప్రమాదంలోపడింది. అసెంబ్లీ ఎన్నికలప్పటినుంచి కూడా పార్టీ మెజార్టీ పట్టు కోల్పోతూ వచ్చింది. వీరభద్రసింగ్ భార్య ప్రతిభా సింగ్ మండి పార్లమెంటు స్థానంనుంచి పోటీకి తిరస్కరించింది. పార్టీరెబెల్స్ ప్రాతినిధ్యం వహించిననియోజకవర్గాలపై ఫోకస్‌పెట్టాలని ఆమె కోరారు. దీన్నిబట్టిచూస్తే భవిష్యత్తులో సుఖు, ప్రతిభల మధ్య మరింత దూరం పెరుగుతుందని అంచనా.



# మాస్కో ఉగ్రదాడిలో 143కు పెరిగిన మృతులు

## 145 మందికి పైగా గాయాలు

## 12 మందిని అరెస్టు చేసిన పోలీసులు

**వాషిగ్టన్, మార్చి 23:** మాస్కోలోని సంగీత కచేరీపై జరిగిన ఉగ్రదాడి గురించి అగ్రరాజ్యం అమెరికా నెలక్రితమే రష్యాను హెచ్చరించింది. ఈ మేరకు శ్వేతసౌధం వెల్లడించింది. రాజధాని మాస్కోలో జరిగిన భీకర ఉగ్రదాడితో యావత్ ప్రపంచం ఉలిక్కిపడింది. క్రాకస్ సిటీ కాన్సర్ట్ హాల్‌లోకి ముష్కరులు జరిపిన కాల్పుల్లో అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడికి పాల్పడింది తామేనంటూ ఇస్లామిక్ స్టేట్ ప్రకటించింది. అయితే, ఈ ఘటనపై ఆగ్రరాజ్యం అమెరికా గతంలోనే రష్యాను హెచ్చరించడం గమనార్హం. మాస్కో ఘటనపై వైట్‌హౌస్ భద్రతా మండలి అధికార ప్రతినిధి వాట్సప్ మీడియాతో మాట్లాడారు. మాస్కోలో ప్రణాళిక బద్ధమైన ఉగ్రదాడి జరిగే అవకాశముందని దాదాపు నెలరోజుల క్రితం అమెరికా ప్రభుత్వానికి నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. కాన్సర్ట్‌లు, ప్రజలు ఎక్కు వగా గుమిగూడే ప్రదేశాలను లక్ష్యంగా ఈ దాడులు జరగొచ్చని తెలిపింది. ఈ సమాచారాన్ని వాషింగ్టన్ వెంటనే రష్యా అధికారులను లక్ష్యంగా ఈ దాడులు జరగొచ్చని తెలిసింది. ఈ సమాచారాన్ని వాషింగ్టన్ వెంటనే అధికారులతో పంచుకుంది. సామూహిక హత్యలు, కిడ్నాప్‌ల వంటి ముప్పుల గురించి నిఘా వర్గాల నుంచి సమాచారం అందిన వెంటనే అమెరికా ఆ దేశాలను అలర్ట్ చేస్తుంది. సుదీర్ఘకాలంగా కొనాసగుతున్న ఈ పాలసీని బైడెన్ సర్కారు విధిగా పాటిస్తోంది. అని వాట్సన్ వెల్లడించారు. ఈ ఉగ్రదాడి ఘటనను భారత ప్రధాని నరేంద్ర మోడీ తీవ్రంగా ఖండించారు. ఈ విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు భారత ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసానిచ్చారు. బాధిత కుటుంబాలు త్వరగా ఈ బాధ నుంచి బయటపడాలని క్షతగాత్రులు కోలుకోవాలని ఆకాంక్షించారు. నిన్న మాస్కోలోని అతిపెద్ద క్యాన్సర్ హాల్‌లో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. సాయుధ ముష్కరులు హాల్‌లోకి ప్రవేశించి విచక్షణారహితంగా కాల్పులకు తెగబడ్డారు. ఈ దాడిలో 143 మంది చనిపోయారు. దాదాపు 145 మందికి పైగా గాయపడ్డారు. పోలీసులు 12 మందిని అరెస్టు చేశారు. వారిలో నలుగురు ఉగ్రవాదులున్నట్లు పోలీసులు తెలిపారు. గత రెండు దశాబ్దాల్లో రష్యాలో ఇదే అతిపెద్ద ఉగ్రదాడి ఇది. దాడి అనంతరం ముష్కరులు ఉక్రెయిన్‌వైపు వెళ్లారని, ఆదేశంతో సంబంధాలున్నాయని రష్యా నిఘా సంస్థ ఎఫ్‌ఎస్‌బీ ఆరోపించింది. తమకేమీ సంబంధం లేదని ఉక్రెయిన్ వెంటనే స్పందించింది. రష్యా ఉక్రెయిన్‌యుద్ధానికి ఈఘటనతో సంబంధం ఉన్నట్లు ఇప్పటివరకూ ఆధారాలేమీ లేవని అమెరికా తెలిపింది. దాడికి పాల్పడింది తామేనంటూ ఇస్లామిక్ స్టేట్ ఇప్పటికే ప్రకటించింది. ఇప్పటికే హెచ్చరించినా మాస్కో పెడచెవినపెట్టిందని అమెరికా పేర్కొంది. గతరెండుదశాబ్దాల్లో రష్యాలో ఇదే అతిపెద్ద ఉగ్రదాడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ఆదుకునేందుకు రక్తం, ప్లాస్మా దానానికి వందలమంది ప్రజలు బారులు తీరి ముందుకువచ్చారు.

# వేల్స్ యువరాణి కేట్‌కు కేన్సర్



**లండన్:** బ్రిటన్ యువరాజు విలియమ్ సతీమణి, ప్రిన్సెస్‌ఆఫ్ కేట్ మిడిల్టన్ (42) కేన్సర్ బారిన పడ్డారు.. ఈ విషయాన్ని స్వయంగా ఆమె ప్రకటించారు. కిమోథెరపీ తీసుకుంటున్నానని వెల్లడించారు. ప్రస్తుతం బాగానే ఉన్నాని మరింత శక్తిమంతంగా తయారయ్యేందుకు చికిత్సపై దృష్టిపెట్టానని, తమ ప్రైవసిని గౌరవించాలని ఆమె కోరారు. 2011లో వివాహం చేసుకున్న విలియం, కేట్‌లకు ముగ్గురు సంతానం. ఇప్పటికే బ్రిటన్ రాజు, విలియం తండ్రి చార్లెస్, బ్రిటన్ రాజు విలియం తండ్రి విలియమ్స్ కేన్యర్ చికిత్స తీసుకుంటున్న సంగతి తెలిసిందే.

# హలో బిగ్‌బాస్..తీహార్‌జైలు మీకు స్వాగతం పలుకుతోంది..

## కేజ్రీవాల్ అరెస్టుపై ఆర్థిక నేరగాడు సుకేశ్ చంద్రశేఖర్ లేఖ



**న్యూఢిల్లీ, మార్చి 23:** ఆర్థికనేరారోపణలకింద తీహార్‌జైలులో ఉన్న సుకేశ్‌చంద్రశేఖర్ ఎప్పటికప్పుడు లేఖలు విడుదలచేయడం సాంప్రదాయంగా పెట్టుకున్నాడు. పలు సంచలనాలకు కేరాఫ్‌గా మారాడు. ఢిల్లీ లిక్కర్‌స్కామ్‌లో కవిత, ఆప్ నేతలు కేజ్రీవాల్, సత్యేంద్రజైన్, సిసోడియాలపై సంచలన ఆరోపణలుచేస్తూ సుఖేష్ ఇప్పటికే పలు లేఖలు విడుదలచేసాడు. తాజాగా కవిత అరెస్టుకు తీహార్ జైలు స్వాగతం పలుకుతున్నదంటూ లేఖరాసిన సుఖేష్ అరవింద్ కేజ్రీవాల్‌ను కూడా వదిలిపెట్టలేదు. కేజ్రీవాల్‌ను ఏడురోజుల ఇడి కస్టడీకి కోర్టు అనుమతించిన సందర్భాన్ని పురస్కరించుకుని తీహార్ క్లబ్‌లోకి స్వాగతం అంటూ సుఖేష్ మరోలేఖ విడుదలచేసాడు. కేజ్రీవాల్ పచ్చిమోసగాడని, సత్యం ఎప్పటికీ గెలుస్తుందని, చట్టానికి ఎవ్వరూ అతీతులు కాదని చెప్పడానికిదే ఉదాహరణ అంటూ సుఖేష్ లేఖలో పేర్కొన్నాడు. తీహార్ క్లబ్ బిగ్‌బాస్‌గా మీకు స్వాగతం చెపుతున్నానంటూ లేఖలో వెల్లడించాడు. మీ డ్రామాలు చివరిదశకు చేరుకున్నాయని, ఇక ఎంత నటించినా తప్పించుకోలేరని సుఖేష్ లేఖలో రాసాడు. మార్చి 25వ తేదీన తన పుట్టినరోజు అని మూడురోజులముందే బర్త్‌డే సెలబ్రేషన్స్ చేసుకుంటున్నట్లు తెలిపాడు. మీ అరెస్టును నా పుట్టినరోజు బహుమతిగా భావిస్తున్నట్లు తెలిపాడు. తీహార్‌జైలును నడపడానికితన ముగ్గురు సోదరులు వచ్చారని, ఒకరు ఛైర్మన్ బిగ్‌బాస్ అరవింద్‌కేజ్రీవాల్ కాగా సిఇఓ మనీష్ సిసోడియా, సిఓఓ సత్యేందర్‌జైన్ అంటూ సుఖేష్ తనలేఖలో పేర్కొన్నాడు. బ్రదర్ కేజ్రీవాల్ మీ అవినీతి అంతా బయటపడుతున్నది మీరు సిఎం హోదాలోచేసిన స్కామ్‌లతో పేద ప్రజలను దోచుకున్నారని సుఖేస్ ఆరోపించారు. మీ మోసాలను పూర్తిగా బయటపెడతానని సుకేష్ హెచ్చరించాడు.

# బహిష్కృత ఎంపి మహువా ఇంట్లో సిబిఐ సోదాలు

**కోల్‌కత్తా, మార్చి 23:** పార్లమెంటులో ప్రశ్నలు అడిగేందుకు సొమ్ములు తీసుకున్నారంటూ తృణమూల్ కాంగ్రెస్ మాజీ ఎంపి మహువా మొయిన్రత్రాపై వచ్చిన ఆరోపణలపై కేసు నమోదుచేసిన సిబిఐ దర్యాప్తు ముమ్మరం చేసింది. ఇందులోభాగంగానే దర్యాప్తు అధికారులు శనివారం సోదాలుచేపట్టారు. పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కత్తాలోని మహువా నివాసంతోపాటు ఇతర నగరాల్లో ఆమెకు చెందిన కార్యాలయాల్లో తనిఖీలు జరుగుతున్నాయి. ఈ కేసులో బిజెపి ఎంపి నిషికాంత్ దూబే ఫిర్యాదుమేరకు మహువాపై దర్యాప్తు చేపట్టాలని సిబిఐని లోక్‌పాల్ ఆదేశించింది. ఆరువారాల్లోగా నివేదిక ఇవ్వాలనిసూచించింది. రెండురోజులక్రితమే ఎఫ్‌ఐఆర్ నమోదుచేసిన కేంద్ర దర్యాప్తుసంస్థ సోదాలుచేపట్టింది. ఆదాని గ్రూప్‌ను ప్రధానిమోడీని లక్ష్యంగాచేసుకునేలా ప్రశ్నలు అడిగేందుకు ప్రముఖ వ్యాపారవేత్త దర్శన్ హీరానందానినుంచి మహువా రెండు కోట్లరూపాయలతోపాటు ఖరీదైన బహుమతులు తీసుకున్నారని బిజెపి ఎంపి నిషికాంత్ దూబే ఫిర్యాదుచేసారు. దీనిపై విచారణజరిపిన లోక్‌సభ నైతిక విలువలకమిటీ ఆమె అనైతిక ప్రవర్తనకు సభాధిక్కరణకు పాల్పడినట్లు తేల్చింది. నివేదిక ఆధారంగా గత ఏడాది డిసెంబరులో స్పీకర్ బహిష్కరణ వేటు వేయడంతో లోక్‌సభ సభ్యత్వం రద్దయింది. దీన్ని మహువా తీవ్రంగా ఖండించారు. బహిష్కరణవేటుపై సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మరోవైపు ఇదే అంశానికి సంబంధించి విదేశీ మారకద్రవ్య నిర్వహణ చట్టం నిబంధనల ఉల్లంఘన కేసులో ఇడి ఆమెకు సమన్లు జారీచేసింది.

# దేశంలో కరోనా తాజా కేసులు - 180 మరో ఇద్దరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి23:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 180 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఇద్దరు మృతి చెందారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,33,512కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,98,985 మంది కోలుకోగా 990మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,537కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారిన పడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,76,044కి చేరగా, 80,27,241 మంది వరకు కోలుకున్నారు. 1,48,590 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,17,577కి చేరింది. అందులో 6,45,461 మంది కోలుకున్నారు. 72,103 మంది మరణించారు.

# విరాళాలు లేకుండా పార్టీని నడపలేం

## ఎన్నికల బాండ్లపై గడ్కరీ



**అహ్మదాబాద్,మార్చి 23:** లోక్‌సభ ఎన్నికల ముందు ఎన్నికల బాండ్ల వ్యవహారం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ పథకాన్ని సుప్రీం కోర్టు రద్దు చేసిన నేపథ్యంలో కేంద్రంలో విపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. ఈ పరిణామాల వేళ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ తాజాగా దీనిపై స్పందిచారు. మంచి ఉద్దేశంతోనే ఎన్నికల బాండ్ల స్కీమ్‌ను కేంద్రం ప్రవేశపెట్టిందని తెలిపారు. విరాళాలు లేకుండా ఏ రాజకీయ పార్టీని నడపడం సాధ్యం కాదని అభిప్రాయం వ్యక్తం చేశారు. గుజరాత్‌లోని గాంధీ నగర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో గడ్కరీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల బాండ్ల అంశాన్ని ప్రస్తావించారు. 'అరుణ్ జైట్లీ ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు ఈ పథకం గురించి జరిగిన చర్చల్లో నేను కూడా పాల్గొన్నా. ఆర్థిక వనరులు లేకుండా ఏ పార్టీ మనుగడ సాధించలేదు. కొన్ని దేశాల్లో రాజకీయ పార్టీలు ప్రభుత్వమే నిధులు సమకూరుస్తుంది. మన దగ్గర అలాంటి వ్యవస్థ లేదు. అందుకు కేంద్రం ఈ స్కీమ్‌ను తీసుకొచ్చింది. దీని వెనుక ప్రధాన ఉద్దేశం..పార్టీలు నేరుగా నిధులు పొందేందకే. అయితే, అధికారంలో ఉన్న పార్టీ మారితే సమస్యలు తలెత్తుతాయన్న కారణంతో పేర్లను బయట పెట్టలేద్దు అని గడ్కరీ వెల్లడించారు. క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోవాలి. నిధుల్లేకుండా పార్టీ ఎన్నికల్లో ఎలా పోరాడుతాయి? విరాళాల్లోన పారదర్శకత ఉండాలన్న ఉద్దేశంతో మేం ఈ బాండ్ల పథకాన్ని ప్రవేశపెట్టాం. ఇందులో ఏవైనా లోటుపాటు ఉన్నట్లు సుప్రీం కోర్టు గుర్తిస్తే సరిది ద్దమని పార్టీలను కోరాల్సింది. అలాంటి ఆదేశాలు వస్తే పార్టీలన్నీ కలిసి కూర్చుని దీనిపై చర్చించుకోవాలి. అని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. ఎన్నికల బాండ్ల పథకాన్ని రద్దు చేస్తూ ఈ ఏడాది ఫిబ్రవరి సుప్రీం కోర్టు సంచలన తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే అనంతరం కోర్టు ఆదేశాల ప్రకారం బాండ్ల వివరాలన్నింటినీ ఇసికి ఎస్‌బిఐ సమర్పించగా కేంద్ర ఎన్నికల సంఘం వాటిని వెబ్‌సైట్‌లో ఉంచింది.

# గుజరాత్‌లో బిజెపికి షాక్

## బరినుంచి తప్పుకున్న పలువురు ఎంపి అభ్యర్థులు

**అహ్మదాబాద్, మార్చి 23:** గుజరాత్‌లో బిజెపికి బిగ్‌షాక్ తగిలింది. పార్లమెంట్ ఎన్నికల కోసం ప్రకటించిన ఇద్దరు అభ్యర్థులు పోటీకి విముఖత వ్యక్తం చేశారు. గుజరాత్‌లోని వడోదర సెగ్మెంట్ నుంచి సిట్టింగ్ ఎంపీ రంజన్ భట్ బరిలోకి దింపగా .. తాజాగా ఆమె పోటీ నుంచి తప్పుకున్నట్లు ప్రకటించారు. ఈ విషయాన్ని రంజన్ భట్ ఎక్స్‌ద్వారా వెల్లడించారు. ఆమె అభ్యర్థిత్వాన్ని ఇజెపిలోని పలువురు తీవ్రంగా వ్యతిరేకించడంతోనే ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు సమాచారం. వడొదర లోక్‌సభ స్థానం నుంచి ఆమెను మళ్లీ నామినేట్ చేయాలనే బిజెపి నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ. నగరంలోని పలు ప్రదేశాల్లో బ్యానర్లు కూడా ప్రదర్శించారట. 2014లో జరిగిన ఉప ఎన్నికల్లో ప్రధాని మోడీ ఆ స్థానం నుంచి తప్పుకోవడంతో భట్ పోటీచేసి గెలిచారు. అనంతరం ఇదే స్థానం నుంచి 2019 లోనూ బరిలో దిగి విజయం సాధించారు.

# 56 యేళ్లుగా గర్భంతో మహిళ..

## 81 యేళ్ల వయసులో పిండం తొలగింపు!



**బ్రాసిలియా, మార్చి 23:** సాధారణంగా గర్భిణులు 9 నెలలపాటు పిండాన్ని మోస్తారు. ఆ తర్వాత బిడ్డకు జన్మనిస్తారు. కానీ బ్రెజిల్‌కు చెందిన ఓ 81 యేళ్ల మహిళ దాదాపు 56 యేళ్లుగా గర్భంతో ఉంది. ఆమె గర్భం దాల్చిన సంగతి ఆమెకే తెలియదు. ఇటీవల ఓ రోజు కడుపునొప్పి రావడంతో డాక్టర్ వద్దకు వెళ్లగా విషయం బయటపడింది. దాంతో డాక్టర్లే షాకయ్యారు. ఈ వార్త ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా వైరల్ అవుతోంది. బ్రెజిల్ మీడియా కథనాల ప్రకారం.. ఆ దేశానికి చెందిన డానియెలా వెరా అనే మహిళ 56 యేళ్ల క్రితం గర్భం దాల్చింది. కానీ ఆమెకు 81 యేళ్ల వయసు వచ్చినా ప్రసవించలేదు. దాదాపు ఐదు దశాబ్దాలుగా ఆమె కడుపులో పిండం అలాగే ఉండిపోయింది. చాలా యేళ్ల క్రితమే మృతి చెందిన పిండం కడుపులో అలాగే గడ్డ కట్టుకుపోయింది. కానీ ఆమెలో ఎలాంటి అనారోగ్య లక్షణాలు కనిపించలేదు. దాంతో ఆమె ఈ విషయాన్ని గుర్తించలేకపోయింది.

ఇటీవల ఆమె పరాగ్వా సరిహద్దు మీదుగా స్వదేశానికి వస్తుండగా కడుపులో నొప్పి మొదలైంది. వెంటనే వైద్యులను సంప్రదించిన ఆమెకు కడుపులో పిండం ఉన్నట్టు తేలింది. స్కానింగ్ ఫిల్మ్‌లో బాధితురాలి కడుపులో పిండం కనిపించడంతో వైద్యులు షాకయ్యారు. వైద్యుల ద్వారా విషయం తెలుసుకుని డానియెలా కూడా షాకయ్యింది. ఆ పిండం మరణించి దాదాపు 56 యేళ్లయిందని వైద్య నిపుణుల పరిశీలనలో తేలింది.

వృద్ధురాలి ఆరోగ్య పరిస్థితిరీత్యా వైద్యులు మార్చి15న ఆపరేషన్ చేసి మృత పిండాన్ని వెలికితీసారు. ఈ తర్వాత మహిళ ఇన్‌ఫెక్షన్ బారినపడి ఇటీవలే మృతి చెందింది. కాగా, ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ కలిగిన సందర్భాల్లో ఇలా జరుగుతుందని వైద్యులు తెలిపారు. గర్భసంచి బయట పిండం పెరిగితే దాన్ని ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ అంటారని చెప్పారు. ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ వల్ల పిండం ఎక్కువ కాలం మనలేక మరణించడంతో ఇలా జరుగుతుందన్నారు.

# హౌతీల స్థావరాలపై అమెరికా దాడులు

**వాషింగ్టన్, మార్చి23:** హౌతీ గ్రూపు మిలిటెంట్లు తమ ఆయుధాలు దాచుకున్న యెమెన్‌లోని వారి భూగర్భ స్థావరాలపై అమెరికా వైమానిక దాడులు జరిపింది. ఈ మేరకు అమెరికా సెంట్రల్ కమాండ్ ఒకప్రకటన విడుదల చేసింది. ఈ దాడుల్లో హౌతీలకు చెందిన నాలుగు ఆన్ మ్యాన్డ్ ఏరియల్ వెహికిల్స్‌లను ధ్వంసం చేసినట్లు అమెరికా తెలిపింది. దాడుల సమయంలో హౌతీ ఎర్రసముద్రంలోకి నాలుగు యాంటీషిప్ బాలిస్టిక్ మిస్సైళ్లను ప్రయోగించినట్లు సెంట్‌కామ్ వెల్లడించింది. హౌతీల దాడుల్లో నౌకలకు, సిబ్బం దికి ఎలాంటి నష్టం జరగలేదని తెలిపింది. ఎర్రసముద్రంలో వాణిజ్య నౌకలపై హౌతీల దాడులను నివారించేందుకే వారి ఆయుధ స్థావరాలపై దాడులు చేసినట్లు ప్రకటించింది. కాగా, ఇజ్రాయెల్, హమాస్ యుద్ధంలో పాలస్తీనాకు మద్దతుగా ఎర్రసముద్రంలో వాణిజ్యనౌకలపై హౌతీ మిలిటెంట్లు గత కొంత కాలంగా దాడులు చేస్తున్నారు. దీంతో ఆసియా నుంచి యూరప్ అమెరికా వెళ్లేనౌకలు దక్షిణాఫ్రికా చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తుంది. దీంతో నౌకయాన ఖర్చు విపరీతంగా పెరిగిపోయింది.

# 35 మంది సముద్ర దొంగలను పోలీసులకు అప్పగించిన భారత్ నౌకాదళం

**న్యూఢిల్లీ,మార్చి 23:** ఇటీవలకాలంలో సముద్రం దొంగలు రెచ్చిపోతున్నారు. హిందు మహా సముద్రం మీదుగా రాకపోకలు సాగిస్తున్న వాణిజ్యనౌకలను హైజాక్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో భారత్ నేవీ వారి ఆట కట్టించింది. ఈ ప్రత్యేక ఆపరేషన్‌లో 35 మంది సముద్రపు దొంగలను బంధించింది. సోమాలియా తీరంలో పట్టుబడిన ఆ 35 మంది దొంగలతో కూడిన భారత యుద్ధ నౌక ఇవాళ ఉదయం ముంబైకి చేరింది. అనంతరం పట్టుబడినవారిని పోలీసులకు అప్పగించింది. ఈ విషయాన్ని భారత నేవి శనివారం వెల్లడించింది. కాగా, ఆరేబియా సముద్రం, గల్ఫ్, ఆఫ్‌ఎడెన్ వాణిజ్య నౌకలు ఎలాంటి ఆటంకాలు లేకుండా సాఫీగా సాగిపోయేందుకు ఇండియాన్ నేవీ ఆపరేషన్ సంకల్ప్ చేపట్టిన విషయం తెలిసిందే. సముద్రంలో భారీగా యుద్ధ నౌకలను మోహరించింది. ఈ నేపథ్యంలోనే గతేడాది సముద్రపు దొంగలు హైజాక్ చేసిన ఎంవీ రుయెన్ అనే నౌకను ఈ నెల 15న సమారు 40 గంటల పాటు ఆపరేషన్ చేపట్టి ఐఎన్‌ఎస్ కోల్‌కత్తా రక్షించింది. అందులోని 35 మంది సముద్రపు దొంగలను బంధించింది. ఈ క్రమంలోనే వారిని ముంబైకి తరలించి పోలీసులకు అప్పగించింది. ఈ ఆపరేషన్ ఐఎన్‌ఎస్‌కోల్‌కత్తాకు సాయంగా ఐఎన్‌ఎస్ సుభద్ర కూడా చేరంది. ఈరెండింటికి సపోర్టుగా భారత్ వాయుసేనకూడా రంగంలోకి దిగటంతో ఆపరేషన్ ఈజీగా ముగిసింది. ఈ ఆపరేషన్ సీగార్డియన్ యూఏవీ, పలు ఆధునిక డ్రోన్ల సైతం నేవీ ఉపయోగించింది.

# అమెరికాలో అమూల్ పాల ఉత్పత్తికి గ్రీన్‌సిగ్నల్

**ఆనంద్, మార్చి 23:** ప్రఖ్యాతి గాంచిన అమూల్ డెయిరీ ప్రొడక్ట్స్ ఇప్పుడు అమెరికాలో కూడా అందుబాటులోకి రానున్నాయి. గుజరాత్‌లో చిన్న కుటీర పరిశ్రమగా ప్రారంభమైన అమూల్ ప్రస్థానం అంచెలంచెలుగా ఎదిగి అగ్రరాజ్యం వరకు చేరడంలో యాజమాన్యం, కార్మికులు, రైతుల ఎన్నో యేళ్ల కృషి దాగి ఉంది. 'అమూల్ కంపెనీ అమెరికాలో సామ్రాజ్యాన్ని విస్తరించడానికి సిద్ధమైంది. యుఎస్-మిచిగాన్ మిల్క్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్‌లో 108 యేళ్ల నాటి డెయిరీ కోఆపరేటివ్‌తో మార్చి 20న డెట్రాయిట్‌లో జరిగిన వార్షిక సమావేశంలో ఒప్పందం కుదిరింది. అమూల్ విదేశాల్లో తమ ప్రొడక్ట్స్ అందించడం ఇదే తొలిసారి. అమూల్ స్వర్ణోత్సవ వేడుకలకు హాజరైన ప్రధాని నరేంద్రమోడీ విజన్‌కు అనుగుణంగా అమూల్ బ్రాండ్ విస్తరించాలని, అతిపెద్ద డెయిరీ కంపెనీగా అవతరించాలని భావిస్తున్నాం. ప్రపంచంలోని బలమైన డెయిరీ బ్రాండ్‌లలో అమూల్ ఒకటిగా నిలిచింది' అని అమూల్ గుజరాత్ కోఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ (జిసిఎంఎంఎఫ్) మేనేజింగ్ డైరెక్టర్ జయేన్ మెహతా తెలిపారు.

స్వర్ణోత్సవ వేడుకల సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. గుజరాత్ రైతులు 50 యేళ్ల క్రితం నాటిన మొక్క ఒక పెద్ద వృక్షంగా మారిందని అన్నారు. అమూల్ ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా 50 కంటే ఎక్కువ దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. దీని కింద 18,000 పాల సహకార కమిటీలు ఉన్నాయి. రోజుకు 36,000 మంది రైతుల నుంచి సమీకరించిన 3.5 కోట్ల లీటర్లకు పైగా పాలను ప్రాసెస్ చేస్తున్నారు ప్రపంచ పాల ఉత్పత్తిలో భారత్ దాదాపు 21 శాతం వాటా కలిగి ఉంది.



# టిడిపిలోకి భారీగా చేరికలు

## పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన అధినేత చంద్రబాబు

**అమరావతి, మార్చి 23, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్నికల తరుణం సమీపిస్తున్న కొద్దీ టిడిపిలో భారీగా చేరికలు కొనసాగుతున్నాయి. పెద్దఎత్తున వైసిపి నేతలు, కార్యకర్తలు తాజాగా ఆ పార్టీని వీడి టిడిపి చేరారు. శనివారం పార్టీ అధినేత చంద్రబాబు సమక్షంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ నియోజకవర్గాలకుచెందిన కౌన్సిలర్లు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు టిడిపిలో చేరారు.

వారం దరికీ చంద్రబాబు పసుపుకండువాలు కప్పి సాదా రంగా పార్టీలోకి ఆహ్వానించారు.. మాలమహా నాడు రాష్ట్ర అధ్యక్షుడు పాల్తేటి పెంటారావు, మాలమహానాడు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు నెకనకలి నాగమణి, బనగానపల్లె నియోజకవర్గానికి చెందిన దివంగత మాజీ ఎమ్మెల్సీ చల్లా రామకృష్ణారెడ్డి సోదరుడు చల్లా భాస్కర్‌రెడ్డి, కె.రామిరెడ్డి, పులివెందుల నియోజకవర్గానికి చెందిన చక్రాయపేట మాజీ జడ్పీటిసి రాధాకృ ష్ణయ్య, వేంపల్లికి చెందిన జయరామిరెడ్డి, ప్రొద్దుటూరు 19వ వార్డు కౌన్సిలర్ షేక్ మునీర్, మాజీకౌన్సిలర్ గంజికుంట ఆంజనేయులు, మాజీ జడ్పీటీసి రామనాధుల భాస్కర్, తూర్పుగోదావరి జిల్లా రాజానగరం ఎంపిటిసి కుర్రి శ్రీనివాసు, 10వ వార్డు సభ్యుడు కుర్రి నాగబాబు, జెడీ నెల్లూరు నియోజకవర్గం నుంచి సర్పంచ్ ఏ.గోవిందస్వామితోపాటు ఆయా నియోజకవర్గాల నుంచి పెద్దఎత్తున వైసిపి నేతలు, కార్యకర్తలు టిడిపి గూటికి చేరారు.

## నారా భువనేశ్వరి పై ఫిర్యాదు: స్పందించిన ఎన్నికల కమిషన్

**విజయవాడ,మార్చి23,ప్రభాతవార్త:** టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ఎన్నికల నిబంధనావళిని అతిక్రమించారనే అభియోగంపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి(సీఈవో) స్పందించారు.

ఆమె ఎన్నికల కోడ్‌ను అతిక్రమించి నిజం గెలవాలి పేరుతో పర్యటిస్తూ ఓటర్లను ప్రభావితం చేసే విధంగా ఆర్థిక సహాయం చేస్తున్నారంటూ వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి ఎలక్షన్ కమీషన్‌కు ఫిర్యాదు చేసారు. దీనిపై ఈసీ సీఈవో ఈ ఫిర్యాదుపై విచారించి 24గంటల్లోపు నివేదికను ఇవ్వాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఈ నెల 20న భువనేశ్వరి ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించారని, ఇది ఎన్నికల నిబంధనల ప్రకారం ప్రలోభాలకిందకే వస్తుందని ఈసీకి లేళ్ళ అప్పిరెడ్డి ఈనెల21 ఆధారాలతో ఫిర్యాదు చేసారు. దీనిపై మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ ప్రకారం విచారణ జరిపి నివేదికను ఒక రోజులో తమకు పంపాలని అన్నమయ్య జిల్లా కలెక్టరుకు సీఈవో ఆదేశాలు జారీ చేసారు.



శనీశ్వరస్వామికి హారతులిస్తున్న అర్చకులు

# శివయ్య సన్నిధిలో శని త్రయోదశి రద్దీ

## శనీశ్వరునికి విశేషాభిషేకాలు:వెంకటేశ్వరునికి ప్రత్యేకాలంకారాలు

**శ్రీకాళహస్తి,మార్చి 23 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరునికి త్రయోదశి సందర్భంగా విశేష పూజలు,అభిషేకాలు నిర్వహించారు. పట్టణ ప్రజలే కాకుం డా పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన వారు కూడా శనిత్రయోదశి సందర్భంగా ప్రత్యక అభిషేకాలు జరిపించుకున్నారు. వారాంతంలో భక్తుల రద్దీ పెరిగింది. పదవ తరగతి పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో నాలుగైదు రోజులుగా భక్తుల్లేక వెల వెల లాడిన ఆల యానికి భక్తుల కళ వచ్చింది.ఈ నేపథ్యంలో శనివారం ఆలయంలో విపరీతమైన రద్దీ ఏర్పడింది. ముఖ్యంగా శనీశ్వరాభిషేకాలకు భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. మరో వైపు ఇక్కడ వెలసిన అభయ వెంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేకాలంకారాలు జరిపి భక్తులను అకట్టుకున్నారు. కాలసర్పదోష నివారణ పూజలకు భక్తులుక్యూకట్టారు. సాధారణంగా ఏ ఆలయంలో కూడా శనీశ్వరునికి విగ్రహం లేదు.కానీ దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనీశ్వరునికి విగ్రహాన్ని ఏర్పాటు చేయటమే కాకుండా బంగారు,వెండి ఉరువులు తయారు చేయించారు.

**ఎటు చూసినా భక్తుల రద్దీ**

తమిళనాడు, అటు కర్నాటకల నుంచి భక్తులు సునామిలా వచ్చారు. శనివారం ఉదయం నుంచి ఇసుకేస్తే రాలనంత రద్దీ ఏర్పడింది. తిరుమలేశుని దర్శనానికి వస్తున్న భక్తులు అక్కడ ఇబ్బందులు ఎదుర్కొనటంతో సమీపంలోని శైవక్షేత్రంలో వెలసిన వాయు లింగేశ్వరుని దర్శించుకుంటే మంచిదని భక్తులు కదలివచ్చారు.



ప్రాచీన చెంచులక్ష్మి-ఆదిశక్తి సమేత శ్రీవలస శిఖరి లక్ష్మీనరసింహస్వామి ఆలయం.

# రేపు చెంచులక్ష్మి-ఆదిశక్తి సమేత శ్రీవలస శిఖరి లక్ష్మీనరసింహస్వామి కల్యాణం

**జగ్గయ్యపేట, మార్చి 23,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్- తెలంగాణ రాష్ట్రాలకు సరిహద్దుగావున్న ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం అన్నవరం గ్రామ శివార్లలో కొలువుతీరిన చెంచులక్ష్మి-ఆదిశక్తి సమేత శ్రీవలస శిఖరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఈనెల 25వ తేదీ రాత్రి స్వామవారి కళ్యాణ మహోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు, మేనేజింగ్ ట్రస్టీ గెంటేల భరత్‌కుమార్ తెలిపారు. ప్రముఖ తాత్వికులు, ధర్మప్రచారకులు, డాక్టర్ ఏపిజె అబ్దుల్‌కలాం ఇంటర్నేషనల్ పురస్కార గ్రహీత గెంటేల వెంకటరమణ-వసంతలక్ష్మి గురు దంప తులు ముఖ్యఅతిధులుగా హాజరై ఆంజనేయ స్వామి యంత్ర ప్రతిష్ట, సుదర్శన హోమ కార్యక్రమాల్లో పాల్గొంటారని వివరించారు. పౌర్ణమి రాత్రి గం.8.30లకు స్వామివారి కళ్యాణ వేడుక, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు ఏర్పాటుచేసినట్లు శనివారం తెలిపారు. పరిసర ప్రాంతాల్లోని ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి దాదాపు 30 గ్రామల భక్తులు 10 వేల మంది శ్రీవారి కార్యక్రమాల్లో పాల్గొంటారని తెలిపారు.

# డ్రగ్స్ రవాణాలో ఎపిని అగ్రస్థానంలో నిలిపిన సిఎం

## మాజీమంత్రి నెట్టెం రఘురామ్ ధ్వజం



**జగ్గయ్యపేట, మార్చి 23, ప్రభాతవార్త :** దేశంలో ఎక్కడ గంజాయి, డ్రగ్స్ పట్టుబడినా దాని మూలాలు ఆంధ్రప్రదేశ్ నుండి దొరుకుతున్నా యని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అవినీతి ప్రభుత్వం డ్రగ్స్ రవాణాలో రాష్ట్రాన్ని నెంబర్ వన్‌గా అగ్రస్థానంలో నిలుపుతోందని ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్ ఆరోపించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ డ్రగ్స్ సీజ్ చేసేందుకు వెళ్ళిన సిబిఐ అధికారులను స్థానిక పోలీసులు ఎవరి ప్రోద్భలంతో ప్రతిఘటించారంటూ ధ్వజమెత్తారు. బ్రెజిల్ నుండి మత్తు పదార్థాలు దిగుమతి చేస్తున్నారని తెలిసే జగన్మోహన్‌రెడ్డి తమ అధికారులను పంపారనేది స్పష్టం అవుతుందన్నారు. యువత భవితను చిదిమేస్తున్న జగన్ డ్రగ్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విశాఖను స్టేట్ క్యాపిటల్‌గా మారుస్తానని చెప్పి డ్రగ్స్ క్యాపిటల్‌గా ఎవరు మార్చారని ప్రశ్నించారు. బ్రెజిల్ దేశాధ్యక్షునికి విజయసాయిరెడ్డి ఎందుకు ట్వీట్ చేశారు, ఈ వ్యవహారంలోని కూనం పూర్ణచంద్రరావు వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకుడని, కూనం కుటుంబం మొత్తం వైసిపివ్యవస్థాపక సభ్యులేనని అన్నారు. నేరం చేసి ప్రతిపక్షాలపై నేరారోపణ చేయటం జగన్‌కు, ఆపార్టీ నాయకులకు అలవాటుగా మారిందని, బాబాయి హత్య కేసులో కూడా ఇదే రీతిలో అసత్య ప్రచారాలుచేసి ప్రజల ఈసడింపుకు గురయ్యారని దుయ్యబట్టారు. కల్తీ మద్యం మాఫియాతో ఇన్నాళ్ళు ప్రజల ఇల్లు, వళ్ళు గుల్లచేస్తూ ప్రాణాలు హరించిన అవినీతి ఇప్పుడు గంజాయి, డ్రగ్స్, క్యాసినోవా వంటి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చి అధికార దుర్వినియోగాలకు పాల్పడుతూ అన్ని విధాలుగా రాష్ట్రాన్ని అధోగతికి తీసుకువెళ్తున్న జగన్‌రెడ్డికి ప్రజల తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కాగా సంక్షేమం, అభివృద్ధితో కూడిన సమర్ధవంతమైన పరిపాలనకు కూటమి ఆధ్వర్యంలో భవిష్యత్ నాంది పడుతుందన్నారు.



సుప్రీంకోర్టు న్యాయమూర్తి వెంకటనారాయణ భట్టికి, పాట్నా హైకోర్టు న్యాయమూర్తి జి అనుపమ చక్రవర్తి దంపతులకు, నిత్యాన్న ప్రసాద దాతలకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

# దుర్గమ్మను దర్శించుకున్న న్యాయమూర్తులు

**ఇంద్రకీలాద్రి, మార్చి 23, ప్రభాతవార్త:** దుర్గమ్మను శనివారం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్ వెంకట నారాయణ భట్టి తమ కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు. అలాగే పాట్నా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జి అనుపమ చక్రవర్తి దంపతులు దుర్గమ్మను శనివారం దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన ఇఓ కెఎస్ రామారావు అనంతరం దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**25న గిరి ప్రదక్షణ:** ఈనెల 25న మార్గశిరమాసం పౌర్ణమి సందర్భంగా దుర్గమ్మ ఆలయ గిరి ప్రదక్షణ నిర్వహిస్తున్నట్లు ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. ఉదయం 5.55 గంటలకు గాలిగోపురం వద్ద వున్న శ్రీ కామధేను మాత ఆలయం వద్ద గిరి ప్రదక్షణ ప్రారంభమయ్యి, విద్యాధరపురం, కబేళా, పాలఫ్యాక్టరీ, చిట్టినగర్, బ్రాహ్మణ వీధి ద్వారా ఉదయం 9 గంటలకు మహామండపం వద్దకు చేరుకుంటారన్నారు. ఈ సందర్భంగా భక్తులు ఈ గిరిప్రదక్షణలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులవ్వాలని ఇఓ పేర్కొన్నారు.

**నిత్యాన్నదానానికి రు.లక్ష విరాళం**

దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి హైద రాబాద్‌కు చెందిన వి జోత్స్న కుటుంబసభ్యులు రు.1లక్షను విరాళంగా శనివారం అందించారు. వారికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే ఆదివాసి హక్కుల రక్షణ

## ఎఐసిసి కార్యదర్శి, తెలంగాణ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి

**హైదరాబాద్,మార్చి 23,ప్రభాతవార్త :** కాంగ్రెస్ దేశంలో అధికారంలోకి వస్తేనే ఆదివాసి హక్కుల పరిరక్షణ జరుగుతుందని ఏఐసిసి కార్యదర్శి, తెలంగాణ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ అన్నారు. శనివారం గాంధీభవన్‌లో ఆదివాసి కాంగ్రెస్ పార్లమెంట్ నియోజకవర్గాల కోఆర్డినేటర్ల సమావేశం జరిగింది.ఈసమావేశానికి ఏఐసిసి జనరల్ సెక్రటరీ తెలంగాణ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ ముఖ్యఅతిథిగా హాజరైనారు.ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర చైర్మన్ బెల్లయ్య నాయక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికలలో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలవడం కోసం గిరిజనులను ఎన్నికలలో పూర్తిగా భాగస్వాములు చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై తొలుత 17 నియోజకవర్గ కోఆర్డినేటర్ల అభిప్రాయం దీపాదాస్ తెలుసుకున్నారు. అనంతరం దీపాదాస్ మున్షీ మాట్లాడుతూ కోఆర్డినేటర్ల తండా, గిరిజన గూడెం ఇంటింటికి తిరిగి భారతీయ జనతాపార్టీ తూర్పు ఇండియా రాష్ట్రాలలో ఆదివాసిలపై సాగిస్తున్న దమకనకాండ రేపు ఇక్కడ కూడా అమలు చేసే ప్రమాదం ఉందని వారికి తెలియజేయాలని ఆమె కోరరు. పార్లమెంట్ స్థాయిలో గిరిజన బహిరంగసభలు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి అయితేనే గిరిజన సమస్యలు పరిష్కారం అవుతాయని ఆమె తెలిపారు.గిరిజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ టిపిసిసి అధ్యక్షుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆశించిన రీతిలో14 ఎంపి స్థానాలు గెలిపించడానికి ప్రతి గిరిజన కాంగ్రెస్ కార్యకర్త పూనుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్ రఘునాయక్ గణేష్‌నాయక్, బిక్షపతినాయక్,తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలను విస్మరిస్తే కాంగ్రెస్‌పై తిరుగుబాటు

## ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

**హైదరాబాద్, మార్చి 23,ప్రభాతవార్త:** కాంగ్రెస్‌పార్టీ మాదిగలను విస్మరిస్తే తింగుబాటు తప్పదని ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి వర్గంలో మాదిగలకు మంత్రి పదవులు, నామినేటెడ్ పోస్టుల్లో తీరని అన్యాయం జరుగుతుందని విమర్శించారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలను కాదని ,మాల సామాజిక వర్గానికి పెద్దపీట వేస్తున్నారని ఆరోపించారు. నాగర్ కర్నూల్ టికెట్ మాదిగలకు ఇవ్వాల్సిందిపోయి స్థానికేతరుడైన మాల సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి కేటాయించారన్నారు. అంతే కాకుండా గతంలో దివంగత వెంకటస్వామి కొడుకులకు, ప్రస్తుతం ఆయన మనుమళ్లకు టికెట్ ఇస్తున్నారని, కాంగ్రెస్ కుటుంబ పాలనను ప్రోత్సహిస్తుం దడనాకి ఇదే నిదర్శనమన్నారు. ఎన్నివందల కోట్లు ఆ కుటుంబం నుంచి వచ్చాయో త్వరలో బయటపెడతామన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి మంత్రివర్గంలో ఎక్కువగా రెడ్లకే అవకాశం ఇచ్చారన్న మందకృష్ణ 2019లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి గెలుపుకు మాదిగలంతా చేసిన కృషిని గుర్తుం చుకోవాలన్నారు. అనేక ఎన్నికల్లో మాదిగల ఓట్లతోనే కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచారన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో జనాభా దామాషాను దృ ష్టిలోపెట్టుకుని మాదిగలకుసీట్లు కేటా యించాలని లేనిపక్షంలో తగిన బుద్ధిచెబుతామని హెచ్చరించారు.



ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న మంద కృష్ణ మాదిగ తదితరులు

# మల్కాజ్‌గిరి ఎంపి సిట్టింగ్ సీటుపై రేవంత్ ప్రత్యేక దృష్టి

## నియోజకవర్గ నాయకులతో తరచుగా సమీక్షలు



మల్కాజ్‌గిరి ఎంపి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో సమావేశమైన సిఎం రేవంత్‌రెడ్డి,పాల్గొన్న మల్కాజ్‌గిరి కాంగ్రెస్ అభ్యర్థి పి.సునితమహేందర్‌రెడ్డి తదితరులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 23, ప్రభాతవార్త :** మల్కాజ్‌గిరి పార్లమెంట్ సీటును ఎలాగైనా కాంగ్రెస్ పార్టీ దక్కించుకోవాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టిని సారించారు. నిత్యం మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో సమీక్షలు, సమావేశాలు నిర్వహిస్తున్నట్లు స్పష్టం అవుతుంది. మల్కాజ్‌గిరి కాంగ్రెస్ సిట్టింగ్ స్థానంగ భావించి ఎలాగైనా కాంగ్రెస్ ఎంపి సీటును కైవసం చేసుకోవాలని నిత్యం పార్టీ నాయకులతో సమీక్షిస్తున్నట్లు స్పష్టం అవుతుంది. శనివారం సిఎం రేవంత్‌రెడ్డి నివాసంలో మల్కాజ్‌గిరి కాంగ్రెస్ అభ్యర్థి పి.సునీతమహేందర్‌రెడ్డితో పాటు మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్‌లతోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు సిఎంతో సమావేశమయ్యారు. ఇప్పటికే సిఎం రేవంత్‌రెడ్డి రెండుసార్లు నియోజకవర్గ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## చట్టవిరుద్ధంగా దత్తత తీసుకున్నందుకు

# కన్నడ నటి అరెస్టు

**బెంగళూరు, మార్చి 23:** కన్నడ నటి సోనుగౌడను బెంగ ళూరు పోలీసులు అరెస్టుచేసారు. ఉత్తర కర్ణాటక నుంచి ఎనిమిదేళ్ల బాలికను తాను దత్తత తీసుకున్నట్లుప్రకటించడంతో పోలీసులకు ఫిర్యాదులువెళ్లాయి. దత్తతకు సంబంధించిన ప్రమాణాలు, నిబంధనలను నటి అనుసరించలేదని ఇది కేవలం ప్రచారం స్టంట్‌గా మాత్రమే చేసిందని పోలీసులు తెలిపారు. బాలల రక్షణ కార్యాలయం స్థానిక బెంగళూరుపోలీసులు జాయింట్ ఆపరేషన్‌లో చిన్నారిని తాము తీసుకునివెంటనేకన్నడ నటిని అరెస్టుచేసారు. సోనుగౌడ కన్నడ ఎంటిటి బిగ్‌బాస్ కంటెస్టెంట్‌గా నిలతిచింది. బాలల హక్కులను హరించివేసారన్న ఫిర్యాదుపై ఆమెకు నోటీసులు కూడా ఇచ్చామని బాలల హక్కుల సమితి వెల్లడించింది. ఆమె దత్తతతీసుకున్న బాలిక ఫోటోను సోషల్‌మీడియాలో పోస్టుచేసి నిబంధనలు అతిక్రమించిందన్నారు. విచారణ సమయంలోసోను పూర్తిగా మౌనంగానే ఉండపోయిందని అందువల్ల కేవలంప్రచార ప్రహసనం గానే భావించి ఆమెపై కేసునమోదు చేసామని, అంతేకాకుండా అమెను అరెస్టు చేసినట్లు బెంగళూరు పోలీసులు తెలిపారు.

# భద్రాద్రిలో భారీగా గంజాయి పట్టివేత

## రూ.16,66,000ల విలువైన సరకు స్వాధీనం

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :** భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణంలోని శుక్రవారం ఫారెస్టు చెక్‌పోస్టు వద్ద పట్టణ ఎస్సై విజయ్‌లక్ష్మి తన సిబ్బందితో వాహనాల తనిఖీలు నిర్వ హిస్తుంచారు. ఈ తనిఖీల్లో ఓ బొలెరో వాహనాన్ని తనిఖీ చేయ డం కొరకు ఆపుటకు ప్రయత్నించగా ఆపకుండా వెళ్లడంతో అనుమానం వచ్చిన పోలీసులు వాహనంను ఆపి తనిఖీ చేసి ప్రభుత్వ నిషేధిత గంజాయి ఉన్నట్లు నిర్ధారించారు. దీంతో వెంటనే వాహనంను, వాహన దారుడిని అదుపులోకి తీసుకుని విచారణ నిమిత్తం పోలీసు స్టేషన్‌కు తరలించారు. విచారణ అనంతరం శనివారం పట్టుబడిన గంజాయి వివరాలను పట్టణ సీఐ సంజీవరావు, ఎస్సై విజయలక్ష్మి పాత్రికేయులకు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. సిద్దిపేట జిల్లాకు చెందిన కోటగిరి గణేష్ అనే వ్యక్తి డ్రైవింగ్ ద్వారా వచ్చే ఆదాయం ఖర్చులకు సరిపోకపోవడం వలన సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో తన చిన్ననాటిస్నేహితుడు అయిన మహారాష్ట్ర రాష్ట్రంలోని షోలాపూర్‌కు చెందిన రాజన్ అను వ్యక్తిని కలిసి చెప్పగా, అతను గంజాయి వ్యాపారం చేస్తున్నానని, దాని కోసమే ప్రత్యేకంగా కొనుగోలు చేసిన ఏపీ28డీకే 6558 బొలెరో వాహనానికి డ్రైవర్‌గా పనిచేస్తే ఎక్కువ డబ్బులు ఇస్తానని చెప్పడంతో ఒప్పుకుని, అతని వద్ద నుంచి ఆ వాహనంలో బయలుదేరి చింతూరు పరిసర ప్రాంతాల నుంచి గంజాయిని లోడ్ చేసుకుని వెళ్తున్నాడని విచారణలో తేలిందని పేర్కొన్నారు. పట్టుబడిన గంజాయి బరువు 66 కిలోల 670 గ్రాములు ఉందని, దీని విలువ రూ.16,66,000 ఉంటుందని వెల్లడించారు. ఈ విషయమై కేసు నమోదు చేసి గంజాయి రవాణా చేస్తూ పట్టుబడిన గణేష్ అను నిందితుడిని రిమాండ్‌కు తరలించి, రెండో వ్యక్తి గురించి దర్యాప్తు చేపట్టడం జరిగిందని వెల్లడించారు. జిల్లాలోనూ యువత మత్తు పదార్థాలను వినియోగించే ప్రదేశాలను గుర్తించడం జరిగిందని, ఎవరైనా మత్తుపదార్థాలను తీసుకొంటున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

# టిఎస్ మంత్రి కొండా సురేఖతో ఎంపి రంజిత్‌రెడ్డి భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 23:** అటవీ,పర్యావరణ,దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను హైదరాబాద్‌లోనే ఆమె నివాసంలో శనివారం ఎంపీ రంజిత్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై చర్చించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో నానాటికి పెరుగుతున్న విశ్వాసం,క్షేత్ర స్థాయిలో ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరిస్తున్న తీరును ఎంపీ రంజిత్‌రెడ్డి మంత్రికి వివరించారు.

## ఇద్దరు మావోయిస్టుల మృతి

## ఇద్దరు బస్తర్ ఫైటర్స్‌కు గాయాలు

## పీడియా అటవీప్రాంతంలో ఘటన

# దండకారణ్యంలో ఎదురుకాల్పులు

**చర్ల, ప్రభాతవార్త :** ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో నిత్యం కాల్పుల మోతతో దద్దరిల్లుతోంది. దండకారణ్యంలో పీడియా ప్రాంతం మావోయిస్టులకు పెట్టినకోట వంటింది. ఛత్తీస్‌గఢ్‌లోకి మావోయిస్టులు ఆరంగ్రేటం చేసిన దగ్గర నుంచి ఈ ప్రాంతానికి పోలీసు బలగాలు వెళ్లిన దాఖలాలు లేవు. ఈ ప్రాంతంలోని అంత తేలికగా ఎవరూ వెళ్ళడానికి సాహసించరు. ఎవరైనా ఈ ప్రాంతానికి వెళ్ళాలంటే మావోయిస్టుల పర్మిషన్ తప్పనిసరి. అటువంటి శత్రుదర్భేరిమైన ఈ ప్రాంతానికి భద్రతా బలగాలు చొచ్చుకు వచ్చాయి. బీజాపూర్, దంతెవాడ, సుకుమా, సరిహద్దు ప్రాంతమే పిడియా పూర్తి దండకారణ్యం ఎత్తున గుట్టలు కలిగి ఉంటుంది. ఈ అటవీ ప్రాంతం మావోయిస్టుల షెల్టర్ జోన్ చెప్పుకుంటారు. మావోయిస్టుల అణచివేతే లక్ష్యంగా పనిచేస్తున్న బీజేపీ ప్రభుత్వం పోలీసు ఉన్నతాధికారులు మావోల షెల్టర్ జోన్‌లపై కన్నేసారు. ఈ క్రమంలో వారి ప్రాంతాలను ముందుగా గుర్తించి ఒక్కక్క ప్రాంతంపై దాడులు చేస్తున్నారు. అందులో బాగంగా శనివారం బీజాపూర్ దంతెవాడ సుకుమా జిల్లా డీఆర్జీ జవాన్లు బస్తర్ ఫైటర్స్ సీఆర్‌పీఎఫ్ ఉమ్మడి బలగాలు పిడియా ప్రాంతాన్ని చుట్టుముట్టాయి.

భద్రతా బలగాల రాకను ముందుగా గమనించిన మావోయిస్టులు కాల్పులు జరిపారు. మావోయిస్టులు కాల్పులు జరపడంతో విధిగా భద్రత బలగాలు సైతం ఎదురుకాల్పులు జరిపారు. ఇరువురి కొంత సేపు పరస్పర కాల్పులు జరిగాయి. కాల్పుల అనంతరం ఆ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకుని శోధించగా ఇద్దరు మావోయిస్టు మృతదేహాలను గుర్తించి వాటిని తరలించే ప్రక్రియలో ముందుకు సాగుతుండగా భద్రతా బలగాల రాకను గుర్తించిన మావోయిస్టులు ఐఈడీ బాంబ్‌ను పేల్చారు.

ఈ ఘటనలో బస్తర్ ఫైటర్స్‌కు చెందిన ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. జవాన్లకు గాయాలు అవ్వడంతో హుటాహుటిన పోలీసు ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. దీంతో హుటాహుటిన ఆ ప్రాంతానికి హెలికాఫ్ట్ పంపించారు. గాయపడిన వారు దంతెవాడ జిల్లాకు చెందిన వారని, ఆ జిల్లా ఎస్పీ గౌరవ్‌రాయ్ తెలిపారు. జవాన్లను చికిత్స నిమిత్తం హెలికాఫ్టర్ సాయంతో రాయ్‌పూర్ తరలించారు. మూడు జిల్లాల ఎస్పీలు జితేంద్రకుమార్‌యాదవ్, కిరణ్‌చవాన్ గౌరవ్‌రాయ్ ఎదురుకాల్పుల విషయాన్ని ధృవీకరించారు.

## పార్లమెంటు ఎన్నికలపై బిజెపి ఫోకస్

### నేడు పార్టీ కార్యాలయంలో సమావేశం

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** రానున్న లోకసభ ఎన్నికలలో రాష్ట్రంలో అత్యధిక సీట్లు గెలుచుకునేందుకు బిజెపి నేతలు దృష్టి సారించారు. అందుకు అనుగుణంగా నేతలు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. పార్లమెంటు ఎన్నికలలో అనుసరించాల్సి న వ్యూహం, ఇతర అంశాలపై బిజెపి నేతలు ఆదివారం సమావేశం అవుతున్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి ఎంపిలు డా.లక్ష్మణ్, బండి సంజయ్, రాష్ట్ర ఇంచార్జిలు సునిల్ బన్సాల్, తరుణ్‌చుగ్‌తో పాటు బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణలు పాల్గొన నున్నారు. ఈ సమావేశంలో రాబోయే ఎన్నికలలో దృష్టిలో ఉంచుకుని కార్యక్రమాలను రూపొందించడం, కాంగ్రెస్ పార్టీ శాసనసభ ఎన్నికల్లో హామీలిచ్చి ప్రజలను మోసం చేసిన విధానాన్ని హామీలను నెరవేర్చే విధంగా రాష్ట్ర పార్టీ చర్చించి కార్యక్రమాలను రూపొందిం చనున్నారు.

## ఉల్లి ఎగుమతులపై నిషేధం నిరవధిక పొడిగింపు

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** భారత్ నుండి ఉల్లి ఎగుమతుల నిషేధాన్ని కేంద్ర ప్రభుత్వం నిరవధికంగా పొడిగించింది. గతంలో దేశ వ్యాప్తంగా ఉల్లి లభ్యతను పెంచడానికి, ధరల కట్టడికి ఎగుమతులపై ఈ నెలాఖరు వరకూ నిషేధాన్ని విధించింది. ఈ గడువు మరో వారం రోజుల్లో ముగియనున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం శనివారం అధికారిక నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ నెల 31వ తేదీ తర్వాత కూడా ఉల్లి ఎగుమతులపై నిషేధం కొనసాగుతుందని ఈ నోటిఫికేషన్‌లో పేర్కొంది. విదేశీ వాణిజ్య విధానాన్ని రూపొందించి వాటిని అమలు పరిచే డైరక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ తదుపరి ఉత్తర్వులు వచ్చేంత వరకూ ఇది అమల్లో ఉంటుందని స్పష్టం చేసింది. కాగా ఉల్లి పంట దిగుబడి తక్కువగా ఉండటం వల్ల కొరత ఏర్పడి దాని ధర అమాంతం పెరగడంతో 2023 డిసెంబరు నెలలో ఉల్లి ఎగుమతులపై కేంద్రం నిషేధం విధించింది. ప్రస్తుతం దేశంలో ధరలు అందుబాటులో ఉన్నాయి. ఉల్లి నిల్వలు అధికంగా ఉన్నప్పటితో పోలిస్తే ధరలు సగానికి పైగా తగ్గాయి. దీంతో వ్యాపారులు ఉల్లి ఎగుమతులపై నిషేధాన్ని ఎత్తివేస్తుందని అంచనా వేయగా, తాజాగా దాన్ని నిరవధికంగా పొడిగిస్తూ నిర్ణయించడం విశేషం.

# విద్యుత్ శాఖలో కారుణ్య నియామకాలపై నిషేధం ఎత్తివేత

### కీలక నిర్ణయం తీసుకున్న రాష్ట్ర సర్కార్

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యుత్ సంస్థల్లో కారుణ్య నియామకాలపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తూ రాష్ట్ర సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. విధి నిర్వహణలో ఉంటూ చనిపోయిన వారి పిల్లలకు కారుణ్య నిమాకాలు ఇచ్చే అవకాశాన్ని పునరుద్ధరించింది. ఈ మేరకు దీనికి సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం శనివారం ఆదేశాలు జారీ చేసింది. విద్యుత్ శాఖలో కారుణ్య నియామకాలకు బ్రేక్ వేస్తూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఇందుకు అనుగుణంగా గత ప్రభుత్వం 2020 మార్చి 4వ తేదీన జరిగిన 42వ బోర్డు సమావేశంలో నిర్ణయం తీసుకుంది. అందుకు అనుగుణంగా 2020 ఏప్రిల్ నెల 29వ తేదీన కారుణ్య నియామకాల విధానాన్ని నిలుపుదల చేసినట్లు జీవోను విడుదల చేసింది. అయితే దీన్ని తీవ్రంగా వ్యతిరేకించిన ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ శాఖలో కారుణ్య నియామకాలకు వెసులుబాటు కల్పిస్తూ తాజాగా ఈ ఉత్తర్వులను ఇచ్చింది. అంతేకాకుండా కారుణ్య నియామకాల కోసం వచ్చిన దరఖాస్తులను గత ప్రభుత్వం హయంలో వాటిని తిరస్కరించింది. ఇప్పుడు ఆ దరఖా స్తులను కూడా పరిణలోకి తీసుకోవాలని, అందుకు అను గుణంగా ఏకీకృత పాలసీని రూపొందించాలని విద్యుత్ శాఖ పరిధిలోని అన్ని కార్పొరేట్ కార్యాలయాలకు సూచిం చింది. గతంలో కారుణ్య నియామకాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి మళ్లీ అప్లై చేసుకునేందుకు వీలుగా ప్రొఫార్మాను వారికి అందుబాటులోకి తేవాలని పేర్కొంది.

# పదేళ్ల మోడీ పాలనలో దేశం ఎంతో అభివృద్ధి

### మల్కాజ్‌గిరి బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్



వివేకానంద్‌నగర్‌లో బిజెపి కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మల్కాజ్‌గిరి బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), మార్చి 23, ప్రభాతవార్త:** దేశ ప్రధాని నరేంద్రమోడీ చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి చేరేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని మల్కాజ్‌గిరి బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. శనివారం అల్లాపూర్ డివిజన్ పరిధిలోని వివేకానంద్ కాలనీలో ఒబిసి మోర్చా కార్యదర్శి పులిగోళ్ల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వ హించిన కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. గతంలో ఎక్కడ చూసినా అల్లర్లు ఉండేవని మోడీ ప్రభుత్వం 10 సంవత్సరాలపాటు శాంతియుతంగా ఉందన్నారు. భారత దేశం ఆర్థికంగా ప్రపంచ దేశాలతో పోల్చుకుంటూ ఎంతో మెరుగుగా ముందుకు వెళ్తుందన్నారు. విదేశాల్లో వైద్యు లను, ఇంజినీర్లను అందించిన ఘనత భారత దేశానికే దక్కుతుందని పేర్కొన్నారు. కరోనా సమయంలో వ్యాక్సి న్‌ను తయారు చేసి ప్రపంచ దేశాలకు సరఫరా చేయటం జరిగిందని గుర్తు చేశారు. ప్రతి బీజేపీ కార్యకర్త రాబోయే రోజుల్లో తనవంతు కష్టపడి గెలుపునకు కృషి చేయాలన్నారు. సమావేశానికి ముందు కాలనీలోని శ్రీ భూనీల సమేత వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. డివిజన్ పరిధిలోని లక్ష్మీనగర్‌లో నార్లపురం శ్రీనివాస్‌తోపాటు పెద్దఎత్తున యువత ఈటల రాజేందర్ సమక్షంలో బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు బొడిగె శోభ, కార్పొరేటర్ కోడిచర్ల మహేందర్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు వడ్డెపల్లి రాజేశ్వర్‌రావు, కంటెస్టెడ్ కార్పొరేటర్ పులిగోళ్ల లక్ష్మీయాదవ్, డివిజన్ బీజేపీ అధ్యక్షులు విజయ్‌కుమార్, బొంతు హరికృష్ణ, రామకృష్ణ(టిల్లు), సుదర్శన్ ముదిరాజు, చల్లయ్య, సాయి,భూషన్‌రావు, సైదయ్య, కృష్ణమరాజు, వెంకట్‌రెడ్డి, కృష్ణశర్మ, శివ యాదవ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగోరోజు ఎస్ఎస్‌సి పరీక్షల్లో ఆరుగురు సస్పెన్షన్

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరుగుతున్న 10వ తరగతి పరీక్షల్లో భాగంగా నాలుగో రోజు ఇద్దరు చీఫ్ సూపరింటెండెంట్స్‌ను పరీక్షల విధుల నుంచి తొలగించారు. మరో ముగ్గురు ఇన్విజిలేటర్లను కూడా పరీక్షల విధుల నుంచి తప్పించినట్టు ప్రభుత్వ పరీక్షల డైరక్టర్ ఏ కృష్ణారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నాలుగో రోజు జరిగిన గణితం పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎస్‌సీ పరీక్షలు 2676 కేంద్రాల్లో కొనసాగుతున్నాయి. నాలుగో రోజైన శనివారం పరీక్షలకు 99.67 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్షలకు 4,95,293 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 4,93,652 మంది హాజరయ్యారు. మరో 1641 మంది పరీక్షలకు హాజరు కాలేదు. ప్రైవేటు విద్యార్థులు 6069 నమోదు కాగా వారిలో 5301 మంది పరీక్షలకు హాజరు కాగా.. 768 మంది గైర్హాజరయ్యారు. రంగారెడ్డి జిల్లా లో ఒక సీఎస్, ఇద్దరు డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్స్‌ను, ఒక కస్టోడి యన్‌ను విధుల నుంచి తొలగించారు. అలాగే హైదరాబాద్ జిల్లాలో ఒక సీఎస్‌ని, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్‌ను పరీక్షల విధుల నుంచి తొలగించారు.



మద్యం సీసాలను అక్రమంగా తరలిస్తూ పట్టుబడిన వ్యాపారి

## హోలీ రోజున అక్రమ మద్యం అమ్మకాలకు పథకం

### టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన వ్యాపారి

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** హోలీ పండగ రోజున మద్యం బాటిళ్లను అధిక ధరలకు విక్రయించేందుకు పెద్దఎత్తున ముందుగానే భారీగా మద్యం బాటిళ్లను కొను గోలుచేసిన ఓ వ్యాపారి కారులో వాటిని ఇంటికి తరలిస్తూ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు దొరికిపోయాడు. సదరు వ్యాపారి వద్ద నుంచి రెండున్నర లక్షల రూపాయల విలువైన మద్యం సీసాలను జప్తు చేశారు. వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రశ్మీ పెరుమాళ్ శనివారం మీడియాకు వెల్లడించారు. బషీర్‌బాగ్‌లోని ఫూల్‌బాగ్‌కు చెందిన కిరణ్‌కుమార్ (35) పళ్ల వ్యాపారి. సోమవారం హోలీ పండగ రోజున మద్యం దుకాణాలను మూసి వేస్తారు. ఈ నేపథ్యంలో కిరణ్‌కుమార్ లక్‌డికాపూల్‌లోని మమూరీ వైన్స్ అనే మద్యం దుకాణం నుంచి 432 బీర్ బాటిళ్లు (పలు రకాల బ్రాండ్లు), 179 మద్యం బాటిళ్లను (క్వార్టర్ బాటిళ్లు) శనివారం కొన్నాడు. అనంతరం వీటిని కారులో వుంచి తన ఇంటికి తరలించసాగాడు. ఈ క్రమంలో ఇక్బాల్‌మినార్ చౌరస్తా వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు ఇతడి వాహనం కంటబడింది. పోలీసులను చూడగానే కిరణ్‌కుమార్ కారును వేగంగా తీసుకువెళ్లేందుకు యత్నించగా పోలీసులు వెంటాడి పట్టుకున్నారు. అనంతరం ఆ వాహనాన్ని తనిఖీ చేయగా అక్రమం గా తరలిస్తున్న మద్యం బాటిళ్లు కనిపించాయి. అయితే వీటిని తాను సక్రమంగానే కొన్నానని, హోలీ రోజున అధిక ధరలకు అమ్మాలని అనుకున్నానని తెలిపాడు. నిందితుడిని అరెస్టుచేసి మద్యం బాటిళ్లను జప్తు చేసిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు తదుపరి విచారణ నిమిత్తం సైఫాబాద్ పోలీసులకు అప్పగించారు.

# తెలంగాణలో బక్కచిక్కుతున్న బాల్యం

### 17.74 శాతం పిల్లల్లో పౌష్టికాహార లోపం

### దృష్టి సారించని మహిళా, శిశు సంక్షేమ అధికారులు

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** తెలంగాణలో పౌష్టికాహార లోపంతో పిల్లలు బక్కచిక్కిపోతున్నారు. చిన్నా రులకు బలవర్ధకమైన ఆహారం అందక వారంతా బలహీ నంగా తయారవుతున్నారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర వ్యాప్తంగా 17.74 శాతం మంది పిల్లల్లో పౌష్టికాహార లోపం ఉన్నట్లు తేలింది. అంగన్వాడీ కేంద్రాల్లో నమోదైన 5 ఏళ్ల లోపు చిన్నారుల అభివృద్ధి సూచీలను పరిశీలిస్తే దిగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల 18.93 లక్షల మంది చిన్నారుల బరువు, ఎత్తు వివరాలను నమోదు చేసినప్పుడు దాదాపు 17.74 శాతం మంది తక్కువ బరువుతో బలహీనంగా, సన్నగా ఉన్నట్లు వెల్లడైంది. వీరిలో 3.89 శాతం మంది అంటే సుమారు 74 వేల మంది అత్యంత బలహీనంగా ఉన్నారని, వెంటనే వీరికి అదనపు పోషకాహారం అవస రమని తేలింది. వీరిలోనూ మూడేళ్ల లోపు చిన్నారులు ఎక్కువ ఉన్నట్లు గుర్తించారు. రాష్ట్రంలోని ములుగు, కొత్త గూడెం, మెదక్, వికారాబాద్, నారాయణ్‌పేట్, ఆసిఫా బాద్, మహబూబాబాద్ జిల్లాలోని చిన్నారుల్లో ఎక్కువగా పౌష్టికాహార సమస్య ఉన్నట్లు వెలుగుచూసింది. కాగా పిల్లలు, బాలింతలు, గర్భిణీ స్త్రీలలో పోషికాహార లోపాన్ని నివారించేందుకు కృషి చేయాల్సి న మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు అవేమీ తమకు పట్టనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహార లోపాన్ని నివారించేందుకు అవసరమైన బలవర్ధ ఆహారం ఇచ్చేందుకు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు చెబుతున్నా దీన్ని అధికమించలేకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటో సంబంధిత అధికారులకే తెలియాలి.



సమావేశంలో మాట్లాడుతున్న చెన్నయ్య, బూర్గుల వెంకటేశ్వర్లు తదితరులు

## కాంగ్రెస్ పార్టీతోనే దళిత, బహుజనులకు న్యాయం

### మంద కృష్ణ బిజెపికి మద్దతిచ్చి కాంగ్రెస్‌ను సీట్లు అడగటం తగదు

### మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** కాంగ్రెస్‌పార్టీతోనే దళితబహుజనులకు న్యాయం జరుగుతందని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య అన్నారు. ఈమేరకు శనివారం బంజారాహిల్స్‌లోని సంఘం జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పెద్దపల్లి, నాగర్ కర్నూల్ ఎంపి స్థానాలను మాలలకు కేటాయించినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మాలలు మొదటినుంచి కాంగ్రెస్‌పార్టీ వెన్నంటే ఉన్నారని ఈనేపథ్యంలో దళిత గిరిజన బలహీనవర్గాలకు వారికి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి అబివృద్ధి చేయాలని ఆపార్టీ భావిస్తుందన్నారు. ఈపార్లమెంట్ ఎన్నికల్లో మూడు ఎస్సీ రిజర్వ్‌డు స్థానాలు ఉంటే బిఆర్ఎస్, బిజెపిలు మాలలకు ఒక్కసీటు కేటాయించలేదని కేవలం కాంగ్రెస్ పార్టీ ఇద్దరికి అవకాశం ఇచ్చిందన్నారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ బిజెపికి మద్దతిస్తూ కాంగ్రెస్ పార్టీని సీట్లు అడగటం హస్యాస్పదం అన్నారు. అలాగే వెంకటస్వామి, మల్లు రవి కుటుంబాల మీద విమర్శలు చేయ డాన్ని ఖండిస్తున్నామన్నారు. ఈసమావేశంలో మాల ప్రజా సంఘాల జేఏసీ వర్కింగ్ చైర్మన్లు బూరు గుల వెంకటేశ్వర్లు, గోపూజ రమేష్, మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు తాలూక రాజేష్, గ్రేటర్ అధ్యక్షులు బండ్ల శ్రీనివాస్, గోకుల కళ్యాణ్, ఆదర్శ మోర్య, గడవల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ రంగస్థల దినోత్సవాల్లో రసరంజని నాటకోత్సవాలు

**డా. కె.వి.రమణాచారి**

**హైదరాబాద్ (నాంపల్లి), మార్చి 23, ప్రభాతవార్త :** ప్రపంచ రంగస్థల దినోత్స వం, రసరంజని 31వ వార్షికోత్స వ వేడుకలను పురస్కరించుకొని మూడురోజులపాటు ప్రతీ రోజూ రాత్రి 6.30గంటల నుండి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో రసరంజని నాటకోత్స వాలను వైభవంగా నిర్వహించనున్నట్లు ఐఎఎస్ విశ్రాంత అధికారి, రసరంజని అధ్యక్షులు డా. కె.వి.రమణాచారి రెడ్‌హిల్స్‌లోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగిస్తూ తెలిపారు. రసరంజని నాటక సంస్థ తెలుగు నాటకరంగాన్ని పదిలపరిచి ప్రోత్స హిస్తూ రాబోయేతరాలకు అందిం చాలన్న లక్ష్యంతో రంగస్థల ప్రముఖులు గరిమెళ్ళ రామమూర్తి, ఆచార్య మొదలి నాగభూషణశర్మ, జె.వి.సోమయాజులు, చాట్ల శ్రీరాములు, దుగ్గిరాల సోమేశ్వం రావు తదితర మహోన్నతులచే 1993 మార్చి 8న ప్రారంభించి గత మూడు దశాబ్దాలుగా నాటకరంగ అభ్యున్నతికి కృషిచేస్తోందన్నారు. ఈ సందర్భంగా రమణాచారి సంస్థ కార్యదర్శి ముట్నూరి కామేశ్వరరావు, కె.నటరాజ్, మోహన్ సేనాపతి, అరుణకుమార్, వి.రాధాకృష్ణ తదితరులతో కలిసి ఈ నెల 25నుండి 27వరకు జరిగే రసరంజని నాటకోత్స వాల బ్రోచర్-ఆహ్వానపత్రికను ఆవిష్కరించి వివరాలను తెలిపారు. 25 సోమవారం తెలంగాణ రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని నాటకోత్స వాలను లాంఛనంగా ప్రారంభిస్తారని, అనంతరం అభ్యుదయ నటసమాఖ్య హైదరాబాద్ సమర్పణలో అపరాధ పరిశోధక నాటకం నివురు; 26 మంగళవారం రసరంజని హైదరాబాద్ వారిచే పాండవోద్యోగమ్ శ్రీకృష్ణరాయబారం పద్యనాటకం-డిపిటల్ ప్లే; 27 బుధవారం రసరంజని హైదరాబాద్ వారిచే నచికేత నాటకం ప్రదర్శింపబడతాయని పేర్కొన్నారు. ప్రతియేడూ సంస్థ వార్షికోత్స వంలో 25వేల నగదు బహుమతితో అందించే యువరంగస్థల పురస్కారం వచ్చే సంవత్స రం నుంచి అభ్యర్థి వయస్సు ను 40ఏళ్లకుపెంచి ఎంపికచేస్తామని, 2024, 2025 సంవత్స రాలకు యువపురస్కారం అందిస్తామని డా. కె.వి.రమణాచారి విన్నవించారు.



నాటకోత్స వ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న రమణాచారి, కామేశ్వరరావు, నటరాజ్, మోహన్‌సేనాపతి తదితరులు

## ఏప్రిల్ 1 నుండి యాసంగి ధాన్యం కొనుగోళ్లు

### రైతుల నుండి 75.2 లక్షల టన్నుల సేకరణ లక్ష్యం

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** ప్రస్తుత యాసంగి మార్కెటింగ్ సీజనుకు సంబంధించి ఏప్రిల్ 1వ తేదీ నుండి తెలంగాణలో రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోళ్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ యాసంగి సీజనులో 75.2 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాలని అధికారులను ఆదేశించింది. రాష్ట్ర వ్యాప్తంగా యాసంగి పంట సీజనులో 66.06 లక్షల ఎకరాల్లో వరి సాగైంది. తద్వారా 1 కోటి 20 లక్షల 91 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అవుతుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఇందులో మిల్లర్లు, ప్రైవేటు వ్యాపారులు కొనుగోలు చేయగా పోను మరి కొంత తమ అవసరాల కోసం రైతులు ఉంచుకోగా, మిగిలిన సగం ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తాయని అధికారులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే 75.2 లక్షల టన్నులను కొనుగోలు చేసేందుకు లక్ష్యాలను నిర్ధా రించుకున్నారు. కాగా గత యాసంగి మార్కెటింగ్ సీజనులో రాష్ట్రం మొత్తం మీద ప్రభుత్వం 68.84 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసింది.

## కల్లు సొసైటీలపై పోలీసుల దౌర్జన్యాలను ఆపాలి

### రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్‌రావుగౌడ్

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగర పరిధిలోని కల్లుసొసైటీలపై పోలీసుల దౌర్జన్యాలను తక్షణమే ఆపాలని తెలంగాణ గౌడసంఘం ప్రభుత్వాన్ని కోరింది. ఈమేరకు శనివారం బేగంపేట్‌లోని పర్యాటక భవన్‌లో సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణ్‌రావుగౌడ్ అధ్యక్షతన అత్యవసర సమావేశం నిర్వహించింది. దీనికి రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి అధ్యక్ష కార్యదర్శులు హాజరయ్యారు. ఈసందర్భంగా లక్ష్మణ్‌రావుగౌడ్ మాట్లాడుతూ గౌడకులస్తుల కులవృత్తి అయిన కల్లుగీతవృత్తిపై లిక్కర్‌మాఫియాతో కుమ్మకైన కొందరు అధికారులు తీవ్రంగా వేధింపులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగాలు రాక ఇతర అవకాశాలు లేక కులవృత్తిపై ఆధారపడ్డ గౌడ సామాజికవర్గం పట్ల కక్ష సాధింపు చర్యలు ఏమిటని ప్రశ్నించారు.

## పెంచిన టెట్ ఫీజును తగ్గించాలి

### రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్న నిరుద్యోగులు

### మే 20 నుంచి జూన్ 3 వరకు ఆన్‌లైన్‌లో పరీక్షలు

### సిఎం రేవంత్‌కు లేఖ రాసిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)-2024కి సంబంధించిన సమగ్ర నోటిఫికేషన్‌ను విద్యాశాఖ శుక్రవారం రాత్రి విడుదల చేసిన సంగతి తెలిసిందే. పరీక్ష ఫీజును గతం కంటే భారీగా పెంచింది. గతంలో ఒక్కో పేపర్‌కి రూ.200 ఉండగా.. రెండు పేర్లు రాస్తే రూ.400 ఫీజు ఉండేది. అదే 2023లో జరిగిన టెట్‌కి ఎన్ని పేపర్లు రాసినా రూ.300 ఫీజు మాత్రమే ఉండేది. కాగా ఇప్పుడు ఏకంగా ఈ ఫీజును ఒక్క పేపర్‌కు రూ.1000కి పెంచారు. రెండు పేపర్లు రాస్తే రూ.2వేలు చెల్లించాలని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. దీంతో రాష్ట్రంలోని నిరుద్యోగులు రోడ్డెక్కి ఆందోళనకు దిగారు. పెంచిన ఫీజులను తగ్గించాలని డిమాండ్ చేస్తున్నారు. పరీక్షను ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్నందున ఎక్కువ ఖర్చు అవుతుందన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఫీజును పెంచినట్టు తెలు స్తోంది. టెట్ పరీక్షకి సంబంధించిన సమగ్ర నోటిఫికేషన్‌ను జారీ చేశారు. ఇన్ సర్వీసర్ ఉపాధ్యా యులు కూడా టెట్ పరీక్ష రాసుకోవడానికి అర్హులని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. పరీక్షను మే 20 నుంచి జూన్ 3వ తేది వరకూ కంప్యూటర్ బేస్డ్ పద్ధతిలో నిర్వహించనున్నారు. దరఖాస్తులను ఈ నెల 27 నుంచి నుంచి ఏప్రిల్ 10 వరకు ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. టెట్ దరఖాస్తు ఫీజును తగ్గించాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శనివారం లేఖ రాశారు. గతంలో ఒక్కో పేపర్‌కి రూ.200 ఉండగా.. రెండు పేర్లు రాస్తే రూ.300 ఫీజు ఉండేదని లేఖలో పేర్కొన్నారు. ఇప్పుడు ఈ ఫీజును ఒక్క పేపం కు రూ.1000కి పెంచారని.. రెండు పేపర్లు రాస్తే రూ.2వేలు చెల్లించాలని నోటిఫికేషన్‌లో పేర్కొన్నా రని దీంతో టెట్ కోసం దరఖాస్తు చేసుకునే 7లక్షల మంది నిరుద్యోగులకు ఆర్థిక భారం కానుందన్నారు.

# 'రేవంత్‌రెడ్డి..! నీ స్థాయిని నీవే తగ్గించుకుంటున్నావ్'

### మావైపు చూడండి సిఎం సారూ : విహెచ్ ఆవేదన

**హైదరాబాద్, మార్చి 23,ప్రభాతవార్త:** 'రేవంత్ రెడ్డి..! బిఆర్ఎస్ నేతల ఇళ్లకు వెళ్లి నీ స్థాయిని నీవే తగ్గించుకుంటున్నావ్, బిఆర్ఎస్ నాయకుల ఆగడాలు చూసి కాంగ్రెస్‌ను తెలంగాణ ప్రజలు గెలిపించుకంటే ఇప్పుడు అలాంటి దోపిడీ దారులను భూకబ్జా దారులను ఎలా పార్టీలోకి తీసుకుంటావని పిసిసి మాజీ అధ్యక్షుడు, మాజీ రాజ్యసభ సభ్యుడు వి.హనుమంతరావు మండిపడ్డారు. శనివారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ బిఆర్ఎస్ నేతలను, కార్యకర్తలను కాంగ్రెస్‌పార్టీలోకి తీసుకొని పదేళ్లు బిఆర్ఎస్ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు అన్యాయం, అవమానం చేయడం తగదని తీవ్రఅసహనం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి ఇలాంటి నాయకుల ఇంటికి వెళ్లి మరీ ఆహ్వానించడం ఆయన స్థాయికి కూడా తగదని అభిప్రాయపడ్డారు. బిఆర్ఎస్ హాయంలో అక్రమంగా డబ్బులు సంపాదించి ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలో ఉందని చెప్పి గాంధీభవన్‌వైపు వస్తున్నారని ప్రజల్లో బలంలేని ఈ నేతలు ఏదీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తే అటువైపు పోతారని ఇలాంటి వాళ్లను ప్రోత్స హించి అసలైనా కాంగ్రెసు గాంధేయ వాదులను తిరస్కరించకండని ఆయన విజ్ఞప్తి చేశారు. గతంలో ఇదే నాయకులు కాంగ్రెస్ కేడర్‌పై దాడులు చేశారని, పోలీసు కేసులు పెట్టారని ఇప్పటికి తప్పుడు కేసులకు కోర్టుల చుట్టుతిరగాల్సి వస్తుందని ఆయన తెలిపారు. మా కాంగ్రెస్‌వాళ్లపైన వున్న కేసులు తీసేయండి ఎన్నిరోజులు కోర్టుల చుట్టూ తిరుగాలి అని ఆయన ప్రశ్నించారు. జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే ఆవేదన కలుగుతున్నది. బిఆర్ఎస్ పీడ పోయిందన్న సిఎం ఇప్పుడు వాళ్లు కాంగ్రెస్‌లోకి చేరుతుంటే ఏం మాట్లాడతలేదు మేం కలిసి చెప్పుదామంటే టైమ్ ఇస్తలేరు అని వి.హను మంతరావు కీలక వ్యాఖ్య చేశారు. 'మేము గత పదేళ్లలో ఏం ఎక్కడికి వెళ్లి మా కాంగ్రెసోళ్లపై బిఆర్ఎస్ ప్రభుత్వంలో వాళ్లు కేసులు పెట్టారు. అలాంటి వాళ్లను పార్టీలో చేర్చుకోవడం తగదని ముఖ్యమంత్రికి విన్నవించాలని చూసాను. జర మా వైపు చూడండి, రేవంత్‌రెడ్డి పెద్ద లీడర్ అయిండు.. నాలుగేళ్లలో ముఖ్యమంత్రి అయింది ఒక్కడివే అని చరిత్ర గుర్తుచేశారు. ఇరవై యేళ్లన్నా ముఖ్యమంత్రి కాలేదు. పార్టీని బలోపేతం చేసి అసెంబ్లీ ఎన్నికలలో గెలిపించావు' అని రేవంత్‌పై ప్రశంసల జల్లు కూడా కురిపించారు. బిఆర్ఎస్ నాయకుల రాకతో కార్యకర్తలు బాధపడుతు న్నారని, అది ముఖ్యమంత్రి గమనించాలని హనుమంతరావు విన్నవించుకున్నారు. భువనగిరి సీటు రాజగోపాల్‌రెడ్డి సతీమణికి కావాలని కోరుకుంటున్నారు కానీ బిసి బిడ్డకు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారని అలా ఉండాలని కోరా రు.'బయట పైసలు సంపదించినోళ్లు మన దాంట్లోకి వస్తున్నారు.. ఎందుకో అర్థం చేసుకో వా లని కోరారు. ఒక్కసైడ్ మాత్రమే వినకు రెండో సైడ్ కూడా విను సిఎం' అని ఆయన హితవు చెప్పారు. అందరికి న్యాయం జరగాలని చెప్పారు. నేను మీకు వ్యతిరేకం కాదు ఎవరికి అన్యాయం జరగొద్దనేది నా ఆవేదన అని విహెచ్ అన్నారు.




శనివారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతున్న విహెచ్

24-3pg10exHMNWJQE.qxd:24-3pg10exHMNWJQE.qxd 01/01/01 7:52 AM Page 1






# ఐపిఎల్‌లో కోహ్లీ ఖాతాలో మరో సూపర్ రికార్డు

## 12 వేల పరుగులతో 6వ స్థానంలో స్టార్ బ్యాటర్

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2024 సీజన్ 17లో భాగంగా జరిగిన తొలి మ్యాచ్‌లో రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ టీ 20 కెరీర్‌లో మరో ఘనత సాధించారు. తన కెరీర్‌లో 12,000 పరుగుల మైలురాయిని అందుకున్నాడు. 360 ఇన్నింగ్స్‌లో 41.21 యావరేజ్, 133.42 స్ట్రైక్‌రేట్‌తో ఈ మార్క్‌ను అందుకున్నాడు. వేగంగా ఈ మైలు రాయిని అందుకున్న రెండో బ్యాటర్‌గా నిలిచాడు. అంతకుముందుకు క్రిస్ గేల్ 343 ఇన్నింగ్స్‌లో ఈ ఫీట్‌ను అందుకుని ఈ జాబితాలో ముందు నిలిచాడు. ఆ తర్వాతి స్థానాల్లో 13,360 పరుగులతో పాక్ షోయబ్ మాలిక్ 12,900 పరుగులతో విండీస్ పోలార్డ్, 12,319 పరుగులతో ఇంగ్లాండ్ ప్లేయర్ అలెక్స్ హేల్స్, 12,065 పరుగులతో ఆస్ట్రేలియా స్టార్ ఓపెనరల్ డేవిడ్ వార్నర్ ఉన్నారు. ఇప్పుడు ఈ జాబితాలో కోహ్లీ చేరాడు. కోహ్లీ చేసిన మొత్తం 12 వేల పరుగుల్లో 4,037 పరుగులు టీమ్ ఇండియా తరపునవి కాగా, రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు తరపున 7,693 పరుగులు, ఇతర టోర్నీల్లో మరో 270 పరుగులు సాధించాడు. ఇక టీమ్ ఇండియా ఆటగాళ్లలో రోహిత్ శర్మ 11,156 పరుగులు చేసి కోహ్లీకి దగ్గరగా ఉన్నాడు. కోహ్లీ టీ 20 కెరీర్‌లో 8 టీ 20 సెంచరీలు ఉన్నాయి. అందులో ఏడు ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లోనే సాధించాడు. మొత్తంగా టీ 20ల్లో అత్యధిక పరుగులు సాధించిన జాబితాలో ఆరో స్థానంలో నిలిచాడు. క్రిస్ గేల్ 14,562 పరుగులతో అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. కాగా గత కొద్ది రోజులుగా కోహ్లీ మ్యాచ్‌లకు దూరంగా ఉన్నాడు. కొడుకు పుట్టడంతో రెండు నెలలు ఆటకు అందుబాటులో లేదు. ఈ శుక్రవారమే ఐపీఎల్ 2024 తొలి మ్యాచ్‌కు మైదానంలోకి అడుగుపెట్టాడు. కానీ తన తొలి మ్యాచ్‌లో అంత మంచి ప్రదర్శన చేయలేదనే చెప్పాలి. సాధారణంగా ఫస్ట్ బాల్ నుండే దూకుడు ప్రదర్శన చేసి పరుగులు చేసే కోహ్లీ చెన్నైతో జరిగిన మ్యాచ్‌లో ఆచితూచి బ్యాటింగ్ చేశాడు. ఇన్నింగ్స్ మొదటి బంతికి సింగిల్ తీసిన అతడు నాలుగో ఓవర్ ఫస్ట్ బాల్‌కు కానీ మళ్లీ బ్యాటింగ్‌కు రాలేదు. ఈ లోగా డుప్లెసిస్ 30 పరుగులు సాధించాడు. ఐదో ఓవర్లో డుప్లెసిస్ 35 పరుగుల వద్ద ఔట్ అవ్వగా అప్పటికీ కోహ్లీ 3 పరుగులే చేశాడు. ఆ తర్వాత కూడా నెమ్మదిగానే ఆడాడు. బంతిని మిడిల్ చేయడంలోనూ కాస్త ఇబ్బందిని ఎదుర్కొన్నాడు. చివరకు ముస్తాఫీజుర్ బౌలింగ్‌లో రచిన్‌కు క్యాచ్ ఇచ్చి ఔట్ అయ్యాడు.

# ఐపిఎల్ బరిలో హయ్యెస్ట్ ప్లేయర్

## ఒక్కో బంతికి రూ.7 లక్షల పైగా రేటు

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024 (ఐపీఎల్) 17వ సీజను ప్రారంభమైంది. వేలంలో అత్యధిక ధర పలికిన ఆటగాళ్ల ప్రదర్శనలపై ఆశలు పెంచుకున్న అభిమానుల్లో అంచనాలు భారీగా పెరిగిపోతున్నాయి. ఇందులో ఒక్కడై ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత ఖరీదైన ఆటగాడిగా ఉన్న స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ పర్ఫార్మెన్స్ కోసం కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) టీమ్ తోపాటు, అభిమానులు తదితరులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఐపీఎల్ 17వ సీజన్‌కు ముందు 2023 చివరల్లో మినీ వేలం నిర్వహించారు. ఈ వేలంలో ఆస్ట్రేలియా ఆటగాళ్లు మిచెల్ స్టార్క్, కమిన్స్ అత్యధిక ధరకు అమ్ముడయ్యారు. అందులో పేసర్ మిచెల్ స్టార్క్ కోసం కోల్‌కతా నైట్ రైడర్స్ ఏకంగా 24.75 కోట్ల రూపాయలు వెచ్చించి వేలంలో పాడుకుంది. ఇది ఐపీఎల్ హిస్టరీలో అత్యధిక ధర కావడం విశేషం. ఈ క్రమంలో



స్టార్క్ వేసే ఒక్కో బంతి విలువ దాదాపు 7.35 లక్షల రూపాయలుగా ఉంటుందని అంచనా. ఐపీఎల్‌లో ఏ జట్టైనా కనీసం 14 మ్యాచ్‌లు ఆడుతుంది. స్టార్క్‌ను భారీ రేటుకు దక్కించుకున్నందున అతడిని ఏ ఒక్క మ్యాచ్‌లోనూ బెంచ్‌కు పరిమితం చేసే ఛాన్స్ లేదు. ఈ లెక్కన స్టార్క్ అన్ని మ్యాచ్‌లను ఆడాల్సి ఉంటుంది. ఇక ప్రతీ మ్యాచ్‌లో ఏ బౌలర్ అయినా గరిష్టంగా 4 ఓవర్లు బౌలింగ్ చేస్తాడు. ఈ లెక్కన ఈ ఐపీఎల్‌న సీజన్‌లో అన్ని మ్యాచ్‌ల్లో కలిపి స్టార్క్ 56 ఓవర్లు బౌలింగ్ చేసే అవకాశం ఉంటుంది. అంటే స్టార్క్ వేసే ఒక్కో బంతికి దాని విలువ సుమారు 7.35 లక్షల రూపాయలుగా లెక్కకట్టారు. కాగా 2012, 2014లో ఐపీఎల్ ట్రోఫీలు గెలిచిన కోల్‌కతా నైట్ రైడర్స్ (కెకెఆర్) మూడో టైటిల్ గెలవాలనే కసితో వేలంలో పోటీపడి మిచెల్ స్టార్క్‌ని అంత భారీ రేటు పెట్టి కొనుగోలు చేసింది. అయితే స్టార్క్ రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు తరపున 2014, 2015లో రెండు ఐపీఎల్ సీజన్లలో మాత్రమే ఆడాడు. ఆ తర్వాత 2018లో మరోసారి వేలంలో అమ్ముడైనా, బరిలోకి మాత్రం దిగ లేదు. దీంతో చాలా కాలం తర్వాత బరిలో దిగనున్న స్టార్క్‌పై అభిమానులు గంపెడాశలు పెట్టుకున్నారు. ఈ లెజెండరీ బౌలర్ ఐపీఎల్ రీఎంట్రీతో కోలక్‌కత్తా నైట్ రైడర్స్‌కు మూడో కప్పు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాడని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. ఇక కోల్‌కతా నైట్ రైడర్స్ ఐపీఎల్ 2024లో తొలి మ్యాచ్ ఈ నెల 23వ తేదీన సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో తలపడనుంది.



### స్విస్ ఓపెన్ టోర్నమెంట్‌లో ..

# సెమీస్‌కు శ్రీకాంత్

## ఇంటిదారి పట్టిన ప్రియాన్షు

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** ప్రతిష్టాత్మక స్విస్ ఓపెన్ సూపర్ 300 టోర్నమెంట్‌లో భారత షట్లర్లకు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. స్టార్ ఆటగాడు కిడాంబి శ్రీకాంత్ సెమీ ఫైనల్‌కు దూసుకెళ్లగా యువ కెరటం ప్రియాన్షు రజావత్ క్వార్టర్స్‌లోనే ఇంటిదారి పట్టాడు. కిరణ్ జార్జిలు క్వార్ట్స్‌కు దూసుకెళ్లారు. శనివారం జరిగిన క్వార్టర్స్‌లో భారత స్టార్ ఆటగాడు శ్రీకాంత్ తన రాకెట్ పవర్ చూపించాడు. చైనీస్ తైపీకి చెందిన చియా హావో లీని వరుస సెట్లలో 21-10, 21-14తో చిత్తుగా ఓడించాడు. ఫైనల బెర్తు కోసం చైనీస్ తైపీ షట్లర్ లిన్ చు యూతో తలపడనున్నాడు. ఇక భారత వర్ధమాన ఆటగాడు రజావత్ క్వార్టర్స్ దాట లేకపోయాడు. ఈ టోర్నీలో అద్భుత ఆటతో సెమీస్ చేరేలా కనిపించిన రజావత్ తదుపరి చైనీస్ తైపీ ఆలగాడు చౌ థియెనె చెన్ ధాటికి చేతులెత్తేశాడు. హోరాహోరీగా ఇరువురు మధ్య జరిగిన మ్యాచ్‌లో 15-21, 19-21తో అనూహ్యంగా ఓటమిపాలయ్యాడు.

# రెండో మ్యాచ్‌లో పంజాబ్ విక్టరీ

## 6 వికెట్ల నష్టానికి 177 పరుగులు చేసిన గబ్బర్ జట్టు




**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024లో రెండో రోజు ఢిల్లీ క్యాపిటల్స్ (డిసి)తో హోరాహోరీగా జరిగిన పోరులో పంజాబ్ కింగ్స్ (పిబికెఎస్) ఘన విజయం సాధించింది. నిర్ణీత ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 177 పరుగులు చేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 174 పరుగులు చేసింది. ఆ తర్వాత బరిలోకి దిగిన పంజాబ్ కింగ్స్ జట్టు 19.2 ఓవర్లలోనే 6 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఇక సామ్ కరణ్ 47 బంగుల్లో 63 పరుగులు, 6 ఫోర్లు, 1 సిక్సర్‌తో అర్థ శతకం బాది జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. మిగిలిన ప్లేయర్లు కూడా రెండు అంకల స్కోర్ చేసి జట్టును ముందుకు నడిపించారు. శిఖర్ ధావన్ 16 బంతుల్లో 22 పరుగులు, 4 ఫోర్లు, ప్రభ్‌స్మ్రాన్ సింగ్ 17 బంతుల్లో 26 పరుగులు, 5 ఫోర్లు సాధించారు. అయితే బెయిర్‌స్టో 9 పరుగులు, జితేశ్ శర్మ 9 పరుగులతో మాత్రం పేలవ ఫామ్‌తో విఫలమయ్యారు. అయితే లివింగ్‌స్టోన్ 21 బంతుల్లో 38 పరుగులు, 2 ఫోర్లు, 3 సిక్సర్లు, హర్‌ప్రీత్ బ్రర్ 2 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు. మరోవైపు ఢిల్లీ బౌలర్లల కులదీప్ యాదవ్ 2, ఖలీల్ అహ్మద్ 2 వికెట్లు పడగొట్టగా, ఇషాంత్ శర్మ ఒక వికెట్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. మొహాలీలో శనివారం మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రారంభమైన రెండో రోజు ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ తొలి మ్యాచ్ మొదట్లోన పర్వాలేదనిపించింది. ఢిల్లీ క్యాపిటల్ జట్టు ఒక దశలో భారీ స్కోర్ ఖాయమనుకున్నా, ఒక్కసారిగా కుప్పకూలింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ ప్రారంభించిన ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు ఆసిస్ ఓపెనర్లు మిచెల్ మార్ష్, డేవిడ్ వార్నర్ అదిరపోయే ఆరంభాన్ని ఇచ్చారు. మార్ష్ 12 బంతుల్లో 20 పరుగులు, 2 ఫోర్లు, 2 సిక్సులు చేయగా, వార్నర్ 21 బంగుల్లో 29 పరుగులు, 3 ఫోర్లు, 2 సిక్సులు కొట్టారు. ఈ విధంగా తొలి వికెట్‌కు 3.2 ఓవర్లలో 39 పరుగులు జోడించారు. ఈ జోడీని అర్ష దీప్ సింగ్ విడగొట్టడంతో ఢిల్లీ స్కోరు స్మెదించింది. వికెట్ పడిన తర్వాత కాస్త ఆచితూచి ఆడిన ఢిల్లీ ఆ తర్వాత జోరు పెంచింది. ముఖ్యంగా హోప్ వేగంగా పరుగులు రాబట్టాడు. 25 బంగుల్లో 33 పరుగులు, 2 ఫక్షర్లు, 2 సిక్సర్లు చేసిన హోప్ రబడా బౌలింగ్‌లో ఔటయ్యాడు. హోప్ ఔట్ కావడంతో ఢిల్లీ క్రమం తప్పకుండా వికెట్లను కోల్పోయింది. అయితే చివర్లో ఇంపాక్ట్ ప్లేయర్‌గా బరిలోకి దిగిన అభిషేక్ పోరెల్‌న 10 బంతుల్లో 32 పరుగులు, 4 ఫోర్లు, 2 సిక్సులు చేసి చివర్లో చెలరేగడంతో పంజాబ్‌కు ఛాలెంజింగ్ టార్గెట్ విసిరింది. వచ్చినవారు తక్కువ పరుగులు చేయడంతో భారీ స్కోరు చేస్తుందని తొలుత అందరూ భావించినా ఆశించిన మేర స్కోర్ చేయలేకపోయింది. దీంతో ఢిల్లీ క్యాపిటల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 174 పరుగులు చేసింది.

# ఇటిఎఫ్‌లలో ఫండ్స్ పెట్టుబడులకు సెబి బ్రేక్


**ముంబై, మార్చి 23:** మ్యూచువల్ ఫండ్లలోకి పెట్టుబడులు వెల్లువెత్తుతుండడంతో నియంత్రణ సంస్థ సెబి పలు నిర్ణయాలు తీసుకుంటోంది. లిక్విడేషన్ సహా పలు సమస్యల పరిష్కారానికి ఆచితూచి అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా ఇటిఎఫ్‌ల గురించి ఆయా అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. విదేశీ ఇటిఎఫ్‌లలో ఇన్వెస్ట్ చేసే ఫండ్స్‌పై నియంత్రణ సంస్థ సెబి ఆందోళన వ్యక్తం చేసింది. వాటిలోకి పెట్టుబడులు స్వీకరించడాన్ని నిలిపివేయాలని అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఆఫ్ ఇండియా (ఎఎంఎఫ్ఐ)ని ఆదేశించింది. ఇందుకు అనుగుణంగా ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరింది. ఇతర దేశాల ఫండ్స్, స్టాక్స్‌లో మ్యూచువల్ ఫండ్ పరిశ్రమ పెట్టుబడి పరిమితి 7 బిలియన్ డాలర్లు. జనవరి 2022లో ఈ లిమిట్‌ను ఇండస్ట్రీ క్రాస్ చేసింది. ఇది ముగిసిన దాదాపు రెండు సంవత్సరాల తర్వాత తాజా చర్యలకు సెబి ప్రతిపాదించింది. అయితే ఇప్పుడు విదేశీ ఇటిఎఫ్‌లలో పెట్టుబడి పరిమితి ఒక బిలియన్ డాలర్లను కూడా దాటయబోతుండడం విశేషం. విదేశీ మార్కెట్లలో రెండు రకాల మ్యూచువల్ ఫండ్ పథకాలు పెట్టుబడి పెడుతుంటాయి. వీటిలో మొదటిదానిలో నేరుగా విదేశాల్లో షేర్లను కొనుగోలు చేస్తాయి. వీటి పరిమితి 7 బిలియన్ డాలర్లు. ఇక రెండో విధానంలో ఒక బిలిన్ డాలర్ల పరిమితి మేరకు ఫండ్ ఆఫ్




ఫండ్స్ విదేశాల్లోని ఇటిఎఫ్‌ల యూనిట్లను కొనుగోలు చేస్తుంటాయి. సెబి తాజా నిర్ణయం ఈ రెండింటిపైనా ప్రభావం చూపుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# రిటైల్ ఇన్వెస్టర్లకు సిప్ ఎంతో మేలు

**ముంబై, మార్చి 23:** స్టాక్ మార్కెట్లలో వస్తున్న భారీ లాభాలను చూసి ఈ మధ్య మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేసేవారి సంఖ్య పెరు గుతూ పోతోంది. నెలనెలా చిన్న మొత్తంలోనూ పెట్టుబడి పెట్టే సిప్, ఎస్‌డబ్ల్యూపి అనే రెండు పదాలు వినిపిస్తూ ఉంటాయి. కానీ వాటి గురించి చాలా మందికి పూర్తి అవగాహన ఉండదు. మ్యూచువల్ ఫండ్స్ భారీ రిటర్నులను జనరేట్ చేయడానికి ముఖ్య కారణం ఆర్థిక క్రమశిక్షణ అని చెప్పవచ్చు. ప్రతి నెలా ఓ క్రమ పద్ధతిలో సిప్ (సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్) ద్వారా పెట్టు బడి పెడు తుండడం వల్ల కాంపౌండింగ్ బెనిఫిట్ పొందవచ్చు. తద్వారా మార్కెట్లు పెరుగుతూ పోతున్న వేళ సిప్ చేస్తూ భారీ కార్పస్ సృష్టించవచ్చు. ఎస్‌డబ్ల్యూపి (సిస్టమాటిక్ విత్‌డ్రాయల్ ప్లాన్) మాత్రం ఇందుకు భిన్నంగా ఉంటుంది. మార్కెట్లు పడిపోయినప్పుడు, ఫండ్స్ సరిగా పెర్ఫార్మ్ చేయని సమయంలో దీని అవసరం ఏర్పడుతుంది. ఎందుకంటే అవి తిరిగి కోలుకోవడానికి ఎక్కువ సమయం పట్టవచ్చు. అదే సమయంలో డబ్బు అవసరం అయితే మొత్తం పోర్ట్‌ఫోలియోని విక్రయించాల్సిన అవసరం లేకుండా ఎస్‌డబ్ల్యూపి సహాయపడుతుంది. సిప్ ఇన్వెస్ట్‌మెంట్ సాధనం అయితే ఎస్‌డబ్ల్యూపి విత్‌డ్రాయల్ ప్రొడక్ట్. రెండింటి కలయికను సరిగ్గా వినియోగిస్తే సులభంగా క్రమశిక్షణతో కూడిన ఆర్థిక స్వాతంత్ర్యం సొంతం అవుతుంది. మార్కెట్లలో హెచ్చుతగ్గులకు ఏమాత్రం భయపడాల్సిన అవసరం ఉండదు. ప్రారంభ పెట్టు బడి తక్కువే అయినా ఆదాయం పెరిగేకొద్దీ పెట్టుబడిని పెంచుతూ పోతే దీర్ఘ కాలంలో మ్యూచువల్ ఫండ్స్ ద్వారా మంచి రిటర్న్స్ జనరేట్ చేయవచ్చని నిపుణులు చెబుతున్నారు.




# ఎయిరిండియాకు రూ.80 లక్షల జరిమానా

**ముంబై, మార్చి 23:** దేశంలో అతిపెద్ద ఎయిర్‌లైన్స్ లో ఒకటైన టాటా గ్రూప్‌కు చెందిన ఎయిరిండియా పెద్ద తప్పు చేసింది. దీని కారణంగా ఇప్పుడు 80 లక్షల రూపాయల జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. విమానయాన రంగ నియంత్రణ సంస్థ డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) విమాన భద్రతను మెరుగుపరచడానికి, సిబ్బంది అలసటను తగ్గించడానికి రూపొందించిన నిబంధనలను ఉల్లంఘించినందుకు ఎయిరిండియాపై జరిమానా విధించింది. విమాన సిబ్బంది ఆరోగ్యానికి సంబంధించిన నిబంధనలను ఎయిరిండియా సరిగ్గా పాటించలేదని డిజిసిఎ విచారణలో తేలింది. కంపెనీ సిబ్బంది ఫ్లయింగ్ డ్యూటీ గంటలు, వారిఅలసటను సరిగ్గా నిర్వహించ లేకపోయింది. అందుకే కంపెనీ ఇప్పుడు ఈ పెనాల్టీని చెల్లించాలి. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ జనవరిలో ఎయిరిండియాపై ఆన్‌సైట్ ఆడిట్



నిర్వహించింది. ఈ సందర్భంగా సేకరించిన సాక్ష్యాధారాల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. కొన్ని సందర్భాల్లో 60 యేళ్లపైబడిన ఇద్దరు సిబ్బందితో ఎయిరిండియా లిమిటెడ్ విమానాలు నడిపినట్లు నివేదిక, సాక్ష్యాలను విశ్లేషించి వెల్లడించినట్లు డిజిసిఎ తన ప్రకటనలో తెలిపింది. ప్రకటన ప్రకారం, విమానయాన సంస్థ తన సిబ్బందికి సుదీర్ఘ విమానాలకు ముందు, తర్వాత తగినంత వారపు విశ్రాంతి, తగిన విశ్రాంతిని అందించడంలో విఫలమైంది. ఉల్లంఘనకు సంబంధించి మార్చి 1న ఎయిరిండియాకు డిజిసిఎ షోకాజ్ నోటీసు జారీచేసింది. ఈ నోటీసుకు ఎయిర్‌లైన్స్ స్పందన సంతృప్తికరంగా లేదు. సిబ్బంది అలసటను పరిష్కరించడానికి డిజిసిఎ ఇటీవల కొత్త నిబంధలను రూపొందించింది. దీని ప్రకారం దేశంలోని పైలట్‌లకు వారాంతాల్లో 36 గంటల ముందు 48 గంటల విశ్రాంతి ఇవ్వాలి. నైట్ డ్యూటీ అర్థరాత్రి 12 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు ఉంటుంది. అయితే పైలట్లు, సిబ్బందికి విమాన ప్రయాణ సమయంలో ఇప్పుడు 13 నుంచి 10 గంటలకు తగ్గించింది.

# రిలయన్స్ వ్యాపార సామ్రాజ్యంలో ఎవరు ఏ పదవిలో..

**న్యూఢిల్లీ, మార్చి 23:** భారత బిలియనీర్ వ్యాపారవేత్త ముఖేష్ అంబానీ కుటుంబమంతా రిలయన్స్ కంపెనీల్లో వివిధ హోదాల్లో పనిచేస్తున్నారు. దివంగత ధీరూభాయ్ అంబానీ రిలయన్స్ కమర్షియల్ కార్పొరేషన్ స్థాపించారు. 1985లో అది రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌గా మారింది. ధీరూభాయ్ అంబానీ మృతి తర్వాత రిలయన్స్ వ్యాపార సామ్రాజ్య విభజన జరిగింది. రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు ముఖేష్ అంబానీ ప్రస్తుతం సారథ్యంలోవహిస్తున్నారు. రిలయన్స్ గ్రూప్ అనిల్ అంబానీ చేతుల్లోకి వెళ్లింది. ముఖేష్ అంబానీ నేతృత్వలోని రిలయన్స్ ఇండస్ట్రీస్‌లో ఎవరు ఏయే పదవు లు నిర్వర్తిస్తున్నారో చూద్దాం. రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌కు ముఖేష్ అంబానీ చైర్మన్, ఎండిగా వ్యవహరిస్తున్నారు. ఇండియాలో ఇదే అతిపెద్ద ప్రైవేట్ రంగ సంస్థ. ఫోర్బ్స్ ప్రకారం ఆయన నికర ఆస్తి విలువ 114 బిలియన్ డాలర్లు. నీతా అంబానీ ముఖేష్ అంబానీ భార్య



రిలయన్స్ ఫౌండేషన్, ధీరూభాయ్ అంబానీ ఇంటర్నేషనల్ స్కూల్‌ను స్థాపించారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌కు డైరెక్టరుగా వ్యవహరిస్తున్నారు. ముఖేష్ అంబానీ-నీతా అంబానీదంపతుల ఏకైక కుమార్తె ఇషా అంబానీ. ఆర్ఐఎల్ బోర్డ్ డైరెక్టర్లలో ఆమె కూడా ఒకరు. రిలయన్స్ ఫౌండేషన్, రిలయన్స్ ఫౌండేషన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్, ధీరూభాయ్ అంబానీ ఇంటర్నేషనల్ స్కూల్‌లోనూ ఆమె భాగస్వామి. ముఖేష్ అంబానీ పెద్ద కుమారుడు ఆకాశ్ అంబానీ. రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ లిమిటెడ్ బోర్డు నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్. 2022 నుంచి రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ లిమిటెడ్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ముఖేష్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ. ప్రస్తుతం ఆయన పేరు దేశవ్యాప్తంగా మార్మోగుతోంది. రాధిక మర్చంట్‌తో ఇటీవల గుజరాత్‌లో జరిగిన ముందస్తు పెళ్లి వేడుకలు అంగరంగవైభవంగా సాగాయి. జియో ప్లాట్‌ఫామ్స్ లిమిటెడ్, రిలయన్స్ రిటైల్ వెంచర్స్ లిమిటెడ్, రిలయన్స్ న్యూ ఎనర్జీ లిమిటెడ్, రిలయన్స్ న్యూ సోలార్ ఎనర్జీ లిమిటెడ్‌కు డైరెక్టర్‌గా ఉన్నారు. రిలయన్స్ ఫౌండేషన్‌లోనూ ఆయన సభ్యుడు. ముఖేష్ అంబానీ సోదరుడు అనిల్ అంబానీ రిలయన్స్ గ్రూప్ చైర్మన్‌గా ఉన్నారు. ఈ గ్రూప్‌లో రిలయన్స్ కమ్యూనికేషన్స్, రిలయన్స్ కేపిటల్, రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, రిలయన్స్ పవర్, రిలయన్స్ డిఫెన్స్ అండ్ ఇంజినీరింగ్ లిమిటెడ్, రిలయన్స్ డిఫెన్స్ లిమిటెడ్, రిలయన్స్ డిఫెన్స్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఉన్నాయి. అనిల్ అంబానీ కుమారుడు జై అన్మోల్ అంబానీ రిలయన్స్ కేపిటల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా, రిలయన్స్ ఇన్‌ఫ్రా డైరెక్టర్‌గా ఉన్నారు.

# వాణిజ్యం

# బైజూస్‌కు మరిన్ని కష్టాలు..


**వాషింగ్టన్, మార్చి 23:** ఒకప్పుడు విద్యారంగంలో వినూత్న అడుగులు వేస్తూ ఎడ్‌టెక్ యూనికార్న్ బైజూస్ ధ్రువతారగా ఎదిగింది. తదనంతర కాలంలో సంక్షోభంలో చిక్కుకుపోయింది. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటూ దివాళా స్థాయికి దిగజారిపోయింది. తాజాగా ఖర్చులు తగ్గించుకునేందుకు ఇప్పుడు కీలక నిర్ణయం తీసుకుంది. బైజూస్‌కు దేశవ్యాప్తంగా దాదాపు 300 ఆఫ్‌లైన్ ట్యూషన్ సెంటర్స్ ఉన్నాయి. వాటిలో సుమారు 200 సెంటర్లను మూసివేయాలని యోచిస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికే ఫిబ్రవరి 50 ట్యూషన్ పాయింట్స్‌ను మూసివేయగా, వచ్చే నెలలో తాజా నిర్ణయాన్ని అమలు చేయాలని భావిస్తోంది. కాగా ఎడ్‌టెక్ సంస్థ ఈ విషయాన్ని ధ్రువీకరించాల్సి ఉంది. ఇప్పటికే 300 సెంటర్లలో పనిచేసే ఉద్యోగుల సంఖ్యలో బైజూస్ కోత విధించింది. మిగిలిన సిబ్బందిని ఇంటి నుంచి పని చేయమని గతవారం ఆదేశించింది. ఆర్థిక కష్టాల వల్ల దేశవ్యాప్తంగా ఉన్న సంస్థ కార్యాలయాలను కూడా వదులు కోవాల్సి వచ్చింది. కేవలం బెంగళూరులోని ప్రధానకార్యాలయాన్ని మాత్రమే ఉంచుకున్నట్లు కొన్ని నివేదికలు చెబుతున్నాయి.




రైట్స్ ఇష్యూ ద్వారా నిధులు సమీకరించాలని భావించినా, పెట్టుబడిదారులతో వివాదాల నేపథ్యంలో అదికాస్తా నిలిచిపోయింది. దీంతో ఖర్చులు తగ్గించుకునేందుకు బైజూస్ ఇండియా సిఇఒ పునర్నిర్మాణ ప్రక్రియ చేపట్టారు. ఇందులో భాగంగా 20 వేల మంది ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న ఫిబ్రవరి వేతనాల్లో కొంత భాగాన్ని చెల్లించారు. త్వరలోనే మిగిలిన మొత్తాన్ని చెల్లిస్తామని లేఖ రాశారు.

# వారాంతంలో తగ్గిన పసిడి ధరలు

**ముంబై, మార్చి 23:** వారం చివరి రోజు అయిన శనివారం 10 గ్రాములకు దాదాపు రూ.100 తగ్గింది. దీంతో చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.61,850, ముంబైలో రూ.61,250, ఢిల్లీలోరూ.61,400, కోల్‌కతాలో రూ.61,250, కేరళలో రూ.61,250, వడోదరలో రూ.61,300, జైపూర్‌లో రూ.61,400, లక్నోలో రూ.61,400, మంగళూరులో రూ.61,250, నాసిక్‌లో రూ.61,280, మైసూరులో రూ.61,250, బళ్లారిలో రూ.61,250, గురుగావ్‌లో రూ.61,400, నోయిడాలో రూ.61,400గా కొనసాగుతున్నాయి. ఇదే క్రమంలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారానికి రూ.110 తగ్గింది. దీంతో చెన్నైలో రూ.67,470, ముంబైలో రూ.66,820, ఢిల్లీలో రూ.66,970, కోల్‌కతాలో రూ.66,820, కేరళలో రూ.66,820, వడోదరలో రూ.66,870, జైపూర్‌లో రూ.66,970, లక్నోలో రూ.66,970, మంగళూరులోరూ.66,820, నాసిక్‌లో రూ.66,850, మైసూరులో రూ.66,820, బళ్లారిలో రూ.66,820, గురుగావ్‌లో రూ.66,970, నోయిడాలో రూ.66,970గా ఉన్నాయి. విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్‌లలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.61,250గా ఉండగా, 24 క్యారెట్ల 10గ్రాముల ధర రూ.66,820గా ఉన్నాయి. అలాగే తాజా వెండి ధరలు కేజీకి రూ.1000 పెరిగి రూ.80,500 వద్ద కొనసాగుతున్నాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14